ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ : fb.com/vaartha Digital
Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
14-5-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 102 పేజీలు: 10+4 వెల: 6.50

శ్రీనగర్ నుంచి ఇక హజ్ సర్వీసులు 5

అర్ధరాత్రి పారిపోయిన బంగ్లా మాజీ అధ్యక్షుడు

# అందమైన సందడి!


## మిస్‌వరల్డ్ సుందరీమణులకు చౌమహల్లాలో ప్రభుత్వం విందు

### హాజరైన సిఎం రేవంత్, మంత్రులు, సినీ ప్రముఖులు



మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొన్న సుందరీమణులకు మంగళవారం హైదరాబాద్‌లోని చౌమహల్లాలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్న సిఎం రేవంత్, నటుడు నాగార్జున తదితరులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే13:** మిస్‌వరల్డ్ పోటీల ముద్దుగుమ్మలు హైదరాబాద్ చారిత్రక ప్రాంతాల్లో సందడి చేశారు. మంగళవారం సాయంత్రం చార్మినార్ వద్ద హెరిటేజ్ వాక్‌తో అలరించారు. ముందుగా 109మంది పోటీదారులు నాలుగు ప్రత్యేక బస్సుల్లో చార్మినార్ వద్దకు చేరుకున్నారు. పాతబస్తీలో పాపులర్ అయినా మార్ఫా వాద్యాలతో వీరికి స్వాగతం పలికారు.హిందుస్తానీ షహనాయ వైద్యాలతో స్వాగతం.పాతబస్తీ సంస్కృతి, సాంప్రదాయాలు తెలిపే నృత్య రీతులతో మహిళలు స్వాగతం పలికారు. అనంతరం ఒక్కొక్కరుగా అక్కడకు చేరుకుని బృందాల వారీగా హెరిటేజ్ వాక్ చేశారు. చార్మినార్ వద్ద ప్రత్యేకంగా ఫోటోషూట్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాన్స్‌లు చేస్తూ హుషారెత్తించారు. >>2



# తిరుగులేని సైనిక సత్తా

## శత్రువుల వెన్నులో వణుకు పుట్టించిన భారత్ ఆర్మీ

మంగళవారం పంజాబ్‌లోని జలంధర్ జిల్లాలో ఉన్న ఆదంపూర్ ఎయిర్‌బేస్‌ను సందర్శించిన ప్రధాన మంత్రి మోడీ

- పాక్ మిసైల్స్, డ్రోన్‌లు మనముందు దిగదుడుపే..
- ప్రపంచమంతా మార్మోగిన ఆపరేషన్ సిందూర్
- కొత్త చరిత్ర సృష్టించిన త్రివిధ దళాలు
- ఆదంపూర్ ఎయిర్‌బేస్‌లో సైనికులతో ప్రధాని మోడీ
- ఎస్-400 ముందు నిలబడి సెల్యూట్ చేసిన ప్రధాని

**అమృత్‌సర్, మే 13:** భారత్ మాతాకీ జై అనేది కేవలం నినాదం కాదని, దేశం కోసం తమ ప్రాణాలను అంకితం చేస్తామని మన సైనికులు చేసే ప్రతిజ్ఞ అని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. భారత్ మాతా కీ జై అనే నినాదం శత్రువుల చెవుల్లో గింగిరాలు తిరుగుతోందని అన్నారు. భారత సైనికుల ధైర్య సాహసాల కారణంగా ఆపరేషన్ సిందూర్ విజయం ప్రతిధ్వనులు ప్రపంచవ్యాప్తంగా వినబడుతున్నాయని మోదీ చెప్పారు. భారత సైనికులు కొట్టిన దెబ్బకు శత్రు స్థావరాలు మట్టిలో కలిసిపోయాయని మోదీ వ్యాఖ్యానించారు. భారత క్షిపణులు, డ్రోన్లు పాక్ భూభాగంలోకి చొచ్చుకెళ్లి విధ్వంసం సృష్టించాయని, పాక్‌లో ఎక్కడ కూడా ప్రశాంతంగా శ్వాస తీసుకునే అవకాశం లేకుండా చేశామని మోదీ అన్నారు. పాక్ సైన్యానికి నిద్రలేని పరిస్థితి సృష్టించామన్నారు. భారతవైమానిక స్థావరాలపై దాడులు చేసేందుకు పాక్ నిరంతరం ప్రయత్నించిందని ఐతే సరిహద్దుల ఆవలే మన త్రివిధదళాలు ఆ దాడులను తిప్పికొట్టాయని తెలిపారు. >>2



# నెలాఖరులో పిసిసి విస్తరణ!

## నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్‌లు, 35 మంది వైస్ ప్రెసిడెంట్‌లు

### 70 మందికి పైగా జనరల్ సెక్రటరీలు!

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే13:** తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గ కమిటీ (పీసీసీ) ఈ నెలాఖరులో ప్రకటించే అవకాశం ఉంది. నలుగురు పీసీసీ వర్కింగ్ కమిటీ అధ్యక్షులతోపాటు 35 మందికి పైగా ఉపాధ్యక్షులు, 70కి పైగా ప్రధాన కార్యదర్శులతో పాటు ప్రచార కమిటీ, రాజకీయ వ్యవహారాల కమిటి తదితరమైవి వేసే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడుగా మహేష్ కుమార్ గౌడ్ నియామకమై ఆరు నెలలు దాటినా ఇప్పటి వరకు పీసీసీ కార్యవర్గం ఏర్పాటు కాకపోవడంతో పార్టీలో చర్చనీయాంశంగా మారింది. సామాజిక సమీకరణాలపై కోర్ కమిటీలో, నాయకుల్లో ఏకాభిప్రాయం రాకపోవడంతో ఆ ప్రభావం ఒక్క పీసీసీ కార్యవర్గంనే కాకుండా అటు మంత్రి వర్గ విస్తరణ, కార్పొరేషన్ పదవుల భర్తీ కూడా పెండింగ్ పడుతూ వస్తున్నాయి. ఇటీవల మంత్రివర్గ విస్తరణకు పార్టీ అధిష్టానం చేసిన ప్రయత్నం విఫలమైంది. ఖాళీగా ఉన్న ఆరు మంత్రి పదవులు భర్తీ చేయాల్సి ఉండగా ఇందుకోసం పెద్ద సంఖ్యలో నాయకులు పోటీపడు తుండడం, సామాజిక సమీకరణాలపై ఏకాభిప్రాయం కుదరడం లేదని తెలుస్తోంది. అంతేకాదు వివిధ సామాజిక వర్గాలకు చెందిన నాయకులు తమకు కూడా మంత్రివర్గంలో స్థానం కల్పించాలని అధిష్టానంపై ఒత్తిడి చేస్తూ వస్తున్నారు. ఇవన్నీ మంత్రి వర్గ విస్తరణకు అడ్డంకులుగా మారాయని చెప్పొచ్చు. ఇప్పట్లో మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశం లేదని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కనీసం పీసీసీ కార్యవర్గాన్ని పూర్తి చేయాలని నిర్ణయించిన ఏఐసీసీ ఈ నెల 7వ తేదీన దిల్లీకి రావలనీ కోర్ కమిటీ సభ్యులకు సూచించింది. అదే రోజు పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ దాడులు చేయడం ఆ తర్వాత ఉత్పన్నమైన ఉద్రిక్త వాతావరణం కారణంగా కోర్ కమిటీ సభ్యులు ఢిల్లీకి వెళ్లడం వాయిదా పడింది.ఇప్పటికే అందుబాటులో ఉన్న పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మీనాక్షి నటరాజన్, ఇద్దరు ఏఐసీసీ కార్యదర్శులు నేరుగా సమావేశమైన కాంగ్రెస్ అధిష్టానం సిఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కులను జూమ్ ద్వారా అభిప్రాయాలు తెలుసుకొని తుది నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్లు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి పదవుల విషయంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ కార్యదర్శులు డిసిసి అధ్యక్షులు అభిప్రాయాలతో పాటు మంత్రివర్గంలోని మంత్రుల అభిప్రాయాలు తీసుకుని జాబితా తయారు చేసి అధిష్ఠానానికి >>2



# చీటింగ్ కేసులో శ్రవణ్ రావు అరెస్టు

## ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడు

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడుగా వున్న మీడియా అధినేత శ్రవణ్‌రావును చీటింగ్ కేసులో హైదరాబాద్ నేర పరిశోనా విభాగం (సిసిఎస్) పోలీసు లు అరెస్టు చేశారు. ఓ కంపెనీలో పెట్టుబడుల కోసం తన వద్ద ఆరుకోట్ల రూపాయలు తీసుకుని మోసం చేసినట్లు బంజారాహిల్స్‌కు చెందిన ఆకాష్ కృష్ణ అనే వ్యాపారి శ్రవణ్‌రావుతో పాటు ఆయన సన్నిహితులుగా వున్న ఉమామహేశ్వరరెడ్డి, వేద మూర్తి, స్వాతి రావులపై సిసిఎస్‌లో గత నెల 25వ తేదీన ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు సిసిఎస్ పోలీసులు శ్రవణ్‌రావు తదితరులపై బిఎన్ఎస్‌లోని 316 >>2

# కొత్త సిజెఐ జస్టిస్ గవాయ్ నేడు ప్రమాణం



## పదవీ విరమణ చేసిన జస్టిస్ ఖన్నా

**న్యూఢిల్లీ, మే 13:** భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవీ విరమణ చేశారు. డీవై చంద్రచూడ్ పదవీ విరమణతో ప్రస్తుత సీజేఐ సంజీవ్‌ఖన్నా 2024 నవంబర్‌లో ప్రమాణస్వీకారం చేసిన విషయం తెలిసిందే. భారత 51వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా ఆరు నెలలు మాత్రమే సేవలందించారు. నేటితో ఆయన పదవీ కాలం ముగిసింది. దీంతో భారత 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ బిఆర్‌గవాయ్ బుధవారం ప్రమాణ స్వీకారం చేస్తారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. సీజేఐగా జస్టిస్ గవాయ్ పేరును సీజేఐ ఖన్నా ఏప్రిల్ 16న కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. 2019 మే 24న సుప్రీంకోర్టుకు పదోన్నతిపై వచ్చిన జస్టిస్ గవాయ్ సీజేఐగా ఆరు నెలలకుపైగా కొనసాగుతారు. 2025 నవంబర్ 23న ఆయన పదవీ విరమణ చేస్తారు. జస్టిస్ కేజీ బాలకృష్ణన్ తర్వాత సీజేఐగా బాధ్యతలు చేపట్టనున్న రెండో దళిత న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ కావడం విశేషం. గవాయ్ పూర్తిపేరు భూషణ్ రామకృష్ణ గవాయ్. 1960 నవంబర్ 24న మహారాష్ట్రలోని అమ్రావతిలో జన్మించిన జస్టిస్ గవాయ్.. 1985 మార్చి 16న బార్‌లో సభ్యుడిగా చేరారు. 2003 నవంబర్ 14న బాంబే హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2005 నవంబర్ 12న అదే హైకోర్టులో శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అనేక చరిత్రాత్మక తీర్పులను వెలువరించిన సుప్రీంకోర్టుకు చెందిన పలు రాజ్యాంగ ధర్మాసనాలలో జస్టిస్ గవాయ్ కూడా ఉన్నారు. పూర్వ జమ్మూ కశ్మీరు రాష్టానికి ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే రాజ్యాంగంలోని 370 అధికరణను రద్దు చేస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని ఏకగ్రీవంగా సమర్థించిన ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలో జస్టిస్ గవాయ్ కూడా ఉన్నారు. రాజకీయ పార్టీలకు నిధులను సమకూర్చే ఎన్నికల బాండ్ల పథకాన్ని రద్దు >>2

# ధాన్యం కొనుగోళ్లు 65 శాతం పూర్తి



## ఈ యాసంగిలో ప్రభుత్వం కొత్త రికార్డు

### హరీష్! అబద్ధాలు మానుకో!

### -మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

**హైదరాబాద్,మే 13,ప్రభాతవార్త :** ధాన్యం కొనుగోలు అంశంలో అబద్దాలు మానుకోవాలని మాజీ మంత్రి హరీష్ రావుకు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి హితవు పలికారు. ప్రతిరోజు అబద్దాలను ప్రచారం చేస్తూ అవే నిజాలుగా ప్రజలను భ్రమింపచేసే ప్రయత్నం మానుకోవాలని ఆయన ఉద్బోధించారు.ఉన్నది లేనట్లు లేనిది ఉన్నట్టు అసత్య ప్రచారం చేస్తూ ప్రజలను ధాన్యం కొనుగోలు విషయంలో హరీష్ రావు తప్పు దోవ పట్టిస్తున్నారని ఆయన విరుచుకుపడ్డారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మీరు గొప్పగా ప్రచారం చేసుకున్న కాళేశ్వరం నిరుపయోగంగా మారిన ఖరీఫ్, రబి సీజన్లను కలిపి దిగుబడి అయిన ధాన్యం 281లక్షల మెట్రిక్ టన్నులని ఆయన వివరించారు.యాసంగి సీజన్ లో ఇప్పటికే 65 శాతం మేర ధాన్యం కొనుగోళ్లు పూర్తి అయ్యాయని, కిందటేడాది కంటే 44 శాతం అధికమని గడిచిన రెండేళ్ల యాసంగి సీజన్‌తో పోల్చి చూస్తే 120 శాతం అధికంగా కొనుగోళ్లు జరిగాయని ఆయన వివరించారు. యాసంగి సీజన్ లోనూ ధాన్యం దిగుబడిలో తెలంగాణా రాష్ట్రం రికార్డు సాదించిందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఖరీఫ్ సీజన్ లో 66.7 లక్షల ఎకరాలు సాగు చేస్తే 153.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అయ్యిందని, ప్రస్తుత యాసంగి సీజన్ లో 55 లక్షల ఎకరాల్లో సాగుచేస్తే 127 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా వేస్తున్నామన్నారు.అంటే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం వ్యవదిలోనే ఖరీఫ్, రబీ సీజన్‌లు కలిపి దిగుబడి అయ్యేమొత్తం కలిపి 280 లక్షల మెట్రిక్ టన్నులన్నారు. మంగళవారం సాయంత్రం వరకు ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యం 43.10 లక్షల మెట్రిక్ టన్నులని ఆయన వెల్లడించారు. 2023-24 యాసంగి సీజన్ తో పోల్చి చూసినప్పుడు ఈ యాసంగి సీజన్ లో ప్రభుత్వం 13వ తేదీ సాయంత్రం వరకు కొనుగోలు చేసింది 23.48 లక్షల >>2

# చెంచులకు కూడా ఇందిరమ్మ ఇళ్లు

### -మంత్రి పొంగులేటి 3

# సిబిఎస్ఇ టెన్త్,12 ఫలితాల్లో బాలికలదే హవా

**మొత్తం 88.39% విద్యార్థుల ఉత్తీర్ణత**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే13:** దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తోన్న సీబీఎస్సీ10, 12 తరగతుల ఫలితాలు మంగళవారం (మే 13) విడుదలయ్యాయి. ఉదయం తొలుత 12వ తరగతి ఫలితాలు విడుదల చేసిన బోర్డు.. 2గంటల తర్వాత పదోతరగతి ఫలితాలు కూడా వెల్లడించింది. పరీక్షలకు హాజరైన విద్యార్థులు సీబీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌ల ద్వారా తమ ఫలితాలను చెక్ చేసుకోవచ్చు.విద్యార్థులు తమ రోల్ నంబర్,పుట్టిన తేదీ,స్కూల్ నంబర్, అడ్మిట్ కార్డు నంబర్‌లను ఎంటర్ చేయడం ద్వారా ఫలితాలు చెక్ చేసుకోవచ్చు. విద్యార్థులు డిజీలాకర్, ఉమాంగ్ మొబైల్ యాప్‌ల ద్వారా కూడా ఫలితాలను చెక్ చేసుకోవచ్చు.12వ తరగతి ఫలితాలను సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ మొదట విడుదల చేసింది. ఈ ఫలితాల్లో 88.39 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ సంవత్సరం 12వ తరగతిలో 91 శాతం మంది బాలికలు పాసైనట్లు వెల్లడించారు. ఇది అబ్బాయిల కంటే 5.94 శాతం ఎక్కువ కావడం గమనార్హం. గతేడాదితో పోలిస్తే 0.41 >>2



# విస్తరిస్తున్న 'నైరుతి'

## అండమాన్ దీవుల్లోకి ప్రవేశించిన రుతుపవనాలు

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** దేశ వ్యవసాయానికి, ఆర్థిక వ్యవస్థకు జీవనాధారమైన నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతూ, అంచనాల కంటే ముందుగానే దేశంలోకి ప్రవేశించాయి. మంగళవారం నాటికి నైరుతి రుతుపవనాలు దక్షిణ అండమాన్ సముద్రం, నికోబార్ దీవులతో పాటు దక్షిణ బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలకు విస్తరించినట్లు భారత వాతావరణ >>2

# ఐటి అధికారి 'ధనలీల'లు!



## జీవన్‌లాల్‌కు కోట్లల్లో బినామీ ఆస్తులు

### హవాలా ద్వారా లంచాలు దండుకొన్నట్లు సిబిఐ నిర్ధారణ

### ముంబయి నుంచి శ్రీకాకుళం దాకా జీవన్‌లాల్ బాగోతాలు



**హైదరాబాద్, మే 13, ప్రభాత వార్త:** హైదరాబాద్ ఆదాయపు పన్ను శాఖ కమిషనర్ (మినహాయింపుల విభాగం)గా పనిచేస్తూ 70 లక్షల రూపాయల లంచం కే సులో సిబిఐకి పట్టుబడ్డ ఐఆర్ఎస్ అధికారి జీవన్‌లాల్ లావుడియా వద్ద పదుల కోట్ల రూపాయల బినామీ ఆస్తులు వున్నట్లు తేలింది. ఇవన్నీ ఆయన బినామీల ద్వారా ఆయా బడా సంస్థల నుంచి వసూలు వసూలు చేయడంతో పాటు, హవాలా మార్గంలో లంచాలను మింగినట్లు సిబిఐ విచారణలో తేలింది. ఈ నెల ప దవ తేదీన హైదరాబాద్‌లోని వున్న జీవన్‌లాల్ ముంబాయిలో ఒక బడా కంపెనీ నుంచి తన బినామీగా వున్న వ్యక్తి ద్వారా లంచం సొమ్మును వసూలు చేసిన సమయంలో సిబిఐ అధికారులు ఆయనతో పాటు బినామీని అరెస్టు చేయడం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయనకు బినామీలుగా వున్న ముంబాయికి చెందిన ప్రముఖ నిర్మాణ రంగ సంస్థ షపూర్ జీ పల్లోంజి డిజిఎం విరాల్ కాంతిలాల్ మెహతా, ముంబాయిలోని చెంబూర్‌కు చెందిన సాజిదా ముజవర్ హుస్సేన్ షా లతో పాటు శ్రీకాకుళం వాసులు శ్రీరాం పలిశెట్టి, వైజాగ్‌కు చెందిన నట్ట వీరనాగ శ్రీరాం గోపాల్‌లను సిబిఐ అధికారులు అరెస్టు చేయడం విదితమే. షపూర్‌జీ పల్లోంజి కంపెనీ పన్ను మినహాయింపు వ్యవహారంలో ఆ సంస్థ డిజిఎం కాంతిలాల్ మెహతా నుంచి జీవన్‌లాల్ మధ్యవర్తి ద్వారా లంచం తీసుకుంటూ పట్టు బడ్డారని సిబిఐ వెల్లడించింది. ఈ కేసులో జీవన్‌లాల్‌తో పాటు కాంతీలాల్ మెహతాను హైదరాబాద్ సిబిఐ కోర్టులో హాజరు పరిచి చంచల్‌గూడ జైలుకు, ముంబాయిలో అరెస్టు చేసిన మధ్యవర్తి సాజిదా ముజవర్ హుస్సేన్‌షాను అక్కడి సిబిఐ కోర్టులో హాజరు పరిచి ముంబాయి జైలుకు ఎపిలో పట్టుబడ్డ శ్రీరాం పలిశె ట్టి, నట్ట వీరనాగ శ్రీరాం గోపాల్‌ను వైజాగ్ కోర్టులో హాజరు పరిచి స్థానిక జైలుకు తరలించారు. కాగా జీవన్‌లాల్ హైదరాబాద్‌లో ఆదాయపు పన్ను కమిషనర్ (మినహాయింపుల విభాగం)గా వుంటూనే ఐటి అప్పీల్ యూనిట్ 7, 8 విభాలకు అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కాగా జీవన్‌లాల్ తండ్రి రాములునాయక్ తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంఎల్‌సి కాగా అతని భార్య సిఐఎస్ఎఫ్ లో ఐపిఎస్ అధికారిగా వున్నారు. జీవన్‌లాల్ వ్యవహారం ఐటి శాఖలో సం చలనం రేపడంతో అతని గోల్‌మాల్ వ్యవహారాలపై సిబిఐ మరింత లోతుగా ఆరాతీయగ సంచలన విషయాలు వెలుగు చూశాయి. జీవన్‌లాల్ లంచాలను నేరుగా తీసుకోకుండా మధ్యవర్తులను నియమించుకుని కార్పొరేట్ కంపెనీల పన్నుల మినహాయింపు వ్యవహారంలో సెటిల్మెంట్లు చేసుకునే వాడని సిబిఐ తేల్చింది. దీంతో పాటు హవాలా >>2



మాజీ రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ జయంతి సందర్భంగా మంగళవారం న్యూఢిల్లీలో ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము

## చీటింగ్ కేసులో శ్రవణ్ రావు అరెస్టు

>> (5), 318(4)తో పాటు రెడ్‌విత్ 3 (5 ) సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఈ కేసులో మొదటి ముద్దాయిగా వున్న శ్రవణ్ రావు మంగళవారం సాయంత్రం సిసిఎస్ అధికారుల ఎదుట విచారణకు హాజరయ్యారు. అనంతరం శ్రవణ్‌రావును సిసిఎస్ అధికారులు రెండు గంటలకు పైగా విచారించి అరెస్టు చేశారు. దీని తరువాత ఆయనను నాంపల్లి కోర్టు మెజి స్ట్రేట్ ఇంట్లో హాజరుపరచి మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు చంచల్‌గూడ జైలుకు తరలించారు. గత ఏడాది మార్చి నెలలో వెలుగు చూసిన ఫోన్ ట్యాపింగ్ కేసులో శ్రవణ్‌రావు ఏడవ నిందితుడుగా వుండడం తెలిసిందే. ఈ కేసులో మొదటి ముద్దాయిగా వున్న ఎస్ఐబి మాజీ బాస్ ప్రభాకర్ రావుతో పాటు శ్రవణ్ రావులు అం తకు ముందే అమెరికాకు ఉడాయించడం విదితమే. అయితే ఈ కేసులో పోలీసులు అరెస్టు చేయకుండా సుప్రీం కోర్టు నుంచి మధ్యంతర ఉత్తర్వులు వచ్చిన తరు వాత శ్రవణ్ రావు అమెరికా నుంచి నెల రోజుల క్రితం హైదరాబాద్‌కు తిరిగి వచ్చారు. అనంతరం ఫోన్ ట్యాపింగ్ కేసును విచారిస్తున్న జూబ్లీహిల్స్ పోలీసుల ఎదుట ఆయన మూడుసార్లు విచారణకు హాజరయ్యారు. అయితే ఆయన తమ విచారణకు సహకరించడం లేదని, ఫోన్ ట్యాపింగ్ జరిగిన సమయంలో వాడిన ఫోన్లను ఇమ్మంటే ఇవ్వడం లేదని, ఈ నేపథ్యంలో అరెస్టు నుంచి వున్న మధ్యంతర ఉత్తర్వులను రద్దు చేయాలని పోలీసులు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ సుప్రీం కోర్టులో విచారణలో వుంది. ఓవైపు ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణలో వుండగానే సిసిఎస్‌లో శ్రవణ్ రావుపై సిసిఎస్‌లో చీటింగ్ కే సు నమోదయ్యింది. ఈ కేసులో ఆయనను పోలీసులు విచారణ నిమిత్తం పిలిచి అరెస్టు చేశారు.

## నెలాఖరులో పిసిసి విస్తరణ!

>> పంపినట్లు తెలుస్తోంది. కాగా, పిసిసి కార్యవర్గం కూర్పులో ఏకాభిప్రాయం రాలేదని తెలుస్తోంది. అయితే కోర్ కమిటీ సూచించిన నాయకుల పేర్లతో కూడిన జాబితా పార్టీ అధిష్ఠానానికి మీనాక్షి నటరాజన్ అందచేసినట్లు పీసీసీ వర్గాలు తెలిపాయి. అయితే పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవుల కోసం రెడ్డి సామాజిక వర్గం నుంచి ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలు గట్టిగా పోటీ పడుతున్నారు. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రోహిన్ రెడ్డి కోశాధికారిగా నియమితులైతే పార్టీకి మరింత బలం చేకూరుతుందని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక మైనారిటీ సామాజిక వర్గం నుంచి హీం ఖురేషి, ఫిరోజ్ ఖాన్ పోటీపడుతున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఎస్సీ సామాజిక వర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం పోటీపడుతున్నట్లు పీసీసీ వర్గాలు చెబుతున్నాయి. ఎస్టీ సామాజిక వర్గానికి చెంది ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, ఎంపీ బలరాం నాయకులు పోటీ పడుతున్నట్లు తెలుస్తోంది. అదే విధంగా జిల్లాకు ఒకరిని లెక్కన 35 మందికిపైగా ఉపాధ్యక్షులను నియమించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మరో 70 మందికిపైగా ప్రధాన కార్యదర్శులతోపాటు రాజకీయ వ్యవహారాల కమిటీ, ఏఐసీసీ కార్యక్రమాల అమలు కమిటీ, ప్రచార కమిటీ, మహిళ కాంగ్రెస్, ఎస్సీ, ఎస్టీ, బీసీ విభాగాల చైర్మన్ల నియామకం కూడా పూర్తి చేయాల్సి ఉండడంతో ఆ దిశలో కూడా కసరత్తు కొనసాగుతున్నట్లు పీసీసీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. పార్టీ పదవులు భర్తీలో సామాజిక సమీకరణాలు కచ్చితంగా పాటిస్తున్నట్లు పీసీసీ వర్గాలు చెబుతున్నాయి. పీసీసీ కార్యవర్గంలో 60 శాతానికి తగ్గకుండా 70 మంది వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ సామాజివర్గాలకు చెందిన నాయకులకు పదవులు దక్కనున్నట్ల తెలుస్తోంది.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై వరుస పోరాటాలకు సిద్ధం కావాలి

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పార్టీ శ్రేణులకు పిలుపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే13:** ప్రజాపాలన పేరుతో అధికారంలో వచ్చి ప్రజల్ని అరిగోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ అంతానికి ఆరంభం మొదలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు వ్యాఖ్యానించారు. అధికారంలోకి వచ్చిన ఒక్క సంవత్సర కాలంలోనే ప్రజల్లో ఇంత వ్యతిరేకతను మూటగట్టుకున్న ప్రభుత్వాన్ని తాను ఇప్పటివరకు చూడలేదన్నారు. అనుభవలేమి, మోసం, అత్యాశ, అందినకాడికి దోచుకోవడం అనే లక్షణాలు పుష్కలంగా ఉన్న రేవంత్ సర్కార్ తో తెలంగాణ అభివృద్ధి రెండు దశాబ్దాలు వెనక్కి పోయిందన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులతో మంగళవారం హైదరాబాద్‌లో సమావేశం అయిన కేటీఆర్, ప్రజల్లో ఉన్న కాంగ్రెస్ వ్యతిరేకతకు అనుగుణంగా ఎక్కడికక్కడ పార్టీ కార్యక్రమాలను రూపొందించుకోవాలన్నారు. రైతుల ఆత్మహత్యలు, వారి సమస్యల పరిష్కారంపై రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ విస్తృత పోరాటాలు చేస్తుందన్నారు. రైతు భరోసా చెల్లింపులు సక్రమంగా జరగకపోవడం, ధాన్యం కొనుగోళ్లలో చూపిస్తున్న నిర్లక్ష్యాన్ని, అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేలా పార్టీ కార్యచరణ ఉండబోతుందన్నారు. ఇంతేకాదు నిరుద్యోగులకు మాట ఇచ్చినట్టుగా నోటిఫికేషన్లు ఇవ్వడంతో పాటు ఇటీవల వెలుగుచూసిన ఉద్యోగ నియామకాల్లో అవకతవకలపై సమగ్ర వ్యూహంతో ప్రజా ఉద్యమాలను ప్రారంభిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. మోసానికి మారుపేరైన కాంగ్రెస్ నైజాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడతాం అన్న కేటీఆర్, ప్రజలకు ఇచ్చిన హామీల అమలును ఎలా విస్మరించిందో ప్రజలకు వివరిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసాల్ని, అవినీతిని ప్రజల్లో బయటపెడతాం అన్నారు. ప్రజలను మోసం చేస్తూ, వేధిస్తుంటే ఊరుకోమన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పోరాటాలకు పార్టీ సిద్ధంగా ఉందన్నారు.

రాష్ట్ర చరిత్రలోనే అత్యంత భారీ సభగా ఎల్కతుర్తి మీటింగ్ నిలిచిపోతుందన్న కేటీఆర్, ఈ విజయానికి కారణమైన ప్రతీ కార్యకర్తకు, నేతకు కృతజ్ఞతలు తెలిపారు. పకడ్బందీ ప్రణాళిక, క్రమశిక్షణ, ప్రజల్లో బీఆర్ఎస్ పై ఉన్న అంతులేని అభిమానానికి ఎల్కతుర్తి సభనే నిదర్శనమన్నారు. ఎల్కతుర్తి బహిరంగ సభ తర్వాత రాష్ట్ర రాజకీయాల దిశ మారిందని కేటీఆర్ స్పష్టం చేశారు. ఇప్పుడైనా, ఎప్పుడైనా రాష్ట్ర రాజకీయాలకు కేంద్రబిందువు బీఆర్ఎస్సే. సభ తరువాత ప్రజల్లోనూ కార్యకర్తల్లోనూ ఓ పాజిటివ్ ఎనర్జీ వచ్చిందన్నారు.. కాంగ్రెస్ పార్టీ అరాచకాలపై అలుపెరగని పోరాటం చేసే ఉత్సాహం కలిగిందని కేటీఆర్ అన్నారు. ఏనాటికైనా తెలంగాణకు, తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్సే శ్రీరామరక్ష అన్న సంగతి సభతో మరోసారి నిరూపితం అయిందన్నారు.

## నేడు ప్రమాణం

>> చేసిన మరో ఐదుగురు న్యాయ మూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలో కూడా జస్టిస్ గవాయ్ సభ్యుడిగా ఉన్నారు. రూ. 1000, రూ. 500 నోట్లను రద్దు చేస్తూ కేంద్రం 2016లో తీసుకున్న నిర్ణయాన్ని 4:1 మెజారిటీతో ఆమోదించిన మరో ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలో కూడా జస్టిస్ గవాయ్ పాత్ర ఉంది. ఎస్సీల వర్గీకరణ చేపట్టేందుకు రాష్ట్రాలకు అధికారాలను అందచేస్తూ 6:1 మెజారిటీతో తీర్పును వెలువరించిన ఏడుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలో కూడా జస్టిస్ గవాయ్ ఉన్నారు. జస్టిస్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఇటీవలే 15 రోజుల ముందస్తు నోటీసు ఇవ్వకుండా ఏ ఆస్తినీ కూల్చరాదని ఆదేశిస్తూ దేశవ్యాప్తంగా మార్గదర్శకాలు జారీచేసింది. అడవులు,వన్యప్రాణులు, చెట్లపరిరక్షణకు సంబంధించిన అంశాలను విచారించే ధర్మాసనాలకు ఆయన సారథ్యం వహించారు.

## విస్తరిస్తున్న 'నైరుతి'

>>శాఖ మంగళవారం అధికారికంగా ప్రకటించింది. రుతుపవనాల ప్రభావంతో నికోబార్ దీవుల్లో గత రెండు రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. రాబోయే మూడు నాలుగు రోజుల్లో ఇవి మరింతగా విస్తరించి, అండమాన్ నికోబార్ దీవుల మొత్తంతో పాటు దక్షిణ అరేబియా సముద్రం, మధ్య బంగాళాఖాతంలోని మరికొన్ని ప్రాంతాలకు చేరుకుంటాయని, ఇందుకు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని ఐఎండీ పేర్కొంది. కాగా ఈ పరిణామాల నేపథ్యంలో ఈ నెల 27కు నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందని ఐఎండీ ఇదివరకే అంచనా వేసిన సంగతి తెలిసిందే. సాధారణంగా జూన్ 1వ తేదీన కేరళలోకి ప్రవేశించే నైరుతి, ఈసారి సుమారు 4రోజుల ముందే రానుండటం గమనార్హం. ఇది సాకారమైతే, 2009 తర్వాత రుతుపవనాలు ఇంత ముందుగా రావడం ఇదే ప్రథమం అవుతుంది. 2009లో మే 23నే నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకాయి.ఇక, ఈఏడాది దేశవ్యాప్తంగా సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదవుతుందని కూడా వాతావరణ శాఖ అంచనా వేసింది. కాగా దేశంలో దాదాపు 52 శాతం సాగుభూమి వర్షాధారంగానే ఉంది. ఈ నేపథ్యంలో ఖరీఫ్ సీజనుకు నైరుతి రుతుపవనాలే ఆధారం. అంతేకాకుండా, దేశంలోని జలాశయాలు నిండటానికి, తాగునీటి అవసరాలు తీర్చడానికి, విద్యుదుత్పత్తికి, తద్వారా దేశ జీడీపీ వృద్ధికి నైరుతి వర్షాలు అత్యంత కీలకంగా వ్యవహరిస్తాయి.

## వారం - వర్జ్యం

తేది : 14-05-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
విదియ రా.2.27
అనూరాధ ఉ.11.45
వర్జ్యం సా.5.54-7.39
దు.ఉ.11.39-12.31
శుభసమయం : ఉ.9.10-9.40, 2)సా.4.20-5.10
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** ముఖ్యమైన పనులు సజావుగా సాగుతాయి. ఆత్మీయుల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**వృషభం :** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. విందు, వినోదాలలో పాల్గొంటారు. వాహన సౌఖ్యం.

**మిథునం:** వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగాలలో ఇబ్బందులు తొలగుతాయి. వస్తు, వస్త్రాల కొనుగోలు చేస్తారు.

**కర్కాటకం:** ఆకస్మిక ప్రయాణాలలో తొందరపాటు వద్దు. ఋణబాధలు ఎదురై చికాకులు పెడతాయి. బంధువుల కలయిక.

**సింహం:** గృహ నిర్మాణ ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యవహారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**కన్య :** వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఉద్యోగాలలో ఒత్తిడులు ఎదురైనా అధిగమిస్తారు.

**తుల :** వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**వృశ్చికం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఉద్యోగాలలో అసంతృప్తి పెరుగుతుంది.

**ధనుస్సు:** కుటుంబంలో ఏర్పడే సమస్యలు కొంతవరకు తీరుతాయి. వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**మకరం:** కొత్త పనులకు శ్రీకారం చుట్టి సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది, వస్తు సేకరణ.

**కుంభం:** సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. వ్యాపారాలలో అటుపోటులు తొలగుతాయి.

**మీనం :** మిత్రులను కలిసి ఆనందంగా గడుపు తారు. గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# తిరుగులేని సైనిక సత్తా

>> పంజాబ్‌లోని జలంధర్ జిల్లాలో ఉన్న ఆదంపుర్ ఎయిర్‌బేస్‌ను సందర్శించిన ఆయన, సైనికులతో మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్ భారత్ ఆత్మవిశ్వాసానికి కొత్త ప్రమాణాలను లిఖించిందన్న మోదీ, కేవలం 25 నిమిషాల్లో సరిహద్దు ఆవల ఉగ్ర స్థావరాలను కచ్చితంగా గురిచూసి కొట్టామని తెలిపారు. మన క్షిపణి రక్షణ వ్యవస్థ ముందు పాక్ డ్రోన్లు, క్షిపణులు, విమానాలన్నీ తుడిచిపెట్టుకుపోయాయన్నారు. మన త్రివిధదళాలు చూపిన సామర్థ్యం ప్రపంచాన్ని నివ్వెరపరిచిందని తెలిపారు. మళ్లీ ఉగ్రదాడి జరిగితే భారత్ ఇచ్చే సమాధానం ఎలా ఉంటుందో పాక్‌కు అర్థమైందని మోదీ వెల్లడించారు. ఉగ్రదాడి జరిగితే నచ్చిన సమయంలో నచ్చినట్లు భారత్ ప్రతీకార దాడి చేస్తుందని మోదీ స్పష్టం చేశారు. ఉగ్రవాదులు, ఉగ్రవాదానికి మద్దతిచ్చే వారిని వేర్వేరుగా చూడమని అన్నారు. న్యూక్లియర్ బ్లాక్‌మెయిలింగ్‌కు భారత్ ఎట్టిపరిస్థితుల్లనూ తలొగ్గదని అన్నారు. త్రివిధదళాలు ఎవరి బాధ్యత వారు అద్భుతంగా నిర్వహించారని తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌లో మానవశక్తి, యంత్రశక్తి మధ్య అద్భుతమైన సమన్వయంతో పని చేసినట్లు చెప్పారు. వీర సైనికుల పరాక్రమంతో ఆపరేషన్ సిందూర్ నినాదం ప్రపంచమంతా మార్మోగుతోందని ఆయన తెలిపారు. మన సైన్యం చేపట్టిన ఈ పరాక్రమం భారత్ శక్తిసామర్థ్యాలకు ప్రతీక అన్నారు. ఈ పరాక్రమం.. త్రివిధ దళాల త్రివేణీ సంగమమని ఆయన వ్యాఖ్యానించారు. పాకిస్థాన్‌కు భారత వాయుసేన తన సత్తా చాటిందంటూ సైనికులను అభినందించారు. యుద్ధ క్షేత్రంలోనూ భారత్ మాతాకీ జై నినాదాలు చేశామని ఈ జయ జయ ధ్వానాలు ప్రపంచమంతా విన్నదని ఆయన గుర్తు చేశారు. భారత్ మాతాకీ జై అనేది ప్రతీ పౌరుడి నినాదమని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. అణు బాంబు హెచ్చరికలను సైతం చిత్తు చేశామని చెప్పారు. దేశంలోని ప్రతీ పౌరుడూ గర్వపడేలా మీరు చేశారంటూ సైనికులను ఈ సందర్భంగా ప్రధాని మోదీ అభినందించారు. మీరందరూ చరిత్ర సృష్టించారంటూ సైనికులను ఆయన వెన్ను తట్టి ప్రోత్సహించారు. మీ కోసమే నేను ఇక్కడికి వచ్చానని చెప్పారు. వీరులను చూసినప్పుడు జీవితం ధన్యమవుతోందని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. మన అక్కాచెల్లెళ్ల నుదుటి సిందూరం తుడిచినవాడి నట్టింట్లోకి వెళ్లి నాశనం చేశామని ప్రధాని మోదీ తెలిపారు.



పంజాబ్‌లోని ఆదంపూర్ ఎయిర్‌బేస్‌లో మంగళవారం జవాన్లతో కలిసి 'భారత్ మాతాకి జై' నినాదం చేస్తున్న ప్రధాని మోదీ

మీరు గురిచూసిన కొట్టిన దెబ్బ శత్రు స్థావరాలు మట్టిలో కలిసిపోయాయన్నారు. భారత త్రివిధ దళాలు పాక్ సైన్యాన్ని మట్టి కరిపించాయని చెప్పారు. పాక్ సైన్యానికి స్పష్టమైన సందేశం ఇచ్చామన్నారు. పాక్‌లో ఎక్కడైనా ప్రశాంతంగా శ్వాస తీసుకునే అవకాశం లేకుండా చేశామని వివరించారు. మన డ్రోన్లు, మిస్సైల్స్ పాక్ భూభాగంలోకి చొచ్చుకెళ్లి విధ్వంసం సృష్టించాయని తెలిపారు. ఇంకా చెప్పాలంటే.. పాక్ సైన్యానికి నిద్ర లేని పరిస్థితి సృష్టించామన్నారు. పాక్ భూభాగంలో ఏ స్థావరాన్ని అయినా గురి చూసి కొట్టగలమని నిరూపించామని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ భారత్ ఆత్మ విశ్వాసాన్ని కొత్త ప్రమాణాలు లిఖించిందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఇక మన స్థావరాలపై దాడి చేసేందుకు పాక్ ఎంతో ప్రయత్నించిందన్నారు. కానీ పాక్ విమానాలు, మిస్సైల్స్.. మన ముందు చిత్తైపోయాయన్నారు. భారత లక్ష్మణ రేఖ ఇప్పుడు ఎంతో సురక్షితమని పేర్కొన్నారు. మళ్లీ దాడి చేస్తే భారత్ గట్టిగా జవాబిస్తుందని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. న్యూక్లియర్ బ్లాక్‌మెయిల్‌ను భారత్ ఏ మాత్రం ఉపేక్షించదని స్పష్టం చెప్పారు. ఉగ్రవాదులు..వారి వెనుకున్నవారిని భారత్ వేర్వేరుగా చూడదని ఆయన కుండ బద్దలు కొట్టారు. కేవలం 15 నిమిషాల్లో సరిహద్దుల ఆవల శక్తులను భగ్నం చేశామని చెప్పారు. ఇదంతా ప్రొఫెషనల్ సామర్థ్యంతోనే సాధ్యమైందని ప్రధాని మోదీ తెలిపారు. భారత్ సైన్యం దాడితో శత్రువు డీలా పడిపోయిందన్నారు. ఎప్పుడు దాడి జరిగిందో కూడా కనిపెట్టలేక పోయిందని ప్రధాని మోదీ చెప్పారు. ఎంతో కచ్చితత్వంతో ఎంతో నైపుణ్యంతో చేసిన దాడి ఇదని ఆయన గుర్తు చేశారు. పౌర విమానాలను అడ్డు పెట్టుకుని పాక్ కుయుక్తులు పన్నిందని ప్రధాని మోదీ చెప్పారు. అంతకుముందు ఆదంపుర్ ఎయిర్‌బేస్‌లో మోహరించిన ఎస్400 గగనతల రక్షణ వ్యవస్థ ముందు నిలబడి సెల్యూట్ చేశారు ప్రధాని మోదీ. ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న వాయుసేన సిబ్బందితో ముచ్చటించిన వారిని అభినందించారు. దాదాపు గంటన్నరకుపైగా వైమానిక కేంద్రంలో గడిపిన ప్రధాని మోదీ, ఆపరేషన్ సిందూర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. తర్వాత వైమానిక దళ సిబ్బందితో కలిసి పెద్దపెట్టున భారత్ మాతాకీ జై, జై జవాన్ నినాదాలు చేశారు.

## ఐటి అధికారి 'ధనలీల'లు!

>> మార్గంలో లంచాలను తీసుకునే వాడని సిబిఐ విచారణలో తేలింది. ఇందులో భాగంగా ముంబాయికి చెందిన ఎన్‌డిడబ్ల్యు డెవలప్‌మెంట్ అథారిటీ కార్పొరేషన్ పన్ను మినహాయింపు కోసం ముంబాయిలోని ఖరీదైన ప్రాంతంలో రెండున్నర కోట్ల రూపాయల విలువైన ఫ్లాట్‌ను జీవన్‌లాల్ లంచంగా తీసుకున్నట్లు సిబిఐ గుర్తించింది ఈ ఫ్లాట్‌ను తనకు బినామీగా వున్న ఖమ్మం జిల్లా వాసి దండెల వెంకటేశ్వర్లు పేరిట రిజిస్ట్రేషన్ చేయించినట్లు తేలింది. (ఇతని పైనా సిబిఐ కేసు నమోదు చేసింది. ఇతను ఇంకా పట్టుబడలేదు). ఇదే సమయంలో ముంబాయికి చెందిన మరో రెండు సంస్థల నుంచి హవాలా మార్గంలో 35 లక్షల రూపాయల లంచం తీసుకున్నట్లు సిబిఐ విచారణలో బట్టబయలయ్యింది. ఈ సొమ్మును వైజాగ్‌కు చెందిన తన బినామీలు వరహాలు, రాంగోపాల్ ఖాతాల్లో హవాలా రూపంలో చేరేలా జీవన్‌లాల్ చూసినట్లు సిబిఐ విచారణలో తేలింది. దీంతో పాటు మరో కీలక వ్యవహారంలో గుజరాత్ వడోదరలోని నిర్మాణ స ంస్థ షపూర్‌జీ పల్లోంజి సంస్థ (ముంబాయికి అనుబంధంగా వున్న విభాగం)కు సంబంధించిన ఫైల్ జీవన్‌లాల్ వద్ద పెండింగ్‌లో వుంది. ఈ ఫైల్‌ను క్లియర్ చేసే ందుకు జీవన్‌లాల్ మధ్యవర్తులు సదరు ముంబాయిలో సదరు సంస్థ ప్రతినిధులతో మాట్లాడి కోటి 20 లక్షల రూపాయలు డిమాండ్ చేసినట్లు సిబిఐకి ఆధారా లు లభించాయి. ఇందులో భాగంగా మొదటి విడతగా ఇద్దరు మధ్యవర్తుల ద్వారా 15 లక్షల రూపాయల నగదును షపూర్‌జీ పల్లోంజి సంస్థ ప్రతినిధుల నుంచి జీవన్‌లాల్ తీసుకున్నట్లు సిబిఐ విచారణలో నిర్ధారణ అయ్యింది. రెండవ విడతగా మరో 70 లక్షల రూపాయలను జీవన్‌లాల్ బినామీ రాంగోపాల్ ద్వారా ము ంబాయిలో తీసుకుంటున్న క్రమంలో సిబిఐ పక్కా సమాచారంతో పట్టుకుంది. ఈ కేసులో మొత్తం ఐదుగురు అరెస్టవగా మరో పది మంది బినామీలపై కేసులు నమోదయ్యాయి. లంచం ఇచ్చినందుకు, తీసుకున్నందుకు అవినీతి నిరోధక చట్టం కింద 7,8,9,9,10,11,12 సెక్షన్ల కింద కేసులు నమోదు చేసిన సిబిఐ అధికా రులు విచారణ చేబట్టారు. ఈ కేసులో జీవన్‌లాల్ సహా మిగతా నిందితులను మరింతగా విచారించేందుకు వారిని పది రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని కోరు తూ సిబిఐ అధికారులు ఆయా కోర్టుల్లో పిటిషన్ దాఖలు చేసేందుకు సిద్ధమయ్యింది. ఒకటి రెండు రోజుల్లో ఈ పిటిషన్లు దాఖలవనున్నాయని సమాచారం.

## ధాన్యం కొనుగోళ్లు 65 శాతం పూర్తి

>> మెట్రిక్ టన్నులు అని, గత ఏడాదితో పోలిస్తే 13.22 లక్షల మెట్రిక్ టన్నులు అధికమని మంత్రి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు 8,245 అని గతేడాది కంటే అదనంగా 1,067 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామన్నారు. ఈ యాసంగి సీజన్ లో 60.14 లక్షల ఎకరాలలో రైతులు సాగు చేయగా లక్షా 29 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అవ్వుతుందని అంచనా వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు అందులో 70.13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తున్నట్లు ప్రభుత్వం అంచనా వేస్తోందన్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 6.58 లక్షల మంది రైతుల నుండి ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేసిందన్నారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన 43.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యంలో 27. 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాం దొడ్డు రకాలని,15.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాం సన్నాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యాం మొత్తం విలువ 9,999.36 కోట్లు అని ఇప్పటి వరకు ప్రభుత్వం రైతులకు చెల్లించిన మొత్తం 6,671 కోట్లు అని ఆయన తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాలలో నగదును జమ చేస్తున్నామన్నారు.

## జమ్ముకాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్

### ముగ్గురు ఉగ్రవాదులు హతం

**జమ్ము, మే 13:** జమ్ముకాశ్మీర్‌లోజరిగిన ఎదురు కాల్పుల్లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. షోపియాన్ ప్రాంతంలో జిన్‌పాథర్ కెల్లర్‌లోచోటుచేసుకున్న కాల్పుల్లో వారిని మట్టుబెట్టారు.నిఘా సమాచారం మేరకు తొలుత కుల్గాం ప్రాంతంలో భద్రతాబలగాలు,ఉగ్రవాదులకు మధ్య కాల్పులు ప్రారంభం అయ్యాయి. తర్వాత అవి షోపియాన్‌కు విస్తరించాయి. ఉగ్రమూకలను మట్టుపెట్టేందుకు ఆర్మీ పారామిలిటరీ బలగాలు కొన్ని గంటలపాటు ఈ ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్నాయి. దీనికి ఆపరేషన్ కెల్లర్ అని పేరుపెట్టారు. హతుల్లో ఇద్దరిని భద్రతా బలగాలు గుర్తించాయి. ఒకడిపేరు షాహిద్ కుట్టాయ్. 2023లో లష్కరే తాయిబాలో చేరాడు. హీరాపుర ప్రాంతంలో అకనకడి బిజెపినేత హత్యలో ఆతడిప్రమేయం ఉంది. మరొక ఉగ్రవాదిని అద్నన్‌షఫీధర్‌గా గుర్తించారు. 2024లో లష్కరేలో చేరాడని, 2014 అక్టోబరులో వాచి అనే ప్రాంతంలో స్థానికేతర కార్మికుడి హత్యకు పాల్పడినట్లు భద్రతా బలగాలు గుర్తించాయి. ఇదిలా ఉండగా గతనెల 22న పహల్గాం దాడికి కారకులని భావిస్తున్న ముగ్గురు పాకిస్థానీ ఉగ్రవాదుల ఫోటోలతో ఉన్న పోస్టర్లను జమ్ముకాశ్మీర్‌లో భద్రతా సిబ్బంది ఏర్పాటుచేసారు. వాటిపై టెర్రర్ ఫ్రీ కశ్మీర్ అనే సందేశం వచ్చింది. ఆ ఉగ్రమూకలగురించి ఎవరు విశ్వసనీయ సమాచారం ఇచ్చినా రూ.20 లక్షల రివార్డు ఇస్తామని పేర్కొన్నారు. సమాచారం ఇచ్చినవారి ఆచూకీ అత్యంత గోప్యంగా ఉంచుతామన్నారు. పహల్గాం దాడిలో 26 మంది అమాయక పర్యాటకులు చనిపోయిన సంగతి తెలిసిందే. అందరినీ తలపైనే గురిపెట్టి కాల్చారు. పదినిమిషాల్లో 26 మందిని పొట్టనపెట్టుకున్నారు. దీనితోనే భారత్, పాక్‌లమధ్య విభేదాలు భగ్గుమన్నాయి. ఇందుకు లష్కరే తాయిబా అనుబంధంగా ఉన్న ది రెసిస్టెన్స్ ఫ్రంట్ బాధ్యత వహించింది.

## బాలికలదే హవా

>> శాతం ఎక్కువ మంది పాసైనట్లు బోర్డు వెల్లడించింది.విజయవాడ రీజియన్‌లో అత్యధికంగా 99.60శాతం ఉత్తీర్ణత సాధించారు.తిరువనంతపురంలో 99.32, చెన్నైలో 97.39 శాతం మంది విద్యార్థులు పాసయ్యారు. బెంగళూరులో 95.95, దిల్లీ వెస్ట్‌లో 95.37, దిల్లీ ఈస్ట్‌లో 95.06 శాతం, ప్రయాగ్‌రాజ్‌లో అత్యల్పంగా 79.53 శాతం మంది ఉత్తీర్ణులైనట్లు పేర్కొంది. 10, 12వ తరగతుల పరీక్షలను ఫిబ్రవరి 15 నుంచి ఏప్రిల్ 4 వరకు సీబీఎస్ఈ విజయవంతంగా నిర్వహించింది. మార్చి 18న 10వ తరగతి పరీక్షలు ముగిశాయి. ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలకు 16 లక్షలకు పైగా విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 14 లక్షలకు పైగా విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. విజయవాడ ప్రాంతంలో అత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని సాధించారు. సిబిఎస్సీ 10వ తరగతి ఫలితాల విడుదల తర్వాత సీబీఎస్సీ పదో తరగతి ఫలితాలను విడుదల చేసింది. ఈ ఫలితాల్లో 93.66 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా, బాలికలదే పైచేయి సాధించారు. గతేడాదితో పోలిస్తే 0.06 శాతం అధిక ఉత్తీర్ణత పొందారని అధికారులు వెల్లడించారు. పదో తరగతి ఫలితాల్లోనూ విజయవాడ రీజియన్ అదరగొట్టింది. సీబీఎస్సీ 10వ తరగతి ఫలితాల్లో త్రివేంద్రం 99.79 శాతం ఉత్తీర్ణతతో అత్యధిక ఉత్తీర్ణత శాతం నమోదు చేసింది. ఆ తర్వాత స్థానాల్లో బెంగళూరు 98.9శాతం చెన్నై 98.71శాతం, పుణె 96.54 శాతం ఉన్నాయి. సిబిఎస్ఈ విడుదల చేసిన ఫలితాల్లో గౌహతి 84.14 శాతం ఉత్తీర్ణతతో అట్టడుగున ఉంది. 1.99 లక్షలకు పైగా అభ్యర్థులు 90 శాతానికి పైగా స్కోరు సాధించగా, 45 వేలకు పైగా అభ్యర్థులు 95 శాతానికి పైగా స్కోరు సాధించారు.పదో తరగతిలో బాలికల ఉత్తీర్ణత శాతం 95 శాతం కాగా, బాలుర విషయంలో ఇది 92.63 శాతం. విద్యార్థుల మధ్య అనారోగ్యకరమైన పోటీని తగ్గించే లక్ష్యంతో సీబీఎస్సీ మెరిట్ జాబితాను విడుదల చేయలేదు. జాతీయ స్థాయిలో టాపర్ల పేర్లను కూడా జారీ చేయలేదు. బీఎస్సీ ఈ 10, 12 తరగతుల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. క్రమశిక్షణ, పట్టుదల, శ్రమకు ఈ ఫలితాలే నిదర్శమని చెప్పారు. ఇందులో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని కొనియాడారు.



మంగళవారం హైదరాబాద్‌లోని చార్మినార్ వద్ద మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొన్న సుందరీమణులు

## అందమైన సందడి!

>> అనంతరం చార్మినార్ సమీపంలోని చుడీ బజారులో ఎంపిక చేసిన వివిధ రకాల గాజులు, ముత్యాల హారాలు తదితర అలంకరణ వస్తువుల షాపింగ్ చేశారు. హైదరాబాద్ బ్యాంగిల్స్, ముజీబ్ బ్యాంగిల్స్, కన్హయ్యలాల్, మోతిలాల్ కర్వా, గోకుల్ దాస్ జరీవాల, కె.ఆర్.కాసత్, జాజు పెరల్స్ ఏ.హెచ్ జరీవాల, అఫ్జల్ మియా కర్చోబే వాలే దుకాణాల్లో వస్తువులు కొనుగోలు చేశారు. గాజులు తయారు చేసే విధానాన్ని స్వయంగా పరిశీలించారు. కాగా, మిస్ వరల్డ్ పోటీదారులు కొనుగోలు చేసిన వస్తువులను వ్యాపారులు ఉచితంగానే అందజేశారు. డబ్బులు తీసుకునేందుకు వ్యాపారుల నిరాకరించారు. మిస్ వరల్డ్ ప్రతినిధులకు వ్యాపారులు తమ షాపుల్లోకి గులాబీ పూలు ఇచ్చి ఆహ్వానించారు. అనంతరం మిస్‌వరల్డ్ ప్రతినిధులందరికీ చార్మినార్ సమీపంలోనే ఉన్న చౌముల్లా ప్యాలెస్‌లో రాష్ట్ర ప్రభుత్వం విందు ఏర్పాటు చేసింది. ఈ విందుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి సతీసమేతంగా హాజరయ్యారు. రాష్ట్ర మంత్రులు, సినీ ప్రముఖులు, నగరంలోని ఇతర ముఖ్యులు, నేపాల్, ఇండోనేషియా, టర్కీ, తైమూర్, గ్వాటెమాల, గినియా, కామెరూన్, సౌత్ ఆఫ్రికా, గయానా, సీ షెల్స్, పేరూ, వెనిజులా, పనామా దేశాలకు చెందిన విదేశీ రాయబారులు హాజరయ్యారు. చౌముల్లా ప్యాలెస్ లో పసందైన హైదరాబాదీ వంటకాలతో, రుచికరమైన విందును ఆరగించిన మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు, ఆహుతులు. వంటకాలన్నీ చాలా బాగున్నాయని, ప్యాలెస్ సందర్శన కోసం చాలా మంచి ఏర్పాట్లు చేసిన ప్రభుత్వానికి పోటీదారులు కృతజ్ఞతలు చెప్పారు. చౌముల్లా ప్యాలెస్ అద్భుతంగా ఉంది. హైదరాబాద్ ఆతిథ్యం మమ్మల్ని మురిపిస్తోంది. ఎప్పటికీ మర్చిపోలేని అనుభూతి. ఈ పర్యటన జీవితాంతం గుర్తుంటుంది. తెలంగాణ జరూర్ ఆనా నినాదం మా దేశాల్లో వినిపిస్తాంమని మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ పేర్కొన్నారు.

# ఐటిడిఎ పరిధిలోని గూడులేని చెంచులకు 10వేల ఇళ్లు

## నగరంలో ఇందిరమ్మ ఇళ్లపై ప్రత్యేక దృష్టి

### సమీక్షా సమావేశంలో మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** తరతరాలుగా సొంత ఇండ్లకు నోచుకోని ఆదిమ గిరిజన తెగలలోకి అతి బలహీన వర్గమైన చెంచుల సొంతింటి కలను సిఎం రేవంత్ రెడ్డినేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం సాకారం చేయబోతోందని రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.రాష్ట్రంలోని ఉట్నూరు,భద్రాచలం,మున్ననూర్, ఏటూరు నాగారం నాలుగు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ( ఐటిడిఎ) పరిధిలో సర్వేషన్ పద్ధతిలో దాదాపు 10వేల చెంచు కుటుంబాలను గుర్తించామని,వీరందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్లపై మంగళవారం సచివాలయంలో అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో శాశ్వత గృహాలను నిర్మించాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పలు సందర్భాలలో సూచించారని,అదే విధంగా సిఎం రేవంత్‌రెడ్డి కూడా అనేక సందర్భాలలో గిరిజన ప్రాంతాలలో అభివృద్ధి,ముఖ్యంగా వారి నివాస గృహాల నిర్మాణంపై అనేక సూచనలు చేశారని గవర్నర్,సిఎం సూచనలు సలహాల మేరకు గిరిజన ప్రాంతాల్లో చెంచులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామన్నారు.అడవులను నమ్ముకొని జీవించే గిరిజనులలో చెంచులు ఒక జాతి అని. వీరు అడవుల్లో వేటాడటం, అటవీ ఫలసాయం సేకరించి అమ్ముకొని జీవనం సాగిస్తు న్నారని,చిన్నచిన్న గుడిసెలు తప్ప వీరికిపక్కా ఇల్లు ఎరుగుంటుందో ఊహకు అందని విషయమన్నారు.వారు అడవి ప్రాంతాల్ని వదలి రారు బతక లేరు.అందుకే వీరు జీవించే ప్రదేశంలోనే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. దశాబ్ధాలుగా ఏ ప్రభుత్వం ఈ దిశగా ఆలోచన కూడా చేయలేదన్నారు. ఉట్నూరు ఐటిడిఎ పరిధిలో ఆసిఫాబాద్ 3551, బోథ్ 695, ఖానాపూర్ 1802, సిర్పూర్ 311, ఆదిలాబాద్ 1430, బెల్లంపల్లి 326, భద్రాచలం ఐటిడిఎ పరిధిలో అశ్వరావుపేట 105,మున్ననూర్ చెంచు స్పెషల్ ప్రాజెక్ట్ లో అచ్చంపేట్ 518, మహబూబ్‌నగర్ 153, వరిగి 138, తాండూర్ 184 మొత్తం 9,395 ఇండ్లను మంజూరు చేస్తున్నామన్నారు. ఈ ఏడాది రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని, అయితే ఐటిడిఎ పరిధిలోని గిరిజన నియోజకవర్గాలకు అదనంగా 500 నుంచి 700 ఇండ్లు ఇవ్వాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కొలిక్కి వచ్చిందని,అయితే ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లకు 20 శాతం ఇండ్లను బఫర్ కిందపెట్టుకుంటున్నామన్నారు. పట్టణ ప్రాంతాల్లో ముఖ్యంగా జిహెచ్ఎంసీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.పట్టణంలోని ముఖ్య ప్రాంతాలలోని మురికి వాడల్లో జీవనం కొనసాగిస్తున్న పేదలు అక్కడే ఉండడానికి ఇష్టపడుతున్నారని, హైదరాబాద్‌కు దూరంగా ఇండ్లు నిర్మించి ఇస్తే తీసుకోవడానికి ఆసక్తి చూపడం లేదన్నారు.గత ప్రభుత్వం కొల్లూరులో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి హైదరాబాద్‌లో ఉన్నపేదలకు కేటాయిస్తే వాటిని తీసుకోవడానికి ఎవరూ ముందుకు రాలేదన్నారు.వీటన్నింటినీ దృష్టిలో పెట్టకొని పేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్న ప్రాంతంలోనే జీ ప్లస్ త్రీ పద్దతిలో అపార్ట్‌మెంట్లు నిర్మించాలని భావిస్తున్నట్లు తెలిపారు.

# మసూద్ కుటుంబానికి రూ.12 కోట్లు

## పాకిస్థాన్ సర్కారు నజరానా




**రావల్పిండి, మే 13:** ఉగ్రవాదుల బడాదాన్ మసూద్ అజర్‌కు పాకిస్థాన్ ప్రత్యేక నజరానా ప్రకటించింది. కరుడుగట్టిన అండర్‌గౌండ్ ఉగ్రవాది మసూద్ అజార్‌కు 14 కోట్ల రూపాయలు ఇచ్చేందుకు పాకిస్తాన్ సర్కార్ సన్నద్ధమవుతోంది. ఆపరేషన్ సింధూర్‌లో మరణించిన వారి కుటుంబాలందరికీ ఒక్కొక్కరికి రూ.1 కోటి ఆర్థిక సహాయం అందించనున్నట్లు పాకిస్తాన్ ప్రభుత్వం ప్రకటించింది. దీని కోసం షాబాజ్ షరీఫ్ ప్రభుత్వం మహాద్ ప్యాకేజీని ప్రకటించింది. ఆపరేషన్ సింధూర్ సమయంలో జైష్ మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ ఇంటిపై భారత్ సైన్యం దాడి చేసింది. బహవల్పూర్‌లో ఉన్న మసూద్ ఇల్లు నేలమట్టం అయ్యింది. ఈ ఘటనలో మసూద్‌తో సంబంధం ఉన్న 14 మంది అక్కడికక్కడే మరణించారు. పాకిస్తాన్ ప్రభుత్వం ప్రకటించిన మహాద్ ప్యాకేజ్ నుండి ఇప్పుడు మసూద్ కుటుంబీకులకు రూ.14 కోట్లు ఇవ్వడానికి సిద్ధమవుతోంది. ఇదిలావుంటే, దాడి తర్వాత, మసూద్ అజార్ స్వయంగా ఒక ప్రకటన విడుదల చేశాడు. భారతదేశం చేసిన ఆపరేషన్ వల్ల తన అక్క, బావమరిది తోపాటు అతని పిల్లలు మరణించారని మసూద్ చెప్పాడు. దీని తరువాత, మసూద్ సోదరుడు రవూఫ్ మరణ వార్త కూడా బయటకు వచ్చింది. ఈ మరణాల వార్త విన్న తర్వాత మసూద్ అక్కసుతో పేట్రేగిపోయాడు. మసూద్ తన లేఖలో నేను ఇప్పుడు జీవించాలని అనుకోవటం లేదని. నేను కూడా ఇప్పుడు చనిపోవాలనుకుంటున్నాను అంటూ భావోద్వేగానికి లోనయ్యాడు. షెహబాజ్ షరీఫ్ ప్రకటించిన పరిహారం ప్రకారం మసూద్ కుటుంబంలోని మృతులకు ప్రతి ఒక్కరికీ 1 కోటి ఇవ్వడం జరుగుతుంది. అయితే, బహావల్‌పూర్‌లో చనిపోయిన వ్యక్తులు సంబంధించిన డబ్బు ఎవరికి ఇస్తారన్న దానిపై పాకిస్తాన్ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించలేదు. పహల్గామ్‌లో ఉగ్రవాద దాడి జరిగినప్పటి నుండి మసూద్ అజార్ అజ్ఞాతంలో ఉన్నాడు. మసూద్ అజార్ మొదట్లో హర్కతుల్ ముజాహిద్దీన్ అనే ఉగ్రవాద సంస్థతో మొదలుపెట్టి 2000 సంవత్సరంలో జైష్ఎమహ్మద్ అనే ఉగ్రవాద సంస్థను స్థాపించాడు. ఆపరేషన్ సిందూర్‌తో అతడ్ని మట్టుబెట్టేందుకు భారత్ ఆర్మీ దూకుడు మీదుంది. ఆపరేషన్ తర్వాత మసూద్ అజార్ పరిస్థితేంటన్నది ఎవరికీ తెలీట్లేదు. మసూద్ అజార్ ఇప్పుడెక్కడున్నాడు..? ఎప్పుడూ హై సెక్యూరిటీ కల్పించే పాకిస్థాన్ ప్రభుత్వమే అతనికి సెక్యూరిటీ కల్పించిందా..? లేక మరెక్కడైనా దాక్కున్నాడా అన్నది తెలియట్లేదు. అంతేకాదు ప్రతీకారం తప్పదన్న లేఖ అతనిదేనా.. లేకపోతే ఉగ్రగురువు పోవటంతో అతని కమాండర్లెవరన్నా వదిలారా అన్న డౌట్ కూడా ఉత్పన్నమవుతోంది. మరోవైపు మసూద్ అజార్‌పై భారత ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ ముకుంద్ నరవణే మాట్లాడుతూ అసలు కథ ఇంకా మిగిలే ఉందని సంచలన వ్యాఖ్యలుచేసారు.

# లంచం కేసులో ఇద్దరు పోలీసు అధికారుల అరెస్టు

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** సర్కారీ విభాగాల అధికారులు లంచాలు తీసుకుంటూ ఎసిబికి పట్టుబడడం తెలిసిందే. కొన్నిసార్లు అధికారులకు బదులు వారి బినామీలు లేదా సహాయకులు లంచాల సొమ్మును తీసుకున్నా అరెస్టయిన ఉదంతాలూ ఉన్నాయి. అయితే దీనికి భిన్నంగా ఇటీవల కాలంలో తొలిసారిగా ఓ కేసులో నిందితుడుగా వున్న వైద్యుడి నుంచి లంచం అడిగినట్లు నిర్ధారణ అవడంతో ఓ డిఎస్‌పితో పాటు ఇన్‌స్పెక్టర్‌ను ఎసిబి అరెస్టు చేసింది. ఎసిబి చరిత్రలో ఈ తరహా అరెస్టులు చాలా అరుదని ఈ విభాగం అధికారులు చెబుతున్నారు. అయితే ఈ కేసులో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) ఫిర్యా దును డిఎస్‌పి, ఇన్‌స్పెక్టర్‌లు పట్టించుకోక పోవడంతో పాటు నిందితులను అరెస్టు చేయకుండా లంచం తీసుకునేందుకు రెడీ అవడంతోనే ఎసిబి ఈ కేసును తీ వ్రంగా పరిగణించి అరెస్టు చేసినట్లు తెలిసింది. రాష్ట్ర వ్యాప్తంగా నకిలీ వైద్యులతో పాటు లైసెన్స్ లేకుండా, తగిన అనుభవం లేని సిబ్బంది చేత స్కానింగ్ సెం టర్లు నిర్వహిస్తున్న నిర్వాహకులపై ఐఎంఎ అధికారులు కొరడా ఝుళిపిస్తుండడం తెలిసిందే. ఈ క్రమంలో పదుల సంఖ్యలో నకిలీ వైద్యులు అరెస్టవగా అంతే సం ఖ్యలో స్కానింగ్ కేంద్రాలు, ఆసుపత్రులు మూతపడ్డాయి. ఇలాంటి ఓ గోల్‌మాల్ స్కానింగ్ కేంద్రం సూర్యాపేట్‌లో వున్నట్లు స్థానికుల నుంచి అందిన ఫిర్యాదు పై ఐఎంఎ రంగంలో దిగి విచారణ చేబట్టి ఇది నిజమని నిర్ధారించి దీనిపై గత నెల 28న సూర్యాపేట రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేసి రెండు వారాలు గడిచినా పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీనిపై ఐఎంఎ అధికారులు విచారణ చేస్తే పోలీసులు సదరు స్కానింగ్ సెంటర్ నిర్వాహకుడి నుంచి భారీగా లంచం తీసుకుని, నాంకే వాస్తేగా నోటీసు ఇచ్చి యధావిధిగా స్కానింగ్ కేంద్రం పనిచేసేలా ఒప్పందం కుదుర్చుకున్నట్లు తేలింది. దీంతో ఐఎంఎ అధికారులు ఎసిబితో పాటు వైద్య శాఖ, పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. ఇదే సమయంలో సదరు స్కానింగ్ సెంటర్ నిర్వాహకుడిని ఇన్ స్పెక్టర్ వీర రాఘవులు పిలిపించి, వెంటనే డిఎస్‌పి పార్థసారథితో మాట్లాడుకోవాలని చెప్పాడు. దీంతో స్కానింగ్ సెంటర్ నిర్వాహకుడు డిఎస్‌పి పార్థసారథి వ ద్దకు రాగా అరెస్టు కాకుండా వుండాలంటే 25 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. ఆ తరువాత స్కానింగ్ కేంద్రం యధావిధిగా నడుపుకోవచ్చని, కేసును కోర్టులో చూసుకోవాలని చెప్పాడు. అయితే స్కానింగ్ సెంటర్ నిర్వాహకుడు 16 లక్షల రూపాయలకు అంగీకరించి, ఇదేదో పెద్ద వ్యవహారంగా వుందని అనుమానించి ఎసిబికి ఫిర్యాదు చేశాడు. అయితే అంతకు ముందే స్కానింగ్ సెంటర్ గోల్‌మాల్‌పై ఎసిబికి ఫిర్యాదు అందడంతో సోమవారం నాడు డిఎస్‌పి కార్యాలయంతో పాటు పోలీసు స్టేషన్‌లో దాడులు నిర్వహించి అక్కడి సిబ్బందిని విచారించారు. ఇదే సమయంలో స్కానింగ్ సెంటర్ నిర్వాహకుడి వాంగ్మూలం తీసుకుని డిఎస్‌పి పార్థసారథి, ఇన్‌స్పెక్టర్ వీర రాఘవులు లంచం అడిగిన మాట నిజమేనని నిర్ధారించారు. దీనిపై ఉన్నతాధికారులకు సమాచారం అందించి వారి ఆదేశాల మేరకు ఇద్దరిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండుకు తరలించారు.

# సిఎం రేవంత్‌రెడ్డితో నలుగురు సమాచార కమిషనర్లు భేటీ



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, మే 13:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో నలుగురు సమాచార ఆర్టీఐ కమిషనర్లు భేటీ అయ్యారు. మంగళవారం జూబ్లీహిల్స్ నివాసంలో సిఎం రేవంత్‌రెడ్డిని వారు కుటుంబ సమేతంగా కలిశారు. నూతన సమాచార కమిషనర్లు పివి శ్రీనివాసరావు, బోరెడ్డి అయోధ్యరెడ్డి, దేశాల భూపాల్, మొహిసినా పర్వీన్‌లు సిఎం రేవంత్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.
ఈ సందర్భంగా సిఎంకు శాలువలు కప్పి వారు పుష్పగుచ్చం అందజేశారు. కాగా, గత కొన్నేళ్లుగా ఆర్టీఐ కమిషనర్ పదవులు ఖాళీగా ఉండటంతో, పౌరులకు సమయానికి సమాచారం లభించడంలో జాప్యం ఏర్పడింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నూతనంగా నియామకాలు చేపట్టడంతో సమాచార హక్కు పరిరక్షణలో కీలక ముందడుగు పడింది. ప్రస్తుతం నియమితులైన కమిషనర్లు వేర్వేరు రంగాల్లో అనుభవం కలిగి ఉన్నవారు. వారి అనుభవం సమాచార హక్కు అమలులో నాణ్యతను మెరుగు పరచడానికి తోడ్పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

# సరస్వతి పుష్కరాలకు రూ.8 కోట్లు మంజూరు

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త :** సరస్వతీ పుష్కరాలకు రూ.8 కోట్ల నిధుల ను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది.తెలంగాణ ప్రభుత్వం భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం త్రివేణి సంగమంవద్ద ప్రవహించే అంతర్వాహిని" సరస్వతీ నదీ పుష్కరాలు ఈనెల 15 నుంచి 26వ తేదీ వరకు జరగనున్నాయి. అత్యంత పవిత్రమైన ఈ త్రివేణి సంగమ స్నానానికి లక్షలాది భక్తులు తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా తరలి రానున్న నేపథ్యంలో అధికారులు అన్ని ఏర్పాట్లు శరవేగంగా పూర్తి చేస్తున్నారు. ఈ పుష్కరాల కోసం ప్రభుత్వం చేపట్టిన ఏర్పాట్ల వివరాలు భక్తులకు సమగ్రంగా తెలిపేందుకు కాళేశ్వరం సరస్వతి పుష్కరాల వెబ్ పోర్టల్, మొబైల్ యాప్‌ను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,మంత్రి శ్రీధర్ బాబు ఇటీవలే ప్రారంభించారు.ఆర్టీసీ బస్సులను అవసరానికి అనుగుణంగా నడపాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ సరస్వతీ పుష్కరాలకు హాజరు కావాల్సిందిగా సిఎం రేవంత్‌రెడ్డిని మంత్రి కొండా సురేఖ ప్రత్యేకంగా ఆహ్వానించారు.

**సరస్వతి పుష్కరాలకు ప్రత్యేక బస్సులు**

సరస్వతి పుష్కరాలకు భక్తుల సౌకర్యార్థం హైదరాబాద్ నుండి కాళేశ్వరానికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని టిజిఎస్ఆర్‌టిసి యాజమాన్యం నిర్ణయించింది.ఈ మేరకు విసి.సజ్జనార్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.ఈ నెల 14 నుంచి 24 వరకు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు ప్రకటించారు.భక్తుల రద్దీకి అనుగుణంగా ప్రధాన పుష్కర ఘాట్‌లకు ఈ బస్సులు అందుబాటులో ఉండేలా ప్రణాళిక వేసినట్లు తెలిపారు. జెబిఎస్, ఎంజిబిఎస్, ఉప్పల్, కూకట్‌పల్లి, జీడిమెట్ల, మేడ్చల్, తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని పేర్కొ న్నారు. కాగా, 40 మంది కలిసి పుష్కరాలకు వెళ్లాలనుకుంటే, వారి కాలనీలకు ప్రత్యేక బస్సులను పంపడానికి ఏర్పాట్లు చేసినట్లు ప్రకటించారు. ప్రత్యేక బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ల కోసం సంస్థ వెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఉగ్రవాది పట్టివేత అవాస్తవం

### టిజిసిఎస్‌బి నిర్ధారణ

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** పహల్గాం ఉగ్రదాడి తరువాత శంషాబాద్ విమానాశ్రయంలో పోలీసులు ఇటీవల నిర్వహించిన మాక్ డ్రిల్‌లో ఒక ఉగ్రవాది పట్టుబడినట్లు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న వీడియో నకిలీదని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టిజి సిఎస్‌బి) స్పష్టం చేసింది. మాక్ డ్రిల్ జరిగిన మాట నిజమేనని, ఇది సాధారణ భద్రతా చర్యల్లో భాగంగా కొనసాగే ప్రక్రియ అని టిజిసిఎస్‌బి అధికారులు మంగళ వారం తెలిపారు. శంషాబాద్ విమానాశ్రయంలో పోలీసులు తనిఖీ చేశారని, అయితే ఎలాంటి ఉగ్రవాది పట్టుబడలేదని వారు తెలిపారు. ఇలాంటి ఫేక్ విడియోలను ఎవరూ నమ్మవద్దని అధికారులు కోరారు. తప్పుడు విడియోలను ప్రచారం చేసేవారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.



# పొల్లాచ్చి కేసులో తొమ్మిది మందికి జీవితఖైదు

**చెన్నై, మే 13:** తమిళనాడులో సంచలనం సృష్టించిన 2019 నాటి పొల్లాచ్చి లైంగిక వేధింపుల కేసులో మహిళాకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న 9మందిని దోషులుగా తేలుస్తూ జీవిత ఖైదును విధించింది కోయబంత్తూర్‌లోని సెషన్స్ కోర్టు. అంతేకాకుండా ఒక్కొక్కరికి రూ.1.5 లక్షలు జరిమానాను విధించింది. ఈ కేసులో బాధితులకు రూ.85 లక్షల పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది. శబరిరాజన్, తిరునావుక్కరసు, సతీశ్, వసంతకుమార్, మణివన్నన్, బాబు, హారనిమాస్పాల్ ,అరులానందం,అరుణ్‌కుమార్‌లు ఈకేసులో నిందితులుగా ఉన్నారు. ఈ తొమ్మిది మంది 2019 నుంచి జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. వారిని మంగళవారం కట్టుదిట్టమైన భద్రతతో సెషన్స్ కోర్టుకు తీసుకొచ్చారు. ఇప్పటికే వారిపై ఆగ్రహంతో ఉన్న ప్రజలు వారిపై దాడి చేస్తారనే భయంతో కోర్టు దగ్గర భారీగా పోలీసులు మోహరించారు. ఈ కేసు విచారణలో భాగంగా న్యాయస్థానం వీరందరినీ దోషులుగా తేల్చుతూ మధ్యాహ్నం వీరికి జీవితఖైదు శిక్షను ఖరారు చేసింది. ఇక ఈ తీర్పుపై తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ స్పందిస్తూ నేరస్థుల దురాగతాలను న్యాయం జరిగిందని అన్నారు. తొమ్మిదేళ్లనాటిఈకేసు పూర్వాపరాల్లోకి వెళితే ఓ కళాశాల విద్యార్థిని సహా పలువురి మహిళలను దోషులు లైంగికంగా వేధించి, మొబైల్లో వీడియోలు చిత్రీకరించారు. ఆ వీడియోలను ఉపయోగించి డబ్బుల కోసం బాధితులను బ్లాక్‌మెయిల్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. అప్పట్లో తమిళనాడు వ్యాప్తంగా ఇది పెద్ద సంచలనం సృష్టించింది. రాజకీయంగానూ తీవ్ర దుమారం రేపింది. తొలుత ఈ కేసును దర్యాప్తు చేసిన పొల్లాచ్చి పోలీసులు 9 మందిని అరెస్ట్ చేశారు. ఆ తర్వాత ఈ కేసును తమిళనాడు సీబీ సీఐడీకి బదిలీ చేశారు. 2019లో ఈ కేసు విచారణను సీబీఐకి అప్పగించారు. కేసు దర్యాప్తు సమయంలో సీబీఐ, బాధితుల తరఫున 200కు పైగా పత్రాలను, 400 ఎలక్ట్రానిక్ పరికరాలను ఆధారాలుగా చూపించింది. సుదీర్ఘ విచారణ తర్వాత మహిళ కోర్టు నిందితులకు జీవిత ఖైదు విధించింది.

# సింధుజలాల నిలిపివేత మారదు..

## పాక్‌కు స్పష్టం చేసిన కేంద్ర ప్రభుత్వం



**న్యూఢిల్లీ, మే 13:** ఉగ్రవాదం పెంచి పోషించిన పాకిస్థాన్ పర్యవసానాలను ఎదుర్కొనక తప్పదని భారత్‌స్పష్టం చేసింది. భారత్‌తోపాటు ప్రపంచ దేశాల్లోని అమాయకులను ఈ ఉగ్రవాదులు బలితీసుకున్నారని వెల్లడించింది. సీమాంతర ఉగ్రవాదానికి పాక్ మద్దతునిలిపివేసేవరకూ సింధు జలాల ఒప్పందం నిలిపివేత కొనసాగుతుందని వెల్లడించింది.ఆపరేషన్ సిందూర్ తదనంతర పరిణామాలపై విదేశాంగవాఖ అధికార ప్రతినిధి రణదీర్ జైస్వాల్‌మీడియాతో మాట్లాడారు. ఇక పాక్ ఆక్రమిత కాశ్మీర్ పరిష్కారానికి ద్వైపాక్షిక చర్చలే మార్గమని భారత్ స్పష్టంచేసింది. జమ్ముకాశ్మీర్‌ఫరంగా భారత్‌వైఖరిలో ఎలాంటి మార్పులేదని తెలిపింది. ద్వైపాక్షిక చర్చలు తప్ప ఎలాంటి మధనయవర్తిత్వాన్ని భారత్ అంగీకరించబోమని తెలిపారు. పివోకేను పాకిస్తాన్ ఖాళీచేసే అంవం మాత్రమే మిగిలి ఉంటుందని అన్నారు. కాల్పుల విరమణపై మా వైఖరి స్పష్టం. ప్రపంచదేశాలనుంచి సంప్రదింపులు జరిపిన వారితోనూ ఇదే విషయాన్ని చెప్పామని, ఉగ్రవాదులను అణచివేయడమే భారత్‌ప్రాథమిక లక్ష్యం అన్నారు. ఉగ్రస్థావరాలపై మాత్రమే భారత్ దాడులుచేసింది. వాళ్ళ కాల్పులునిలిపివేస్తే భారత్ దాడులు ఆపివేస్తుందని, ఇదేవిషయం ప్రపంచ దేశాలకు కూడా చెప్పాని రణధీర్ వెల్లడించారు. మేంచెప్పిన అంశాలను ప్రపంచదేశాల నాయకులు పాకిస్తాన్‌కు చెప్పే ఉంటారని, భారత్ చెప్పిన అంశాన్ని పాక్‌మాత్రం పెడచెవిన పెట్టిందని ఆయన అన్నారు. భారత్ పాకిస్థాన్ ఉద్రిక్తతలవేళ తాను మధ్యవర్తిత్వం వహించానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌చేసిన వాదనను భారత్ తోసిపుచ్చింది. ఆపరేషన్ సిందూర్ మొదలైనప్పటినుంచి పదివరకూ జరిగినసైనిక చర్యలపై భారత్ అమెరికా మధ్య చర్చలుజరిగాయని, యుద్ధవాతావరణంలోనే చర్చలుజరిగాయే తప్ప వాణిజ్య అంశాలు ఎక్కడాప్రస్తావనకు రాలేదని, ద్వైపాక్షిక చర్చలు తప్ప ఎలాంటి మధ్యవర్తిత్వాన్ని భారత్ అంగీకరించదని భారత విదేశాంగ ప్రతినిధి వివరించారు. కాల్పుల విరమణపై రెండుదేశాలమధ్య డిజిఎంఒల స్థాయిలోనే చర్చలు జరిగాయని, వీటి వివరాలను ఇప్పటికే తెలియజేశామని విదేశాంగశాఖ వెల్లడించింది.

# టిజి ఎడ్‌సెట్ దరఖాస్తుల గడువు పొడిగింపు

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త :** తెలంగాణలోని విద్యా కళాశాలల్లో 2025–2026 విద్యాసంవత్సరానికి బి.ఎడ్ (రెండు సంవత్సరాలు) రెగ్యులర్ కోర్సుల్లో ప్రవేశానికి సంబంధించిన ఎడ్ సెట్ నోటిఫికేషన్ విడుదలైన విషయం తెలిసిందే. తెలంగాణ ఎడ్ సెట్ గడువును ఉన్నత విద్యామండలి పొడిగించింది. మంగళవారంతో దరఖాస్తు గడువు పూర్తవగా ఆలస్య రుసుము లేకుండా ఈ నెల(మే) 20వ తేదీ వరకు అభ్యర్థులు దరఖాస్తుకు అధికారులు అవకాశం కల్పించారు.అయితే ఈ దరఖాస్తు ఫీజు మొదలగా ఆలస్య రుసుముతో కలిపి ఈ నెల 24 వరకు అవకాశం ఇచ్చారు. దరఖాస్తు చేసుకునేందుకు జనరల్ అభ్యర్థులు రూ.750, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు రూ.550 ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. పూర్తి వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని ఉన్నత విద్యామండలి పేర్కొంది.

# హైదరాబాద్‌లో ఏపి సిట్ అధికారుల సోదాలు

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** ఏపిలో వైసిపి హయాంలో సంచలనం రేపిన లిక్కర్ స్కాంకు సంబంధించి ఆ రాష్ట్ర సిట్ అధికారులు మంగళవారం నాడు హైదరాబాద్‌లోని పలుచోట్ల సోదాలు నిర్వహించారు. ఓ రియల్ ఎస్టేట్ కంపెనీతో పాటు మరో బడా కంపెనీ కార్యాలయాలలో ఈ సోదాలు నిర్వహించారు. పాతబస్తీతో పాటు గుడిమల్కాపూర్, షేక్‌పేట్‌లో ఈ సోదాలు జరిగాయి. ఈ సందర్భంగా పలు పత్రాలను సిట్ అధికారులు జప్తు చేశారు. రెండు రోజుల క్రితం వైజాగ్‌కు చెందిన ఓ ప్రముఖ సంస్థ కార్యాలయంతో పాటు కార్పొరేట్ కంపెనీపైనా సిట్ అధికారులు దాడులు చేయడం తెలిసిందే. దీని తరువాత మంగళ వారం నాడు రియల్ ఎస్టేట్, మరో కార్పొరేట్ సంస్థపై దాడులు జరిగాయి.



మంగళవారం డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సుల్తానియా

# ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా సుల్తానియా..

## డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కతో భేటీ

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ సందీప్‌కుమార్ సుల్తానియా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణా రావు మంగళవారం ఉదయం ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శిగా కె.రామకృష్ణారావు బాధ్యతలు నిర్వర్తించారు. సీఎస్ శాంతి కుమారి ఇటీవల రిటైర్ అవ్వడంతో ఆమె స్థానంలో నూతన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కె.రామకృష్ణారావును నియమించారు.
ఈ నేపథ్యంలో ఖాళీ అయిన ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పోస్టులో సందీప్ కుమార్ సుల్తానియాను నియమిస్తూ సీఎస్ తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. ఇవాళ రేపట్లో సుల్తానియా ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. ఈ మేరకు మంగళవారం మధ్యాహ్నం సుల్తానియా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సుల్తానీయాకు విక్రమార్క శుభాకాంక్షలు తెలిపారు. కాగా 1998 బ్యాచ్‌కు చెందిన సందీప్ కుమార్ సుల్తానియా బిహార్ రాష్ట్రానికి చెందిన వారు.
చార్టర్డ్ అకౌంటెన్సీ విభాగంలో ఆయన గ్రాడ్యుయేట్ చేశారు. తొలుత ఆయన తెలంగాణ ప్రభుత్వంలో గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖలో ప్రిన్సిపల్ సెక్రటరీగా పని చేశారు. అనంతరం ముఖ్యమంత్రి కార్యదర్శిగా కూడా విధులు నిర్వర్తించారు. ఆర్థిక, రవాణా, సహకార సంస్థలు, పర్యాటక రంగాల్లో కీలక పదవుల్లో కొనసాగారు. గ్రామీణాభివృద్ధి, భూ రెవెన్యూ నిర్వహణ, పట్టణాభివృద్ధిలో అపార అనుభవం ఆయన సొంతం. ప్రస్తుతం ప్రభుత్వ ప్రణాళిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా పని చేస్తున్న ఆయన తాజాగా ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శిగా నియమతులయ్యారు.


BHEL భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
రామచంద్రాపురం, హైదరాబాద్ - 502032
మానవ వనరుల నిర్వహణ
ప్రకటన నం. : అప్రెంటిస్‌లు/2025/01
BHEL, HPEP, హైదరాబాద్ వారు 1961 అప్రెంటిస్ చట్టం క్రింద BHEL, జనరల్ హాస్పిటల్, రామచంద్రాపురంలో ఒక సంవత్సరం కొరకు (MLT / MPHW) ఒకేషనల్ అప్రెంటిస్‌లుగా ఎంపిక చేసుకోవడానికి అన్ని అర్హతలు మరియు ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తుంది. అప్రెంటిస్‌షిప్ మార్గదర్శకాల ప్రకారం ఒకేషనల్ అప్రెంటిస్‌లుగా ఎంపికైన అభ్యర్థులకు నెలవారీ స్టైపండ్ చెల్లించబడుతుంది. దరఖాస్తు ఫారం సమర్పణ మరియు ఇతర వివరాలకు సంబంధించి పూర్తి సమాచారం కొరకు మా వెబ్‌సైట్ https://hpep.bhel.comపై ఆసక్తి మరియు అర్హత గల అభ్యర్థులకు వివరణాత్మక ప్రకటన అందుబాటులో ఉంటుంది.

తెలంగాణ ప్రభుత్వం
నీటిపారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి-శాఖ
(రెండవ పిలుపు)
భద్రాద్రి-కొత్తగూడెంజిల్లా, సూపరింటెండింగ్ ఇంజనీరు, ఇరిగేషన్ సర్కిల్,కొత్తగూడెం పరిధిలో సీతా రామ ఎత్తిపోతల పథకము క్రింద డిస్ట్రిబ్యూటరీ ప్యాకేజీ నెం.2, SRLIP ప్రధాన కాలువపై కి.మీ 71.900 నుండి కి.మీ 98.350 (D11 నుండి D17) వరకు డిస్ట్రిబ్యూటరీ నెట్‌వర్క్ ఏర్పాటుకు మట్టి పని తవ్వకం, కట్ట నిర్మాణం, CM & CD పనుల నిర్మాణం మరియు CC లైనింగ్ పనులకు సంబంధించిన టెండరు నోటీసు నెం. 02/2024-25 తేది: 28.09.2024 (రెండవ పిలుపు)లో అంచనా విలువ మొత్తం: రూ.172.80 లక్షలకు టెండర్ ఆహ్వానించడమైనది. టెండర్ తేది: 13.05.2025 మ.3.00 గం.ల నుండి 20.05.2025 మ.3.00 గం.ల వరకు లభించును. **గమనిక:** మిగతా వివరాలకు ఇ-ప్రొక్యూర్మెంట్ వెబ్‌సైట్ www.tender.telangana.gov.inలో చూడగలరు.
సం/- (ఎస్. శ్రీనివాస రెడ్డి), సూపరింటెండింగ్ ఇంజనీరు, ఇరిగేషన్ సర్కిల్, కొత్తగూడెం
DIPR.No.1741-PP/CL/Advt/1/2025-26, తేది: 13.05.2025

IHMH Institute of Hotel Management Hyderabad
पर्यटन मंत्रालय MINISTRY OF TOURISM
NCHMCT
**Institute of Hotel Management Catering Technology & Applied Nutrition**
F - Row, D.D. Colony, Vidyanagar, Hyderabad - 500 007 (Telangana).
Tel: 040-27427569, Mob: 8374787988, Email id: ihmhyd.principal@gmail.com and website www.ihmhyd.org.
**On behalf of National Council for Hotel Management and Catering Technology, Noida, IHM**
Hyderabad calls for application, from the eligible candidates to get admission in to 1st year of 3-Years B.Sc.-HHA (Hospitality & Hotel Administration) program with the following eligibility criteria against the residual vacancies at IHM-Hyderabad which is affiliated to NCHMCT:
1. Candidate must have passed 12th Examination from a recognized board, in any stream (Science/Arts/Commerce/ Vocational).
2. English should be one of the subjects in 12th level and student should have passed in the subject (English).
3. There is No Age bar
4. The program recognized by **Jawaharlal Nehru University** which awards the final degree.
5. Reservation as per government rules
Interested candidate must apply to the Institute by attaching self-attested copies of testimonials **at the earliest** in person. Applications may also be sent by post or vide email at ihmhyd.principal@gmail.com. The admission form and other details are available on the website www.ihmhyd.org
Admission help Line Numbers: **+91-8374787988**
Name of contact person **Mrs. Aruna / Mr. Prem Sagar** Mobile number of contact person **+91-9059440793**
Admission will be offered on the basis of a written test to be conducted by NCHMCT for residual vacancies for which the dates will be intimated to the eligible applicants. Candidates may follow institute website for information on the written test schedule.
**Principal/Secretary**

వార్త

ఔన్నత్యం గల వ్యక్తి ఎన్ని సంవత్సరాలు జీవించవచ్చుననే దాని కంటే ఎంతటి ఉన్నత విలువలు పాటిస్తున్నామనే విషయానికే ప్రాధాన్యతిస్తాడు.

-సెనెకా

# రుతుపవన సంకేతం

అటు వడదెబ్బలు, ఇటు వడగళ్లు రైతును కుదేలు చేసిన సంఘటనలు మన కళ్లెదుటే తారసపడ్డాయి. దాదాపు నెల రోజులకుపైగా అకాల వర్షాలకు రైతు లబోదిబోమన్నాడు. వడదెబ్బకుజనం నీరసపడ్డారు. ఆగని వర్షాలు ధాన్యాన్ని అమ్ముకోనీయలేదు. కొనుగోలు కేంద్రాలకు చేరిన ధాన్యం తీరా ధర రాకుండానే వర్షార్పణమయ్యాయి. ఈ రెండు ఉదంతాలు సకల జనాన్నీ నిండా ముంచాయనే చెప్పాలి. నిన్నటికి నిన్న తెలంగాణలో వడదెబ్బకు ముగ్గురు నేలకొరిగారు. మరో చోట్ల వడ్ల కొనుగోలు కేంద్రంలో పడిగాపులు పడిన ఓ రైతు ఎండ తీక్షణతో తన ధాన్యం రాశులమీదనే ప్రాణం వదిలాడు. పెద్దవంగర మండలం రామోజీ తండాకు చెందిన గుగులోతు క్షిషన్ (60) యాసంగి ధాన్యాన్ని పోచంపల్లి కొనుగోలు కేంద్రానికి తెచ్చాడు. తేమ ఎక్కువ ఉందని నిరాకరించగా ఆరుదలకు ఏర్పాట్లు చేశారు.ప్యాడీ క్లీనర్ సహాయంతో వడ్లు తూర్పారబడుతుండగా శోషతో కిందపడి చనిపోయాడు. ఇలాంటి సందర్భాలలో విపక్షాలు ప్రభుత్వంపై విరుచుకుపడడం సర్వసాధారణం. పెట్టుబడి సాయాన్ని అరకొరగా అందించి, రుణమాఫీకి షరతులు పెట్టి, తీరా పంట ఉత్పత్తుల కొనుగోలులో కూడా ఉదారత కనిపించకపోవడంతో రైతులు సరైన ఉపశమనం దొరకని పరిస్థితుల్లో ఆత్మహత్యలకు దిగుతున్నారన్న విషయం వాస్తవమే. ఎక్కడ ఉపశమనం దొరికినా రైతు సరిపెట్టు కుంటాడు. కానీ ప్రకృతి సహకరించక ప్రభుత్వాల సహా యమూ అందకపోతే చింతాకాంత్రుడౌతాడన్నది విదితమే. వడగళ్లు, వడదెబ్బలతో కుదేలవుతున్న జనానికి రానున్న కాలం మంచి చేయబోతోందని ఆనందపడుతున్నారు. రేపటి కాలం గురించి ఆశగా ఎదురుచూస్తున్నారు. ఎండా కాలంలోనే వర్షాకాలపు ఛాయలు విస్తృతంగా కనిపస్తున్నాయి. వేసవి వెళ్లలేదు కానీ సోమవారం రాత్రి కురిసిన కుంభవృష్టితో హైదరాబాద్ నగరం తల్లడిల్లిపోయింది. నైరుతి రుతుపవనాల రాకకివి సంకేతం. తెలుగు రాష్ట్రాల్లో వాతావరణ సూచికలు రైతాంగానికి, సాధారణ జనానికి ఎప్పటికప్పుడు అందుతూనే ఉన్నాయి. కొంతలో కొంత అప్రమత్తంగా ఉన్నా రైతాంగానికి ఏమాత్రం కలిసిరావడం లేదు. సాధారణ జనమైతే ఊపిరిపీల్చుకుంటున్నారు. ఇక రైతుల ఆశలన్నీ నైరుతి రుతుపవనాల రాకపైనే. దీని విషయంలో వాతావరణ శాఖ తాజా సమాచారాన్ని అందిస్తోంది. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నందున మంగళవారం సాయంత్రానికి అండమాన్ నికోబార్ దీవుల్లోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశిస్తాయి. దక్షిణ బంగాళాఖాతంలోకి రుతుపవన ప్రవేశం ఉంటుంది. రుతుపవనాలు కేరళను యేటా జూన్ నెలలో తాకుతాయి. ఈసారి కాస్త ముందుగా అంటే మే 27 నాటికే తాకుతాయని అంచనా.ప్రస్తుత రుతుపవనాలు అండమాన్, బంగాళాఖాతంలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముంది. తెలంగాణలో వాతావరణం రోజుకొకలాఉంది.ఎప్పుడు వానలు పడతాయో ఎప్పుడు ఉష్ణోగ్రత పెరుగుతుందో అనిర్దిష్టం. సోమవారం కొన్ని ప్రాంతాల్లో 42డిగ్రీల ఉష్ణోగ్రత ఉంది. కొన్ని చోట్ల భారీ వర్షాలు పడ్డాయి. అనిశ్చిత వాతావరణం. రుతుపవన సంకేతాల వలన రేపటి వ్యవసాయానికి సురక్షిత బాటలు వేసుకునేందుకు వ్యవసాయ దారులకు అవకాశముంటుంది. జూన్ 20న ఏరువాక పున్నమి. ఆ రోజు కన్నా ముందుగానే రైతు తన వ్యవసాయ క్షేత్రాన్ని సాగుకు సిద్ధం చేసుకోవాల్సి ఉంటుంది. నైరుతి రుతుపవనాలు తెలుగు రాష్ట్రాల్లో ప్రవేశించిన నాటి నుంచి ఏరువాక వరకు పంట పొలాల్లో సందడి నెలకొంటుంది. రైతు తన క్షేత్రాన్ని సిద్ధం చేసుకుంటాడు. ప్రభుత్వాలు కూడా వర్షాకాల ప్రవేశానికిముందే వ్యవసాయ ప్రణాళికలను సిద్ధంచేసి రైతుకు విత్తనాలు ఎరువులు, రద్దు చేసే పనిలో పడతాయి. రైతులకు ఎక్కడా విత్తనాల కొరత లేకుండా ముందస్తుగానే కార్యాచరణకు దిగాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సిబ్బందికి ఆదేశాలిచ్చారు. ఖరీఫ్ కోసం 3.31లక్షల మెట్రిక్ టన్నుల ఎరువును,మరో ఐదు లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను అందుబాటులో ఉంచారు. ఒకటి, రెండుపంటలు తప్పితే మిగిలిన అన్నిరకాల పంట ఉత్పత్తుల కొనుగోళ్ల బాధ్యత రాష్ట్రప్రభుత్వాలపైనే పెట్టడం వలనతమపై భారీ ఒత్తిడి ఉందని దీనివల్లనే కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయని ఆయన అంగీకరించారు. రానున్న వర్షాకాలంలో అత్యధిక వర్షాలు పడతాయని ఇంతక్రితమే భారత వాతావరణ సంస్థ వెల్లడించింది. గత యేడాది కూడా ఇదే పరిస్థితి. అందుచే పంటల ఉత్పత్తుల విషయంలో తెలుగు రాష్ట్రాలు ఎటువంటి ఇబ్బందులూ పడలేదు. రబీలో మంచి దిగుబడులు సాధించాయి. అయితే చివరి రోజుల్లో అకాల వర్షాలే అన్నదాతల్ని ఇబ్బంది పెట్టాయి. తెలంగాణలో 79.88 లక్షల ఎకరాల్లో పంటలు సాగైతే,రికార్డుస్థాయిలో 59.78 లక్షల ఎకరాలలో ధాన్యం పండింది. కాగా ఈసారి ఆరబోత జరిగితేనే కానీ తేమ పోయే పరిస్థితి లేనందున టార్పాలిన్‌లు, పట్టాలవంటి సౌకర్యాలు లేక రైతులు యాతన పడ్డారు. ఇదే పరిస్థితి ఆంధ్రాలో ఎదు రైనా ముందు జాగ్రత్త చర్యగా అన్నీ సమకూర్చుకోగలిగినందున కొంత గట్టెక్కినట్లే. ఏదిఏమైనా ఈసారి ఖరీఫ్‌సాగుపై రైతులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అన్నదాత ఆశలకు, అవసరాలకు అనుగుణంగా పాలకులు రుణాలు,ఎరువులు తదితరవన్నీ సకాలంలో అందించగలరని ఆశిద్దాం.

గొప్ప త్యాగాలు చేయగలిగినప్పుడు గొప్ప పనులు చేయగలం.



స్వామి వివేకానంద

క్రమశిక్షణ నుంచే జీవితం తన విలువను పొందుతుంది. కాబట్టి జీవితపు క్రమశిక్షణ అన్నది జీవితం కంటే చాలా అమూల్యమైనది.



తిరువళ్లువర్

# 'సిందూర్' ఉపశమనమా? శాశ్వత పరిష్కారమా?

**భారత్‌పాక్‌ల మధ్య సాగుతున్న భీకర పోరాటాన్ని ఇప్పటి వరకు భారత్ యుద్ధంగా ప్రకటించలేదు. కేవలంఉగ్రవాదుల ఏరివేతకు సంబంధించిన 'ఆపరేషన్ సింధూర్'లోని వివిధ దశలుగానే పేర్కొనడం గమనార్హం. పూర్తిస్థాయి యుద్ధం గనుక సంభవిస్తే భారత్ వద్దనున్న అధునాతన ఆయుధాలతో పాక్ కొద్దిరోజుల్లోనే భారత్‌చేతిలో ఓటమిచెందకతప్పదు. ఒక చిన్న దేశమైన ఉక్రెయిన్ బలమైన ఆయుధ సామర్థ్యంగల రష్యాతో సంవత్సరాల తరబడి పోరాడడం లేదా?అనే మీమాంస కొందరిలో ఉంది.పాక్ పరిస్థితివేరు, ఉక్రెయిన్ పరిస్థితి వేరు.ఉక్రె యిన్‌కు అమెరికా,నాటోలుసహకరించడం వలనే ఇంతకాలం యుద్ధం చేయగలిగింది.కాని పాక్‌కు సహాయం చేయడం బూడిదలో పోసిన పన్నీరుగానే ప్రపంచ దేశాలు భావిస్తు న్నాయి. భారత దేశానికి అనేక సందర్భాల్లో పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను స్వాధీనం చేసుకునే అవకాశాలొచ్చినా ఆ అవకాశాలన్నింటినీ జారవిడుచుకుని చారిత్రక తప్పిదం చేసిందని విశ్లేషకుల అభిప్రాయం.**



సుంకవల్లి సత్తిరాజు

ఇటీవల భారత్ పాక్‌ల మధ్య జరుగుతున్న భీకర పోరాటానికి స్వస్తి చెబుతున్నట్టుగా, ట్రంప్ మధ్య వర్తిత్వంతో కాల్పుల విరమణ జరిగినట్టుగా వెలువడుతున్న వార్తలు గందరగోళానికి దారితీసాయి. అయితే పి.ఓ.కె ను భారత్‌కు పాక్ అప్పగించడమే సమస్యకు శాశ్వత పరిష్కారమని కాశ్మీర్ పై ఇతర దేశాల జోక్యం అంగీకరించబోమని భారత ప్రభుత్వం తాజాగా ప్రకటించింది. అయితే పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను దక్కించుకునే సువర్ణావకాశాన్ని భారత ప్రభుత్వం చేజేతులా జారవిడిచిందనే విమర్శలు వస్తున్న నేపథ్యంలో మోడీ జాతి ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. భారత దేశ ఆయుధ, ఆర్మీ శక్తిని పాక్‌కు తెలియచెప్పామని, పాకిస్థాన్‌లోని ఉగ్రవాదులను తుదముట్టించామని, భారత్ త్రివిధ దళాల దాడులను పాక్ తట్టుకోలేక కాళ్ల బేరానికొచ్చిందని, ప్రధాని నరేంద్ర మోడీ తన ప్రసంగంలో పేర్కొన్నారు. అయితే ఇదే సందర్భంలో ఆపరేషన్ సింధూర్ పేరిట భారత్ కొనసాగిస్తున్న యుద్ధాన్ని నిలుపుదల చేసానని, తాను జోక్యం చేసుకోకపోతే ఇరు దేశాల మధ్య అణు యుద్ధం సంభవించి, లక్షలాది మంది మరణించి ఉండేవారని ట్రంప్ తాజాగా చేసిన వ్యాఖ్యలు భారతదేశ పౌరుల్లో తీవ్ర కలకలం రేపుతున్నాయి. అమెరికా అధ్యక్షుని వ్యాఖ్యలను భారత్ నిర్ద్వంద్వంగా ఖండించింది. యుద్ధం ఆపకపోతే ఇరు దేశాలతో వాణిజ్య సంబంధాలను నిలుపుదల చేస్తానని తాను హెచ్చరించబట్టే భారత్ పాక్‌లు సంధి కుదుర్చుకున్నాయని ట్రంప్ చేసిన ప్రకటనలో వాస్తవముందా? అదే నిజమైతే భారత్ అమెరికాకు తలొగ్గినట్టేనని దేశ ప్రజలు భావిస్తారు. ఇప్పటికే సాంఘిక మాధ్యమాల్లో ప్రధానిపైన,అత్యున్నత స్థాయి అధికారుల పైన జరుగుతున్న ట్రోలింగ్‌ను తిప్పికొడుతూ, కేంద్ర ప్రభుత్వం పాక్‌కు గుణపాఠం చెప్పగలదా? ట్రంప్ తాను చేసిన వ్యాఖ్యలను ఉపసంహారించుకోమని భారత్ కోరగలదా? పాక్ డి.జి.ఎం.ఓ కాళ్ళబేరానికి రావడంతోనే కాల్పుల విరమణకు అంగీకరించామని భారత్ చెబుతున్నది. అయితే అమెరికా పెత్తందారీ మధ్యవర్తిత్వాన్ని ఖండించడంలో చేసిన ప్రకటనలో అంతగా తీవ్రత కనిపించడం లేదు. ఈ కారణంగానే మోడీ ప్రభుత్వంపై తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 1971వ సంవత్సరంలో ఇందిరాగాంధీ చేసిన సాహసంతో ప్రస్తుత ప్రభుత్వ చర్యను పోల్చి చూస్తూ మోడీని విమర్శిస్తున్న వారి సంఖ్య పెరుగుతున్నది. అయితే మోడీ దేశ భక్తిని శంఖించడం తగదు. ఏఏ కారణాలు కాల్పుల విరమణలో ప్రధాన భూమిక పోషించాయో మనకు తెలియదు. ఆపరేషన్ సింధూర్‌కు కేవలం తాత్కాలిక విరామమిచ్చామని, పాక్ తోక జాడిస్తే తగిన బుద్ధి చెబుతామని మోడీ దేశ ప్రజలకు విస్పష్టంగా చెప్పడం జరిగింది. భారత్‌కు సవాల్ విసిరిన ఉగ్రమూకలను తుదముట్టించడానికి కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ పేరుతో పాక్‌లోని పలు ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేసింది. అయితే పాక్ ఆటలు భారత్ ముందు సాగలేదు. కేవలం రెండు మూడు రోజుల్లోనే పాక్ చేతులెత్తేసి శరణు వేడుకునే పరిస్థితి దాపురించింది. కేవలం టర్కీ తప్ప ఏదేశమూ పాక్‌కు సహాయం చేయలేదు. పాక్‌లో ఆర్థిక కారిడార్ నిర్మించుకుంటున్న చైనా కూడా పాక్ వెంటరాలేదు. బలూచిస్తాన్ పోరాట యోధులు తమ ప్రాంతాన్ని స్వతంత్ర దేశంగా ప్రకటించుకున్నారు. తమకు ఎవరూ సహకరించడం లేదని, చివరికి ఇస్లాం దేశాలు కూడా మొహం చాటేసాయని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కన్నీటి పర్యంతమై పలాయనం చిత్త గించారు. పాక్ ఆర్మీలో లుకలుకలుప్రారంభమయ్యాయి. పాక్‌తో పూర్తిస్థాయి యుద్ధానికి భారత్ సంసిద్ధమౌతుండగా ఇంతలోనే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తన మధ్యవర్తిత్వంతో భారత్, పాక్‌లు తక్షణ కాల్పుల విరమణకు అంగీకరించినట్టు ట్వీట్



చేసి పాక్‌పై ఆగ్రహజ్వాలలతో రగిలిపోతున్న భారత దేశ పౌరులపై నీళ్ళుచల్లారు. ఎరుపెక్కిన కళ్ళతో, అపారమైన దేశ భక్తితో అలుపెరుగక పోరాడుతున్న త్రివిధ దళాల్లో ఒక్కసారిగా నిశ్శబ్దం ఆవహించింది. పాక్ పతనంచూడాలనే ఆవేశంతో దేశ ప్రజలంతా ఉత్కంఠతో ఎదురుచూస్తున్న తరుణంలో 'సీజ్ ఫైర్' వార్త కారణంగా ఒక్కసారిగా దేశంలో స్తబ్దత ఆవహించింది. విజయానికి అతి సమీపంలో ఉన్న సమయంలో భీకరంగా సాగుతున్న పోరుకు బ్రేకులు పడ్డాయి. అమెరికా మధ్యవర్తిత్వానికి కారణాలేమిటి? పాక్ పై యుద్ధం నిలుపుదల చేయడానికి ఇరుదేశాలకు అమెరికా ఎలాంటి సూచనలు చేసింది?ఇందుకు భారత దేశం ఎందుకు ఒప్పుకుంది? ఈ ఒప్పందానికి భారత్ విధించిన షరతులేమిటి? భారత్ పాక్‌యుద్ధం రెండు దేశాలకు సంబంధించిన విషయమని, జె.డి వాన్స్ చెప్పగా, అంతలోనే తాను ఇరు దేశాలకు మధ్యవర్తిత్వం వహించి కాల్పుల విరమణకు ఒప్పించానని ట్రంప్ ఎలా చెప్పగలరు? చైనా, సౌదీ అరేబియా, జి 7దేశాలు భారత్ పాక్ మధ్య సంధి కుదర్చడంలో ఎలాంటి పాత్ర వహించాయి? భారత్ విజయం సాధిస్తే పాక్‌లో తాను కొనసాగిస్తున్న నిర్మాణాలకు, ఆర్థిక కారిడార్‌కు భంగమని చైనా భావించిందా? ఏది ఏమైనప్పటికీ పాక్ విషయంలో భారత్ అందివచ్చిన అవకాశం చేజార్చుకోవడం వెనుక కారణ మేమిటి? ఇది మరో చారిత్రక తప్పిదమా? లేదా యుద్ధాల వలన భారత్ ఆర్థిక వ్యవస్థను ఉన్నత స్థానానికి తీసుకుపోలేమన్న కారణమా? అల్లకల్లోలంగా మారిన పాకిస్థాన్ గత్యంతరం లేని పరిస్థితుల్లో ప్రస్తుతం కాల్పుల విరమణకు అంగీకరించినా, కుక్కతోక వంకర అన్నట్టుగా భారత్‌పై దాడులు చేయదని గ్యారంటీ లేదు. పాక్ ప్రభుత్వంతో పాటు మిలటరీ కూడా ఉగ్రవాదుల కనుసన్నల్లోనే మెలగక తప్పదు. మత చాంధసవాదులైన ఉగ్రవాదులతో నిండిన పాక్‌లో ఉగ్రవాదులదే అంతిమ నిర్ణయం. అక్కడి ప్రభుత్వం కేవలం ఉత్సవ విగ్రహమే. భవిష్యత్తులో భారత్‌లో ఏ చిన్న ఉగ్రదాడి జరిగినా, దానిని యుద్ధ చర్యగానే భావిస్తామని భారత్ ఇప్పటికే ప్రకటించింది. ఉగ్రవాదులు పాక్ మాట వినరు. ఉగ్రవాదులతో పాక్ ఆర్మీ తన సాన్నిహిత్యాన్ని వదులుకోదు. ఉగ్రవాదులకు భారత దేశాన్ని నాశనం చేయడమే ఏకైక లక్ష్యం. కాబట్టి ఎన్ని ఒప్పందాలు కుదిరినా ఉగ్రవాదుల ధోరణిమారదు. భారత్‌ను ప్రశాంతంగా ఉండనీయరు.కాబట్టి భారత్ ఈసారి ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచిచూడాలి. ఆర్థికంగాను, రక్షణపరంగాను అత్యంత దయనీయమైన స్థితిలో ఉన్న పాక్‌ను లొంగ దీసుకుని, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను విలీనం చేసుకునే మరో అవకాశాన్ని కాల్పుల విరమణ ద్వారాభారత్ జారవిడుచుకున్నట్టుగా చాలామంది భావించారు. భారత్ పాక్‌ల మధ్య భీకర దాడులు కొనసాగుతున్న సమయంలో భారత్ అభ్యంతరం చెప్పినా పాక్‌కు ఐ.ఎం.ఎఫ్ 2.3 బిలియన్ డాలర్ల రుణం మంజూరు చేయడం వెనుక ఎవరి అదృశ్య హస్తముంది? ఏఏ దేశాలు పాక్‌కు ఆర్థిక సాయం చేయడానికి ఐఎఫ్ఎంను ఒప్పించాయి?ఐ. ఎమ్.ఎఫ్ రుణం వెనుక కాల్పుల విరమణ అంశం ముడిపడి ఉందా? అనే విషయం తేలాలి. భారత్‌పాక్‌ల మధ్య సాగుతున్న భీకర పోరాటాన్ని ఇప్పటి వరకు భారత్ యుద్ధంగా ప్రకటించలేదు. కేవలంఉగ్రవాదుల ఏరివేతకు సంబంధించిన 'ఆపరేషన్ సింధూర్' లోని వివిధ దశలుగానే పేర్కొనడం గమనార్హం. పూర్తి స్థాయి యుద్ధం గనుక సంభవిస్తే భారత్ వద్దనున్న అధునాతన ఆయుధాలతో పాక్ కొద్దిరోజుల్లోనే భారత్‌చేతిలో ఓటమిచెందకతప్పదు. ఒక చిన్న దేశమైన ఉక్రెయిన్ బలమైన ఆయుధ సామర్థ్యం గల రష్యాతో సంవత్సరాల తరబడి పోరాడడం లేదా? అనే మీమాంస కొందరిలో ఉంది. పాక్ పరిస్థితి వేరు, ఉక్రెయిన్ పరిస్థితి వేరు. ఉక్రెయిన్‌కు అమెరికా,నాటోలుసహకరించడం వలనే ఇంతకాలం యుద్ధం చేయగలిగింది.కాని పాక్‌కు సహాయం చేయడం బూడిదలో పోసిన పన్నీరుగానే ప్రపంచ దేశాలు భావిస్తున్నాయి. భారత దేశానికి అనేక సందర్భాల్లో పాక్‌ఆక్రమిత కాశ్మీర్‌ను స్వాధీనం చేసుకునే అవకా శాలొచ్చినా ఆ అవకాశాలన్నింటినీ జారవిడుచుకుని చారిత్రక తప్పిదం చేసిందని విశ్లేషకుల అభిప్రాయం. ఏది ఏమైనప్పటికీ తాజాగా భారత్ తనకు అందివచ్చిన అవకాశాన్ని వినియోగించుకోలేక అమెరికా ట్రాప్‌లో ఇరుక్కుపోయి, అప్రతిష్ఠపాలైనట్టు ఎంతోమంది విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఉగ్రవాదులు భారత్‌వైపు కన్నెత్తి చూడకుండా భారత ప్రభుత్వం పాక్‌పై కఠిన నిబంధనలు విధిస్తే సమంజసంగా ఉండేది. అప్పుడే ఆపరేషన్ సింధూర్‌కు సార్థకత చేకూరేది. ●

# వ్యవసాయ భవిష్యత్తుకు డిజిటల్ మార్గదర్శనం

డి. అశోక్

భారతదేశం వ్యవసాయ ప్రాధాన్యత గల దేశం. దేశ జనాభాలో సగానికి పైగా ప్రజలు ఇప్పటికీ వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. అయితే ప్రపంచం డిజిటల్ యుగంలోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో,వ్యవసాయ రంగం కూడా సాంకేతిక పరిజ్ఞానం వైపు దూసుకెళ్తోంది. ఈ పరిణామంలో డిజిటల్ వ్యవసాయం కీలక పాత్రపోషిస్తోంది. డిజిటల్ వ్యవసాయం అనేది డేటా, సమాచారం, సాంకేతిక పరిజ్ఞానాల ఆధారంగా వ్యవసాయ చర్యలను ప్రణాళిక చేయడం, అమలు చేయడం, విశ్లేషించడం. ఇందులో కృత్రిమ మేధస్సు, మెషిన్ లెర్నింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, రిమోట్ సెన్సింగ్, జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్‌సిస్టమ్, డ్రోన్లు, మొబైల్ అప్లికేషన్లు వంటి ఆధునిక సాంకేతికతలను వినియోగిస్తారు. ఈ విధానం ద్వారా రైతులు తమ పొలాలకు సంబంధించిన రియల్ టైం సమాచారం తెలుసుకోవచ్చు.విత్తనాల ఎంపిక, సాగు విధానం, నీటిపారుదల, క్రిమిసంహారకాలు, మార్కెట్ ధరలు వంటి విషయాల్లో సమగ్ర సమాచారం ఆధారంగా నిర్ణయాలు తీసుకోవచ్చు. డిజిటల్ వ్యవసాయ ప్రయోజనాలు ఎన్నో గమనించవచ్చు. సరైన సమాచారం ఆధారంగా సాగు చేస్తే పంట దిగుబడి మెరుగవుతుంది. రైతుల ఆదాయం పెరుగుతుంది. మార్కెట్ సమాచారం ఆధారంగా సరైన సమయంలో పంటలుఅమ్మితే మంచి ధర లభిస్తుంది. నీరు, ఎరువులు, ఔషధాల వాడకాన్ని కచ్చితంగా నియంత్రించవచ్చు. ఇన్పుట్‌లను అర్థవంతంగా వినియోగించడంతో పర్యావరణంపై ప్రభావం తగ్గుతుంది. అధిక దిగుబడితో ప్రజలకు సమృద్ధిగా ఆహారం లభించే అవకాశముంటుంది.



పంటల పెరుగుదల, తెగుళ్లు, వాతావరణం వంటి అంశాలను విశ్లేషించి నిర్ణయాలు తీసుకునేలా చేస్తాయి. పొలాల్లోని తేమ స్థాయి, ఉష్ణోగ్రత, గాలి తేమ వంటి సమాచారం ఇవ్వడంలో సహాయపడతాయి. పొలాలపై అవలోకనం చేయడం, ఔషధాలు పిచికారీ చేయడం వంటి పనుల్లో ఉపయోగపడతాయి. భూభాగాన్ని విశ్లేషించేందుకు, ఏ భూమిలో ఏపంట మంచిదో నిర్ణయించేందుకు ఉపయోగపడతాయి.డిజిటల్ వ్యవసాయంలో సవాళ్లు కూడా లేకపోలేదు. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్, ఎలక్ట్రిసిటీ మౌలిక వసతుల కొరత కనిపిస్తుంటుంది. రైతుల్లో సాంకేతిక అవగాహన లేకపోవచ్చు. డేటా ప్రైవసీ, భద్రతపై చట్టాలు స్పష్టంగా లేకపోవచ్చు. చిన్న రైతులకు సాంకేతిక పరికరాల ధరలు అధికంగా ఉండడం కూడా ఆటంకమే. డిజిటల్ వ్యవసాయం భారతీయ వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు దారితీస్తోంది. ఇది కేవలం ఉత్పాదకతే కాదు, రైతుల జీవన ప్రమాణాలను మెరుగుపరచే శక్తిని కూడా కలిగిఉంది. ఈ రంగం చిట్టచివర కొలమానం కాకుండా, వ్యవసాయ ఆర్థికతకు మార్గదర్శిగా మారుతోంది. 'ఇండస్ట్రీ 4.0' వలె 'డిజిటల్ వ్యవసాయం' వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలుకుతోందని సంస్థ విశ్వాసం వ్యక్తం చేసింది. భారతదేశం డిజిటల్ వ్యవసాయం దిశగా ముందుకు సాగుతోంది.ఇది ఇప్పటికీ ప్రారంభ దశలోఉన్నా,అభివృద్ధి తేవడానికి ప్రభుత్వం, పరిశోధనా సంస్థలు, స్టార్టప్‌లు,ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్ల భాగస్వామ్యం చాలా అవసరం. రైతులను డిజిటల్ టెక్నాలజీతో చేతనంగా చేయడం ద్వారా, దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగంలో స్థిరమైన అభివృద్ధిని సాధించవచ్చు. ●

# ప్రజావాక్కు



## పాక్‌కు మరింత బుద్ధి చెప్పాలి

పెద్దన్న అని పిలుచుకునే అమెరికా జోక్యంతో ఇండో - పాక్‌ల మధ్య కాల్పుల విరమణ జరిగిన కొద్ది గంటల్లోనే పాక్‌మరల కాల్పులకు తెగబడింది. కొన్నిప్రశ్నలకు సరైన సమాధానంకావాలి.ఉగ్రవాదులందరిని తుదముట్టించడం పూర్తయిందా? పాక్ ఆక్రమించిన కాశ్మీర్‌లోని భూభాగం భారత్ వశంలోకి ఇంకాఎప్పుడు వస్తుంది? పాక్ లో తలదాచుకుంటున్న ఉగ్రవాదులైన మసూద్ అజర్, హాఫీజ్ సయిద్‌ను భారత్‌కు అప్పంగించడానికి పాక్ ఒప్పుకున్నదా? విరమణ ఒప్పందం కుదిరిందన్నప్పుడు మరల పాక్ కాల్పులుజరిపితే ఎందుకు మరింత గట్టిగా ప్రతిస్పందించలేదు? సింధునది జలాలను పాక్‌లో ప్రవహింపచేస్తారా? కాల్పులవిరమణ ఒడంబడికకు కాలపరిమితి ఉంటుందా? భారత్‌లో ఉగ్రవాదుల దాడి ఇకముందు ఉండదా? సిందూర్ అనే నామధేయానికి పూర్తి న్యాయం జరిగినట్టేనా? పాకిస్థాన్‌ను నమ్మి అనేక సార్లు భారత్ భంగపడిన మాట వాస్తవమనే విషయం అందరికి తెలిసినదే. ఇప్పుడు చెప్పిన బుద్ధి సరిపోలేదు.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## ప్రమోషన్లలో రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలి

దృష్టి లోపంతో ఉన్న ఉద్యోగవికలాంగుల సమస్యలను వికలాంగుల సంక్షేమశాఖ తెలంగాణ రాష్ట్రప్రభుత్వానికి తెలియజేయాలి.అంధ లెక్చరర్స్ మరియు టీచర్స్‌కు దృష్టి లోపం వలన విద్యార్థుల సహకారం చేత బోర్డుపై రాయడం చదవడం జరుగుతుంది. వీరికి రిడర్స్ అలవెన్స్ పెంచాలి. నాన్ డ్యూటీలు వీరికి మినహాయింపు ఇవ్వాలి. గురుకులాలలో టీచింగ్ డైరీ రాయడం మినహాయించాలి. ప్రయాణ సౌకర్యానికి రాయితీ కల్పించాలి. ప్రమోషన్లలో రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలి.

-రాపాక రవీందర్, జనగాం

## అవగాహన సదస్సులు నిర్వహించాలి

తెలంగాణలో ధరణి రద్దు చేసి భూభారతి యాప్‌లో భూసమస్యలేకుండా చేసుకోటానికి ప్రజలలోరైతులకు అవగాహనా సదస్సు లునిర్వహించాలి. రైతే రాజు కానీ రాయితీతో రైతు కూలీలకు తండ్రి తదనంతరం భూమిని వారస్వతంగా స్లాట్ బుకింగ్ లేకుండా తక్షణమే కుమారుని పేరున భూమిని పట్టా చేసియివ్వాలి.

-ఎస్. లక్ష్మీనారాయణ, భూపాలపల్లి

## స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలి

వాహనాల వేగాన్ని నియంత్రించుటకు ప్రధాన రోడ్ల పైన వేసిన స్పీడ్ బ్రేకర్లు రోడ్డు నియమ నిబంధన ప్రకారం ఏర్పాటు చేసినారు. కానీ ఇతర రహదారులు, కాలనీ, గల్లి రోడ్లపై ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లు వాహనదారులకు చాలా ఇబ్బందికరంగా ఉన్నవి ఈ స్పీడ్ బ్రేకర్లు చిన్నపాటి ఆనకట్టవలె ఎత్తుగా ఉండడం వలన ఎటువంటి వాహనదారులకైనా నడుపుటకు చాలా ఇబ్బంది పడవలసివస్తున్నది.ఈ స్పీడ్‌బ్రేకర్ల దగ్గర రోడ్లపై నీరు సక్రమంగా వెళ్లకుండా నిల్వ ఉండడం వలన రోడ్లు పాడైపోతున్నవి. ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురి అవుతున్నారు అన్ని రకములైన వాహనాలు ఈ స్పీడ్ బ్రేకర్ వలన పాడైపోతున్నవి. కావున వెంటనే రోడ్డు నియమ నిబంధనలు అనుసరించి తగు విధంగా స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలి.

- దండంరాజు రాంచందర్ రావు, పాత బోయినపల్లి

## కొత్త ఆయుధాల సేకరణ

ప్రపంచం యుద్ధాలు జరిగాయి. ప్రాణ నష్టం చాలా జరిగినా తేలిన ఒక విషయం ఏమిటంటే జర్మనీ యుద్ధ సమయంలో మరీ కొత్త కొత్త ఆయుధాలు టార్పేడోస్ అనేక కొత్త టెక్నాలజీ డెవలప్ చేసి యుద్ధం పేరిట టెస్టులు చేసింది. అలాగే ఆపరేషన్ సింధూర్‌లో పాకిస్థాన్ పై వాడిన డిఫెన్స్ సిస్టంలో అన్ని అంటే ఆకాష్, బ్రహ్మోస్, ఇతర బ్లాస్టిక్ మీసాయిల్స్, పాక్‌కు సప్లై చేసిన న్యూటెక్ అని నమ్మించి మార్కెట్ పెంచుకోవడానికి ఇచ్చిన చైనా,అమెరికా, తుర్కివాటిని తుక్కు కింద బ్లాస్ట్ చెయ్యడమే కాక ప్రపంచానికి ఎందుకు పనికిరావు అని నిరూపించింది.మనకు ఇటు మన వాటిని టెస్ట్ చేసుకునేందుకు అటు మన పవర్ నిరూపించింది. మన ధర్మం మనల్ని కాపాడుతుంది.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

## వైద్యులకు సదుపాయాలు కల్పించాలి

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు పదవీవిరమణ తర్వాత సిజిహెచ్‌ఎస్ పథకంఆరోగ్య సేవలకుఉంది. ఈపథకంతో ఉన్న ప్రస్తుత కేంద్రాలకు అద్దె భవనాలు ఎక్కువ. రాష్ట్ర ప్రభుత్వాలు వారి సొంత అవసరాలకు వీరుఅద్దెకు ఇవ్వలేరు. వైద్యులకు, లబ్ధిదారులకు తగినవసతి, కనీససదుపాయాలు లేవు.వైద్యుల కొరత, పరిమిత కేంద్రాలవల్ల ఎన్నో సమస్యలున్నాయి. రాష్ట్ర కేంద్రాల్లో ఉన్నత అధికార్లు ఉండడం వల్ల వైద్యాధికారుల సమస్యలు వారికి విన్నవించడం తప్ప నిర్ణయం, మార్పులు చేసే అవకాశం లేదు. ఫిర్యాదులు ఎన్నో అపరిష్కృతంగా ఉన్నాయి.

-బొల్లోజు మేఘనాధం, విశాఖపట్నం

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్


(e-mail: editpage@vaartha.com)

# కులగణన పేదలను గుర్తించేందుకేనా?



ఎనుగొండ నాగరాజ నాయుడు

ప్రజల సామాజిక ఆర్థిక స్థితిగతులు తెలిపేదే వర్గ విశ్లేషణ అని భారత రాజ్యాంగం భావించితే, కాదు కులమని సుప్రీం కోర్ట్ ఆఫ్ ఇండియా పదేపదే తెలిపింది. కుల ఆధారిత జీవనాధార అంతరాల సమాజం మనది. 1931 సెన్సస్ ప్రకారం 4147 కులాలుగా గుర్తించినారు. యంత్ర పొలజీకల్ సర్వే ప్రకారం 6325కులాలు దేశంలో ఉన్నాయి. 2011లో యూపీఏ గవర్నమెంట్-2 నిర్వహించిన సోషియో ఎకనామిక్ సర్వే ప్రకారం 4673034 కులాలు ఉపకులాలు గోత్రాలు కలిగిన వారిగా గుర్తించడం జరిగింది(దీనిని విడుదల చేయలేదు). ఈ దేశం కులాలమయం. అభివృద్ధి ఫలాలు అందరికీ అందలేదు. బీహార్‌లో జరిగిన కులగణాల వలన అక్కడ మూడింట రెండు వంతులు వెనుకబడిన వర్గాల ప్రజలు కర్ణాటకలో జరిగిన సామాజిక ఆర్థిక సర్వే ప్రకారం 50శాతం పైగా రిజర్వేషన్లు కావాలని వెనుకబడిన వర్గాలు కోరుకుంటున్నారు. కులగణన జాతీయ సమస్యగా మారింది. కులగణన కోరిన రాహుల్ గాంధీని అర్బన్ నక్సలైట్‌గా పేర్కొన్న వాళ్ల ఇప్పుడు అదే కులగణన కోరుకుంటున్నారు. వీళ్ళు రూరల్ నక్సలైట్లు? వీరి ప్రకారంనిన్నటి వరకు దేశంలో నాలుగే నాలుగు కులాలు ఉండేవి అవి ( పేదలు ,యువత, స్త్రీలు, రైతులు). ఇప్పుడు వీళ్ల దేశంలో ఉన్న అన్నికులాలను వారి సామాజిక ఆర్థిక రాజకీయ స్థితిగతులను గురించి లెక్కించుతారా? లేదా దేశంలోని వివిధ కులాల శాతం మాత్రమేనా? అప్పుడు కులగణన రాజకీయ లబ్ధి కోసమే అవుతుంది. ఓబీసీలకు రాజ్యాంగం తొలి ప్రతిలో రిజర్వేషన్ లేదు. తమిళనాడులో నిరసనలను చెలరేగాక సుప్రీంకోర్టు జోక్యంతో రాజ్యాంగాన్ని తొలి సవరణకు ఆర్టికల్ 15(4) చేర్చి రాష్ట్రాల స్థాయిలో విద్యా ఉద్యోగాలు రిజర్వేషన్ కల్పించారు. అయితే కేంద్ర ప్రభుత్వ స్థాయిలో ఈ సౌకర్యం కల్పించలేదు. ఓబీసీలు సామాజిక విద్య ఆర్థిక రంగాల్లో ఎదుర్కొంటున్న వివక్ష వెనుకబాటుతనం పేదరికలను తొలగించడానికి అవసరమైన సూచనలు ఇవ్వడానికి 1979 జనవరి 1న అప్పటిప్రధాని మొరార్జీ దేశాయి బిపి మండల్ కమిషన్ వేశారు. దేశ జనాభాలు ఓబీసీలు 54శాతం ఉన్నారని మండల కమిషన్ తేల్చింది. వారికి కేంద్ర ప్రభుత్వంలో ప్రభుత్వ రంగసంస్థల 27శాతం రిజర్వేషన్ కల్పించాలని సూచించింది. ఆ సిఫార్సులన్నీ ఒక దశాబ్దం తర్వాత 1990 ఆగస్టు 7న అప్పటి ప్రధాని వీపీ సింగ్ ఆమోదించారు. ఓబీసీలకు రిజర్వేషన్ కల్పించడం



సహించలేని ఆధిపత్య కులాలు తీవ్ర ఆగ్రహంతో రగిలిపోయాయి. ఉత్తర భారతదేశంలో నిరసనజ్వాలలు చెలరేగాయి. స్వాతంత్రం వచ్చాక గడిచిన 78 ఏళ్లలో 14 మంది ప్రధానులు మారారు గాని ఒక్కరూ కులగణాల జరపడానికి సాహసించలేదు. బ్రిటిష్ ప్రభుత్వంలో జనాభా లెక్కల కమిషనర్‌గా ఉన్న జిహెచ్ హటాన్ 1931లో మనదేశంలో కులగణనను నిర్వహించాడు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉండగా కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ 2011లో సామాజిక ఆర్థిక కులగణనను నిర్వహించింది. దానిమీద నిరసనలు చెలరేయగలడంతో ఆ నివేదికను బయటకు రాకుండా నిలిపివేశారు. మనం ఇప్పటికీ 90ఏళ్ల క్రితంకులాల గణాంకాల ఆధారంగానే దేశ జనాభాలో కులాల శాతాల గురించి మాట్లాడుతున్నాం. జనాభా లెక్కల్లో ఎస్సీ ఎస్టీలు వరకు వివరాలు సేకరిస్తుంటారు. అది కూడా 2011 తర్వాత ఆగిపోయింది. 78ఏళ్ల స్వాతంత్ర్యం కులగణన నిర్ణయాన్ని గొప్ప చర్యగా భావించడం రాజకీయంగా సబబే కావచ్చు కానీ దాని వెనుక సామాజిక ఆర్థిక రంగాల్లో వైఫల్యమే కొట్టొచ్చినట్లు కనబడుతుంది. వైఫల్యాలు పునరావృతం కాకుండా ఎటువంటి చర్యలు,విధానాలు చేపట్టాలో స్పష్టం చేయకుండా కేవలంకులాలను లెక్కించడం వల్ల జరిగేలాభం పెద్దగా ఉండదు. కులంతోపాటు ఉద్యోగ, విద్య,ఆస్తులు వివరాలను పక్కాగా సేకరించి వాటిని బహిరంగపరిస్తే రాజకీయ రంగమే చాలా ఒడిదుడుకులకు లోను కావలసి వస్తుంది. కులజనాభాను బట్టి ఉద్యోగాలు పదవులు ఉండాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. ఇది జాతీయ సమస్యగా ఉన్నది. అందుకోసం రిజర్వేషన్‌పై సుప్రీంకోర్టు విధించిన 50శాతం పరిమితిని ఎత్తివేయాలని గట్టిగా కోరుతోంది. దేశవ్యాప్తంగా కులలెక్కలు అందుబాటులోకి వస్తే ఆపరిమితి తొలగించాలనే ఒత్తిడి తీవ్రమోతుంది. ఆర్థికాభివృద్ధి ఫలాలు అందరికీ అందని విధానాలు ఎప్పటిలాగే కొనసాగితే కులం ప్రాంతం ఆధారంగా కొత్త డిమాండ్లు పుట్టుకొస్తూనే ఉంటాయి. కులాల్లో ఆర్థిక అంతరాలను పరిగణలోకి తీసుకొని మాత్రమే రిజర్వేషన్ కల్పించాలని ఉన్నత న్యాయస్థానాలు చేస్తున్న విజ్ఞప్తులను పట్టించుకోవాల్సిన సమయంవచ్చింది. ఆదాయ సంపద అసమానత్వం మనభారత్లో చాలా తీవ్రంగా ఉందని ఇప్పటికే ఎన్నో అధ్యయనాలు వచ్చాయి. పరిస్థితిని ఎంతో కొంత చక్కదిద్దడానికి తోడ్పడితేనే కులగణన సార్థకత లభిస్తుంది. దానికి విరుద్ధంగా జరిగితే ప్రజాస్వామ్యం సంకుచిత భావాలతో సతమతమైపోతుంది. హేతుబద్ధత లోపిస్తుంది. పేదరికం నిరుద్యోగాన్ని ఆదాయ అసమానతలను తొలగించుకోవాలనుకునే వారికి కులగణన జనగణన అనే ప్రశ్నలు ఎందుకు వస్తాయి? ఏ కులం వారు ఎంతమంది ఉన్నారో ఎన్ని ఓట్లు దండుకోవచ్చు అనుకునే వాళ్లకు కులగణన అవసరమేమో ఇదే కదా ఓటు బ్యాంకు రాజకీయమంటే. జనగణలోనే కులగణన చేయకూడదా? జనాభా లెక్కల్లోనే కులగణన చేసి ఎవరు అభివృద్ధి ఫలాలు అందుకోలేకపోతున్నారు చెప్పగలం. అప్పుడు కులపరమైన విభజన సమాజంలో ఉండే అవకాశంలేదు.కులగణన అనేది రాజ్యాంగం పరిధిలోనిది. 246అధికరణం కింద ఏడో షెడ్యూల్లో 69వజాబితాలో జనాభా లెక్కల ప్రస్తావనఉంది. ఇది కేంద్ర ప్రభుత్వ బాధ్యతని రాజ్యాంగం చెబుతున్నది. ●

# శ్రీనగర్ నుంచి ఇక హాజ్ సర్వీసులు




## నేటి నుంచి ఎయిర్‌పోర్టు పునఃప్రారంభం

## జెకె, లడఖ్ నుంచి 3,900 మంది హాజ్ యాత్రికులు

**శ్రీనగర్, మే 13:** భారత్‌పాకిస్తాన్ మధ్య నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంలో గత ఆరు రోజులుగా మూతపడిన శ్రీనగర్ అంతర్జాతీయ విమానాశ్రయంలో విమాన సర్వీసులు నేటినుంచి తిరిగి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. దీంతో ప్రయాణికులతో పాటు, హజ్ యాత్రకు సిద్ధమైన యాత్రికులు కూడా ఊపిరి పీల్చుకున్నారు. జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడికి ప్రతిగా, భారత బలగాలు ఈనెల 7న పాకిస్తాన్ మరియు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్ర స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ పేరుతో దాడులు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాల నేపథ్యంలో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరగడంతో, ముందు జాగ్రత్త చర్యగా మే 7వతేదీ నుంచి శ్రీనగర్ విమానాశ్రయంలో పౌర విమానయాన కార్యకలాపాలను నిలిపివేశారు. ఆదివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు సరిహద్దు ప్రాంతాల్లో ఎటువంటి అసాధారణ కార్యకలాపాలు జరగలేదని భారత వైమానిక దళం ధృవీకరించడంతో విమానాశ్రయాన్ని తిరిగి తెరవాలని అధికారులు నిర్ణయించారు. దీనికి అనుగుణంగా, ఉత్తర మరియు పశ్చిమ భారతదేశంలోని 32 విమానాశ్రయాలను పౌర విమానాల రాకపోకల కోసం తిరిగి తెరుస్తున్నట్లు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సోమవారం నోటీసులు జారీ చేసింది. అంతర్జాతీయ విమాన మార్గాల పునఃప్రారంభానికి కూడా ప్రత్యేక నోటీసు విడుదల చేశారు. శ్రీనగర్ విమానాశ్రయంలో రేపటి నుంచి విమాన సర్వీసులు నడుస్తాయి. ఈ విషయాన్ని ఇప్పటికే విమానయాన సంస్థలకు తెలియజేశామని శ్రీనగర్ విమానాశ్రయ డైరెక్టర్ జావేద్ అంజుమ్ తెలిపారు. విమానాశ్రయం నేటి నుంచే కార్యకలాపాలు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ, విమానయాన సంస్థలకు తమ విమానాలను, ప్రయాణికులను సిద్ధం చేసుకోవడానికి కొంత సమయం అవసరమని, అందుకే మంగళవారంనుంచి సర్వీసులు ప్రారంభిస్తున్నారని ఆయన వివరించారు. విమానాశ్రయం మూసివేత కారణంగా జమ్మూ కశ్మీర్ నుంచి హాజ్ యాత్రకు వెళ్లాల్సిన యాత్రికులకు అంతరాయం కలిగింది. 2025 వార్షిక హాజ్ యాత్ర కోసం జమ్మూ కాశ్మీర్ నుంచి 178 మంది యాత్రికులతో కూడిన మొదటి బృందం మే 4న సౌదీ అరేబియాకు బయలుదేరింది. ఆ తర్వాత విమానాశ్రయం మూసివేయడంతో, ఈనెల 7 నుంచి 12వ తేదీ మధ్య బయలుదేరాల్సిన ఏడు హాజ్ విమానాలను అధికారులు రద్దు చేయాల్సి వచ్చింది. హాజ్ విమానాల పునఃప్రారంభంపై జమ్మూ కాశ్మీర్ హాజ్ కమిటీఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ షుజాత్ అహ్మద్ ఖురేషీ స్పందిస్తూ, షెడ్యూల్ ప్రకారం 14 నుంచి హాజ్ విమానాలు తిరిగి ప్రారంభమవుతాయి. ఈనెల 14, 15 తేదీలలో షెడ్యూల్ ప్రకారం మూడు విమానాలు నడుస్తాయి. గతంలో రద్దయిన ఏడు విమానాల కోసం త్వరలోనే కొత్త షెడ్యూల్‌ను ప్రకటిస్తామని తెలిపారు. ఈ సంవత్సరం జమ్మూ కాశ్మీర్ నుంచి 3,622 మంది, లడఖ్ నుంచి 242 మంది యాత్రికులు హాజ్ యాత్రకు వెళుతు న్నారు. మే 4 నుంచి 15వ తేదీ మధ్య శ్రీనగర్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి మొత్తం 11 హాజ్ విమానాలను నడపాలని మొదట షెడ్యూల్ చేశారు.



# మరిన్ని ఎస్400లు కొనుగోలుకు భారత్ సిద్ధం

## దేశ గగనతల రక్షణ వ్యవస్థ పటిష్టం

**న్యూఢిల్లీ, మే 13:** పాక్ దాడుల్ని దీటుగా తిప్పికొట్టిన ఎస్400 గగనతల రక్షణ వ్యవస్థ మిలిటరీ దళాల ప్రశంసలు పొందుతోంది. ఈ నేపథ్యంలో మరిన్ని ఎస్400లు కావాలంటూ భారత్ రష్యాకు అధికారికంగా విజ్ఞప్తి చేసింది. ఇందుకు రష్యా సూత్రప్రాయంగా అంగీకరించిందని సమాచారం. పాక్ ప్రయోగించిన డ్రోన్లు, మిసైల్స్ వంటివాటిని ఎస్400 గగనతల రక్షణ వ్యవస్థ దీటుగా ఎదుర్కొన్న విషయం తెలిసిందే. మార్గమధ్యంలోనే పాక్ డ్రోన్స్, మిసైళ్లను ఇది ధ్వంసంచేసింది. అత్యంతకచ్చితత్వంతో, ప్రభావశీలతతో ఈ వ్యవస్థ పనిచేసిందని డిఫెన్స్ వర్గాలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో మరిన్ని ఎస్400లు కొనుగోలు చేసేందుకు భారత్ నిర్ణయించుకుంది. గగనతల రక్షణ వ్యవస్థను మరింత పటిష్ఠం చేసేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. రష్యా రూపొందించిన ఎస్400ను భారత్ సుదర్శన్ చక్ర పేరుతో మోహరించిన విషయం తెలిసిందే. మొత్తం ఐదింటిని కొనుగోలు చేసేందుకు 2018లో భారత్, రష్యా మధ్య ఒప్పందం కుదిరింది. పాక్, చైనా నుంచి ముప్పు పొంచి ఉన్న తరుణంలో భారత్ వీటి కొనుగోలుకు మొగ్గు చూపింది. 2021లో తొలి ఎస్400ను పంజాబ్‌లో మోహరించారు. వచ్చే ఏడాది చివరి నాటికి భారత్‌కు ఈ ఐదు సమకూరే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఎస్400 ద్వారా నాలుగు రకాల మిసైళ్లను ప్రయోగించి శత్రుదేశ డ్రోన్లు, యుద్ధ విమానాలు, క్రూయిజ్, బాలిస్టిక్ మిసైళ్లను ధ్వంసం చేయొచ్చు. ఇందులోని అత్యాధునిక ఫేజ్డ్ అరే రాడార్ ఒకేసారి 100 మిసైళ్ల ప్రయాణమార్గాన్ని గమనిస్తూ దాడులు చేయగలదు. శత్రుదేశ మిసైళ్లు, యుద్ధ విమానాలు 600 కిలోమీటర్ల దూరంలో ఉండగానే ఇది గుర్తిస్తుంది. 400 కిలోమీటర్ల దూరంలోనే ధ్వంసం చేస్తుంది.

వీటికి మొబైల్ లాంచర్లు కూడా అందుబాటులో ఉండటంతో యుద్ధ క్షేత్రంలో కావాల్సిన చోట రంగంలోకి దింపే అవకాశం కూడా ఉంది. ఎస్ 400 ముప్పు ఉండటంతో పాక్ యుద్ధ విమానాలు అనేకంమార్గమధ్యంలోనే వెనక్కు మళ్లాల్సి వచ్చింది. తాజాగా ప్రధాని మోదీ.. ఎస్400లు మోహరించిన ఆదమ్‌పూర్ వైమానిక స్థావరాన్ని కూడా సందర్శించారు. తద్వారా పాక్ వ్యాపిస్తున్న వదంతులకు చెక్ పెట్టారు.



## నేను ఏ ఆధికారిక పదవి చేపట్టను..

### ఆఖరి పనిదినం రోజున సిజెఐ సంజీవ్‌ఖన్నా వ్యాఖ్య

**న్యూఢిల్లీ, మే 13:** పదవీ విరమణ తర్వాత తాను ఎలాంటి అధికారిక పదవులు చేపట్టబోనని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్‌ఖన్నా అన్నారు. తాను న్యాయవ్యవస్థలోనే ఏదైనా చేయాలని అనుకుంటున్నానని చెప్పారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సంజీవ్‌ఖన్నా పదవీకాలం మంగళవారంతో ముగిసింది. దాంతో తన ఆఖరి రోజు కోర్టులో బెంచ్ కార్యకలాపాలు ముగియగానే సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

కాగా జసిస్ సంజీవ్‌ఖన్నా గతేడాది నవంబరు 11న భారత 51వ ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. జస్టిస్ సంజీవ్ ఖన్నాకు మాజీ న్యాయమూర్తి, దివంగత జస్టిస్ హెచ్‌ఆర్‌ఖన్నా సమీప బంధువు. 2005లో ఢిల్లీ హైకోర్టు అదనపు జడ్జిగా నియమితులైన సంజీవ్‌ఖన్నా ఆ మరుసటియేడాది శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2019 జనవరి 18న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా, 2004 నవంబరు 11న సిజెఐగా బాధ్యతలు చేపట్టారు.

సంజీవ్‌ఖన్నా పదవీవిరమణతో భారత 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ (బిఆర్‌గవాయ్) బాధ్యతలుచేపట్టనున్నారు. మే14న ఆయన బాధ్యతలు స్వీకరిస్తారు. రాష్ట్రపతి ద్రౌపదిముర్ము నూతన సిజెఐతో ప్రమాణస్వీకారం చేయిస్తారు. సీనియారిటీపరంగా తన తర్వాత స్థానంలో ఉన్న జస్టిస్ గవాయ్‌పేరును ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా గతంలోనే సిఫారసు చేయడంతో కేంద్రం ఆమోదం తెలిపింది. జస్టిస్ గవాయ్ పదవీకాలం నవంబరు23న ముగియనుంది.

# అర్ధరాత్రి పారిపోయిన బంగ్లా మాజీ అధ్యక్షుడు!

## లుంగీతోనే విమానం ఎక్కేసిన అబ్దుల్ హమీద్



**ఢాకా, మే 13:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ ప్రభుత్వం కుప్పకూలి పోయినప్పటి నుంచి ఆ పార్టీ నేతలు, మద్దతు దారులంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా తాత్కాలిక ప్రభుత్వాధినేతలు వారికి చుక్కలు చూపిస్తున్నారు. ఇప్పటికే షేక్ హసీనా అక్కడి నుంచి పారిపోయి వచ్చి భారత్‌లో ఆశ్రయం పొందుతుండగా తాజాగా ఆ దేశానికి మరో మాజీ అధ్యక్షుడు దేశం విడిచి పారిపోయారు. అర్ధరాత్రి 3 గంటల సమయంలో లుంగీమీదనే విమానం ఎక్కేశారు. ప్రస్తుతం ఆయన థాయ్‌లాండ్ వెళ్లినట్లు తెలుస్తుండగా తాత్కాలిక ప్రభుత్వం దర్యాప్తు చేపట్టింది. రిజర్వేషన్ల కోటా అంశంతో బంగ్లాదేశ్ రణరంగంగా మారగా 2024 ఆగస్టు నెలలో నిరసనకారులు ప్రధాని ప్యాలెస్‌ను చుట్టుముట్టారు. దీంతో 15 ఏళ్ల పాలనకు ముగింపు పలికి షేక్ హసీనా ఆగస్టు 5వ తేదీన ఆ భారత దేశానికి పారిపోయి వచ్చారు. అప్పటినుంచి ఇక్కడే ఉంటూ ఆమె ఆశ్రయంపొందుతున్నారు. అయితే ఆ తర్వాత నోబెల్‌గ్రహీత మహమ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వాధినేతగా పదవీ బాధ్యతలు చేపట్టి దేశాన్ని పాలిస్తున్నారు. అలాగే షేక్ హసీనాను అక్కడికి రప్పించాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అంతేకాకుండా అవామీ లీగ్ పార్టీ మద్దతుదారులు, నేతలకు చుక్కలు చూపిస్తున్నారు. అనేక కేసుల్లో వారిని ఇరికిస్తూ జైల్లలో పెడుతున్నారు. ముఖ్యంగా ఈ ఏడాది జనవరిలో మాజీ అధ్యక్షుడు అబ్దుల్ హమీద్ పై కూడా హత్య కేసు నమోదు చేశారు. ఇది చాలదన్నట్లుగా తాజాగా అవామీ లీగ్ పార్టీని పూర్తిగా నిషేధిస్తున్నట్లు సోమవారం రోజు బంగ్లా సర్కారు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. అవామీ పార్టీ, దాని నాయకులపై ప్రత్యేక ట్రైబ్యునల్ విచారణ పూర్తయ్యేవరకు ఈ నిషేధం కొనసాగుతుందని వెల్లడించింది. దీంతో అవామీ లీగ్ పార్టీకి చెందిన వాళ్లంతా మరింత భయపడిపోతున్నారు. ఇలాంటి సమయంలోనే 81 ఏళ్ల వయసు కల్గిన మాజీ దేశ అధ్యక్షుడు అబ్దుల్ హమీద్ ఢాకా అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి థాయ్ ఎయిర్‌వేస్ విమానం ఎక్కినట్లు తెలుస్తోంది.

ముఖ్యంగా అర్ధరాత్రి 3 గంటల సమయంలో లుంగీ కట్టుకుని ఉండగానే దేశం విడిచి పారిపోయినట్లు సమాచారం. ఆయనతో పాటు సోదరుడు, బావ కూడా ఉన్నారంటూ ఇందుకు సంబంధించిన వీడియోలను కూడా విడుదల చేశారు. దీంతో యూనస్ సర్కారు దర్యాప్తు చేపట్టింది. ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేసి మరీ అనేక మందిపై చర్యలు తీసుకుంది.

# భారత్‌పై పాక్ బోగస్ వార్తల క్యాంపెయిన్

**న్యూఢిల్లీ, మే 13:** భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను ఎదుర్కొనే సత్తా లేక పాకిస్థాన్ తప్పుడు ప్రచారానికి తెరలేపింది. పాత ఫొటోలను ఎడిట్ చేసి తన ప్రజలను, ప్రపంచాన్ని నమ్మించే ప్రయత్నం చేసింది. స్వయంగా సైనిక ఉన్నతాధికారులు ప్రెస్ మీట్ పెట్టి మరీ ఫేక్ ఫొటోలతో మభ్యపెట్టే ప్రయత్నం చేశారు. ఇది నమ్మి పాక్ ప్రజలు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు. పాక్ తప్పుడు ప్రచారాన్ని ఆ దేశ ప్రజలు నమ్మారు కానీ ప్రపంచం నమ్మలేదు. సోషల్ మీడియా యుగంలో ఫేక్ వార్తల గుట్టు రట్టుచేయడం ఎంతసేపు ఫ్యాక్ట్ చెక్ పేరుతో పలు మీడియా సంస్థలు, సోషల్ మీడియా యూజర్లు పాక్ కుటిల నీతిని ఎప్పటికప్పుడు బయట పెట్టారు. ఇటీవల పాక్ డీజీ ఐఎస్ పీఆర్ ప్రెస్ మీట్ లో ఆ దేశ నేవీ అధికారి చూపించిన చిత్రం గుట్టును తాజాగా ఓనెటిజన్ బట్టబయలు చేశారు. అసలేం జరిగిందంటే భారత నౌకా దళాన్ని కట్టడి చేసేందుకు తమ యుద్ధ నౌకలను, ఫైటర్ జెట్లను, సబ్ మెరైన్లను సముద్రంలో వేగంగా మోహరించామని పాక్ నేవీకి చెందిన ఉన్నతాధికారి ఒకరు ప్రెస్ మీట్‌లో ప్రకటించారు. ఇందుకు సంబంధించిన ఫొటో ఇదేనంటూ ఓ చిత్రాన్ని ప్రదర్శించారు. అందులో మూడు యుద్ధ నౌకలు వాటిపై ఎగురుతున్న మూడు నిఘా విమానాలు, నౌకల పక్కనే ఓ సబ్ మెరైన్ కనిపిస్తున్నాయి. అయితే, పాక్‌కు అంత సీన్ లేదని, ఈ ఫొటో ఎక్కడి నుంచి ఎత్తుకొచ్చిందని నెటిజన్లు క్రాస్ చెక్ చేశారు. ఫ్యాక్ట్ చెక్‌లో.. ఈ ఫొటో 2023లో చైనాతో కలిసి పాకిస్థాన్ హిందూ మహా సముద్రంలో నౌకాదళ విన్యాసాలు చేపట్టిన నాటి ఫొటో అని తేలింది. బీజింగ్ ఇస్లామాబాద్‌కు చెందిన యుద్ధ నౌకలు పెట్రోలింగ్ ఫార్మేషన్‌గా ఏర్పడినవి. వాటిపైన ఎగురుతున్న లాక్ హీడ్‌మార్టిన్ సంస్థ తయారుచేసిన పీ3సీ ఓరియన్ విమానాలు అని బయటపడింది. ఈ ఫొటోను కాస్త ఎడిట్ చేసి ఓ సబ్‌మెరైన్ చిత్రాన్ని జోడించి మీడియా ముందు ప్రదర్శించారని నెటిజన్లు చెబుతున్నారు.

# ట్రంప్ పశ్చిమాసియా పర్యటన మొదలు!

**రియాద్, మే 13:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పశ్చిమాసియా పర్యటనలో భాగంగా మంగళవారం సౌదీ అరేబియాకు చేరుకున్నారు. ఆయనకు యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ స్వాగతం పలికారు. ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత చేపట్టిన తొలి పెద్ద పర్యటన ఇదే. దీనిలో భాగంగా ఆయన సౌదీ, యుఎఇ, ఖతార్‌ను సందర్శించనున్నారు. మంగళవారం ఉదయం ఆయన విమానం రియాద్‌కు చేరుకొంది. ట్రంప్ వెంట అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో,రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్, వాణిజ్య మంత్రి హోవర్డ్ లుట్నిక్, ఇంధన శాఖ మంత్రి క్రిస్ రైట్ ఉన్నారు. పశ్చిమాసియా పర్యటన నాలుగు రోజులపాటు జరగనుంది. మంగళవారం ట్రంప్ కోసం ఏర్పాటు చేసిన విందులో పలు కంపెనీల సిఇఒలు పాల్గొననున్నారు. వీటిల్లో అమెజాన్, ఎన్విడియా, ఓపెన్ ఎఐ, ఉబర్, కోకాకోలా, గూగుల్, బోయింగ్ సిఇఒలు ఉంటారన్నారు. దీనికి టెస్లా సారథి మస్క్ కూడా హాజరుకానున్నారు.



తాను తుర్కియేకు కూడా వెళ్లే అవకాశం ఉన్నట్లు ట్రంప్ స్వయంగా వెల్లడించారు. ఈ నెల 15 నుంచి ఉక్రెయిన్, రష్యా మధ్య చర్యలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పుతిన్, జెలెన్‌స్కీతో నేరుగా చర్చించే అవకాశాలున్నాయి.

**విమానం తాత్కాలికంగా బదలీనే..**

తనకు ఖతార్ రాజకుటుంబం అత్యంత విలువైన బోయింగ్ 737 విమానం గిఫ్ట్‌గా ఇవ్వనుందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెబుతున్నారు. మరోవైపు ఆ బహుమతి తీసుకోవడం అనైతికం.. అన్న అంశాన్ని ఆయన కొట్టిపారేశారు. దాదాపు 400 మిలియన్ డాలర్ల విలువైన విలాసవంతమైన విమానాన్ని కానుకగా అందించనున్నట్లు ప్రచారం మొదలైంది. దీనిని ఎయిర్‌ఫోర్స్ వన్ కింద వాడుకోవాలని ట్రంప్ ఆలోచిస్తున్నారు. ఇప్పటివరకు అమెరికా అధ్యక్షులకు అందిన అత్యంత విలువైన బహుమతి ఇదే కావొచ్చు. దీనిని స్వీకరించడంపై వచ్చిన విమర్శలను తోసిపుచ్చారు. 'అంత ఉదారంగా ఖతర్ రాజకుటుంబం ఇచ్చే బహుమతిని వద్దనడానికి నేను మూర్ఖుడిని కాదు' అని పశ్చిమాసియా పర్యటనలకు వెళ్లే ముందు ట్రంప్ వ్యాఖ్యానించారు. చివరలో దీనిని ప్రెసిడెన్షియల్ లైబ్రరీకి ఇచ్చేస్తానన్నారు. వ్యక్తిగత అవసరాలకు వాడుకొనే ఉద్దేశం లేదని తేల్చిచెప్పారు. మరోవైపు ఖతార్ ప్రతినిధి మాత్రం తాము విమానం ఇస్తున్నట్లు జరుగుతున్న ప్రచారం సరికాదన్నారు. తాత్కాలికంగా ఓ విమానాన్ని బదలీ చేసే అంశం మాత్రమే చర్చల్లో ఉందని వెల్లడించారు.

# ఆరేళ్ల కనిష్టానికి రిటైల్ ద్రవ్యోల్బణం

**న్యూఢిల్లీ, మే 13:** భారత్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం ఏప్రిల్ 2025లో ఆరేళ్ల కనిష్ట స్థాయికి చేరింది. కూరగాయలు, పప్పులు వంటి ఆహార పదార్థాల ధరలు తగ్గడం వల్ల సామాన్యులకు ఊరటనిచ్చింది. ఆర్బీఐ కూడా ధరల పరిస్థితి మెరుగుపడటంతో ఇటీవల వడ్డీ రేట్లనుతగ్గించిన సంగతి తెలిసిందే. రాబోయే రోజుల్లో ద్రవ్యోల్బణం అదుపులో ఉంటుందని అంచనా వేసున్నారు. నిత్యావసర వస్తువులు, ఇతర ఉత్పత్తుల ధరలు దిగిరావడంతో దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం ఏకంగా ఆరేళ్ల కనిష్ట స్థాయికి చేరుకుంది. ఏప్రిల్ 2025లో రిటైల్ ద్రవ్యోల్బణం 3.16 శాతంగా నమోదైంది. అంతకుముందు మార్చిలో ఇది 3.34 శాతంగా ఉండగా, గత ఏడాది ఏప్రిల్‌లో ఏకంగా 4.83 శాతంగా నమోదైంది. 2019 జులై తర్వాత ఇదే అత్యల్ప ద్రవ్యోల్బణం. కూర గాయలు, పండ్లు, పప్పులు, ఇతర మాంస కృత్తులు అధికంగా ఉండే ఆహార పదార్థాల ధరలు తగ్గుముఖం పట్టాయి. పప్పుల ధరలు 5.23 శాతం తగ్గాయి.

తెలంగాణ ప్రభుత్వం
**నీటిపారుదల మరియు ఆయకట్టు అభివృద్ధిశాఖ**
(రెండవ పిలుపు)
భద్రాద్రి-కొత్తగూడెంజిల్లా, సూపరింటెండింగ్ ఇంజనీరు, ఇరిగేషన్ సర్కిల్,కొత్తగూడెం పరిధిలో సీతారామ ఎత్తిపోతల పథకము క్రింద డిస్ట్రిబ్యూటరీ ప్యాకేజీ నెం.2, SRLIP ప్రధాన కాలువపై కి.మీ 71.900 నుండి కి.మీ 98.350 (D11 నుండి D17) వరకు డిస్ట్రిబ్యూటరీ నెట్‌వర్క్ ఏర్పాటుకు మట్టి పని తవ్వకం, కట్ట నిర్మాణం, CM & CD పనుల నిర్మాణం మరియు CC లైనింగ్ పనులకు సంబంధించిన టెండరు నోటీసు నెం. 02/2024-25 తేది: 28.09.2024 (రెండవ పిలుపు)లో అంచనా విలువ మొత్తం: రూ.172.80 లక్షలకు టెండర్ ఆహ్వానించడమైనది. టెండర్ తేది: 13.05.2025 మ.3.00 గం.ల నుండి 20.05.2025 మ.3.00 గం.ల వరకు లభించును. **గమనిక:** మిగతా వివరాలకు ఇ-ప్రొక్యూర్మెంట్ వెబ్‌సైట్ www.tender.telangana.gov.inలో చూడగలరు.
సం/- (ఎస్. శ్రీనివాస రెడ్డి), సూపరింటెండింగ్ ఇంజనీరు, ఇరిగేషన్ సర్కిల్, కొత్తగూడెం
DIPR.No.1741-PP/CL/Advt/1/2025-26, తేది: 13.05.2025

# యుఎస్‌లో రోడ్డు ప్రమాదం ఇద్దరు భారతీయ విద్యార్థుల దుర్మరణం

**న్యూయార్క్, మే 13:** ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లిన ఇద్దరు భారతీయ విద్యార్థులు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. వారు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టడంతో ఈఘటన చోటుచేసుకుంది. మృతులను సౌరవ్ ప్రభాకర్ (23), మానవ్ పటేల్ (20)గా గుర్తించారు. అమెరికా కాలమానం ప్రకారం శనివారం ఉదయం జరిగిన ఈ ప్రమాద ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వీరిద్దరూ ఒహాయోలోని క్లీవ్‌ల్యాండ్ స్టేట్ యూనివర్సిటీలో చదువుతున్నారు. ఈ నెల 10న పెన్సిల్వేనియాలోని లాంకస్టరన్ కౌంటీలో వీరు ప్రయాణిస్తున్న కారు అదుపతప్పింది. రోడ్డు పక్కనే ఉన్న చెట్టును ఢీకొట్టి వంతెన మధ్యలో ఇరుక్కుపోయింది.ఈ ప్రమాదంలో సౌరవ్,మానవ్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. మరో వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. అతడిని ఆస్పత్రికి తరలించిచికిత్స అందించారు.

# తుర్కియేకు షాక్ ఇచ్చిన పుణే వ్యాపారులు!

**పుణే, మే 13:** పహల్గాం ఉగ్రదాడితో భారత్ ప్రతీకార చర్యలు చేపట్టింది. ముఖ్యంగా 26 మంది అమాయక ప్రజలను చంపింది. పాక్ ఉగ్రవాదులేనని గుర్తించి ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఉగ్రస్థావరాలే లక్ష్యంగా చేసుకుని దాడులు చేసింది. ప్రతిదాడులుచేసిన దాయాదికి తుర్కియే మద్దతుగా నిలుస్తున్నట్లు ప్రకటిం చింది. ఈ విషయం గుర్తు పెట్టుకున్న భారతీ యులు.. ఆ దేశానికి చుక్కలు చూపిస్తున్నారు. ముఖ్యంగా పుణేలోని వ్యాపారులు ఆదేశం నుంచివచ్చే పండ్లపై నిషేధం విధించారు. యాపిల్స్‌ను వారి వద్ద నుంచి అస్సలే దిగుమతి చేసుకోవడం లేదు. ఫలితంగా పుణేలోని మార్కెట్ యార్డుల్లో తుర్కియే యాపిల్స్ కనుమరు గయ్యాయి.పుణే మార్కెట్ కమిటీ ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలనుంచి యాపిల్స్‌ను దిగుమతి చేసుకుం టుంది. అందులోనూ టర్కీ నుంచి ఎక్కువగా యాపిల్స్‌ను దిగుమతి చేసుకుం టుంది. సీజన్‌కు తగ్గట్లుగా పండ్లను దిగుమతి చేసు కుంటూ పుణేలో భారీ వ్యాపారాలుచేస్తారు. పహల్గాం ఉగ్రదాడితో భారత్‌పాక్ దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా పాకిస్తాన్‌కు తుర్కియే మద్దతు ఇస్తున్నట్లు తెలిపింది. పాకిస్థాన్‌కు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించడాన్ని భారతీయులు కోపోద్రిక్తులయ్యారు. ముఖ్యంగా పుణే వ్యాపారులు దాన్ని గుర్తు పెట్టుకుని మరీ ఆదేశంపై పగ తీర్చుకుంటున్నారు. ఆ దేశం నుంచివచ్చే పండ్లపై నిషేధం విధించారు. ప్రస్తుతం అక్కడి నుంచి పెద్ద ఎత్తున యాపిల్స్ వస్తుండగా వాటిని అస్సలే దిగుమతి చేసుకో వడం లేదు. ఫలితంగా పుణేలోని మార్కెట్ యార్డులన్నీ తుర్కియే యాపిల్స్ లేక వెలవెల బోతున్నాయి. బ్యాన్ తుర్కియే అని చెబుతూ ఆ దేశం నుంచి అన్ని పండ్లను బహిష్కరిస్తున్నారు. నిషేధం లేకపోయి ఉంటే దాదాపుగా రూ.1200 నుంచి రూ.1500 కోట్ల టర్నోవర్ జరిగేదని.. కానీ పాక్‌కు మద్దతు ఇవ్వడంతో టర్కీ ఇంత పెద్ద నష్టాన్ని చవిచూడాల్సి వస్తోందని వ్యాపా రులు చెబుతున్నారు.వ్యాపారాలు మనతో చేస్తూ బాగా డబ్బులు సంపాదించుకుని, మన దేశంపైకే కత్తిదువ్వే వాళ్లకు ఇలాగే గుణపాఠం చెప్పా లంటూ వివరించారు. తుర్కియేనుంచి యాపిల్స్ కొనుగోలు ఆపేసి హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఇరాన్ మరియు ఇతరప్రాంతాల యాపిల్స్‌ను కొనుగోలు చేసేందుకు ఇప్పటికే ఏర్పాట్లు చేసుకున్నామని చెప్పారు. భారత దేశం ఉగ్రవాదంపై చర్యలు తీసుకుంటుంటే తుర్కియే మాత్రం పాకిస్థాన్‌కు డ్రోన్లను సరఫరా చేసిందని వ్యాపారి సుయోగ్ జెండే గుర్తు చేశారు.

IHM Institute of Hotel Management Hyderabad
पर्यटन मंत्रालय MINISTRY OF TOURISM
NCHMCT

**Institute of Hotel Management Catering Technology & Applied Nutrition**
F - Row, D.D. Colony, Vidyanagar, Hyderabad - 500 007 (Telangana).
Tel: 040-27427569, Mob: 8374787988, Email id: ihmhyd.principal@gmail.com and website www.ihmhyd.org.

**On behalf of National Council for Hotel Management and Catering Technology, Noida, IHM** Hyderabad calls for application, from the eligible candidates to get admission in to 1st year of 3-Years B.Sc.-HHA (Hospitality & Hotel Administration) program with the following eligibility criteria against the residual vacancies at IHM-Hyderabad which is affiliated to NCHMCT:

1. Candidate must have passed 12th Examination from a recognized board, in any stream (Science/Arts/Commerce/ Vocational).
2. English should be one of the subjects in 12th level and student should have passed in the subject (English).
3. There is No Age bar
4. The program recognized by **Jawaharlal Nehru University** which awards the final degree.
5. Reservation as per government rules

Interested candidate must apply to the Institute by attaching self-attested copies of testimonials **at the earliest** in person. Applications may also be sent by post or vide email at ihmhyd.principal@gmail.com. The admission form and other details are available on the website www.ihmhyd.org

Admission help Line Numbers: **+91-8374787988**
Name of contact person **Mrs. Aruna / Mr. Prem Sagar** Mobile number of contact person **+91-9059440793**

Admission will be offered on the basis of a written test to be conducted by NCHMCT for residual vacancies for which the dates will be intimated to the eligible applicants. Candidates may follow institute website for information on the written test schedule.

**Principal/Secretary**

## సంక్షేమ హాస్టళ్లలో మెరుగైన సేవలు

### విద్యార్థుల ఖాతాల్లోకి కాస్మొటిక్ చార్జీలు

### చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని వివిధ సాంఘిక, గిరిజన, మైనార్టీ రెసిడెన్షియల్ వసతి గృహాల్లో మెరుగైన సేవలు అందించడానికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎస్ కె.రామకృష్ణరావు ఆదేశించారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో మంగళవారం రాష్ట్రంలోని ప్రభుత్వ సాంఘిక, గిరిజన, మైనారిటీ వసతి గృహాల నిర్వహణపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ వసతి గృహాలలో నాణ్యమైన భోజనం, ఇతర మౌళిక సదుపాయాలను ఏర్పాటు చేయాలన్నారు. ఆ మేరకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. రాబోయే 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ వసతి గృహాలకు సరిపడా నాణ్యమైన సరుకులు, విద్యార్థుల టెక్స్ బుక్స్, నోట్ బుక్స్ యూనిఫామ్స్, బెడ్ షీట్లు కార్పెట్స్, స్కూల్ బ్యాగ్స్ తదితర సామగ్రి సమకూర్చుకునేందుకు సంబంధిత అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. సంక్షేమ హాస్టళ్లకు సరఫరా చేసే నిత్యావసర వస్తువులు, సరుకుల నాణ్యత విషయంలో రాజీపడొద్దని తేల్చిచెప్పారు. అందుకు తదనుగుణంగా అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేయాలి పేర్కొన్నారు. ప్రధానంగా సంక్షేమ విద్యార్థులకు కాస్మొటిక్ చార్జీల చెల్లింపులను త్వరితగతిన విడుదల చేయాలని తెలిపారు. అందుకు అనుగుణంగా కాస్మొటిక్ చార్జీలకు సంబంధించిన సొమ్మును నేరుగా విద్యార్థుల బ్యాంక్ అకౌంట్లో జమ చేసేందుకు తగు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా డెబిట్ కార్డు తరహాలో ఒక స్మార్ట్ కార్డును అందించడం వల్ల విద్యార్థులకు బ్యాంకింగ్ సేవలపై అవగాహన ఏర్పడుతుందని చెప్పారు. విద్యార్థులు తమకు కావాల్సి న కాస్మెటిక్ వస్తువులు కొనుగోలు చేసుకోవడానికి మహిళా సంఘాలు నిర్వహిస్తున్న మొబైల్ విక్రయకేంద్రాలతో సమన్వయం చేసుకోవాలని వెల్లడించారు. ఈ సమీక్షలో ఎస్ సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి ఎన్.శ్రీధర్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యా సంస్థల కార్యదర్శి డాక్టర్ ఎ వర్షిణి, బీసీ వెల్ఫేర్ సెక్రటరీ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టెండర్లు రద్దు

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త :** అంగన్‌వాడీ కేంద్రాలకు టేబుళ్ల సరఫరా కోసం జారీ చేసిన టెండర్లను రద్దు చేశారు. ఈ మేరకు మహిళా శిశు సంక్షేమ శాఖలో ఆధ్వర్యంలో నిర్వహించిన టెండర్లకు సంబంధించి సాంకేతక సమస్యల నేపథ్యంలో రద్దు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలో 35,781 అంగన్వాడీ కేంద్రాలు ఉంగా, ఒక్కో టేబులుకు ప్రభుత్వం రూ.4 వేల చొప్పున ధర నిర్ణయించింది. ఇందుకు గాను రూ.28 కోట్ల అంచనా వ్యయంతో 70 వేల టేబుళ్ల సరఫరాకు అధికారులు గత నెల 23న ప్రకటన జారీ చేశారు. అయితే, ప్రకటనలోని నిబంధనలను నాలుగు సార్లు మార్పు చేశారు. ఈ నెల 9న ఒంటి గంట వరకు ఇ ప్రొక్యూర్మెంట్ ద్వారా కొటేషన్లు కోరారు. అదే రోజున టెక్నికల్ బిడ్ తెరిచి ఫైనాన్షియల్ బిడ్‌ను వాయిదా వేసినట్లు ప్రకటించారు. అనంతరం సాంకేతిక ఇబ్బందుల నేపథ్యంలో టెండర్ను రద్దు చేసినట్లు కమిషనర్ క్రాంతి వెస్లీ చెప్పారు. దీనిపై ప్రభుత్వానికి నివేదిక పంపుతామన్నారు.



కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్న మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి

## దమ్ముంటే 'స్థానిక' ఎన్నికలు నిర్వహించాలి

### ప్రభుత్వానికి మాజీమంత్రి సబితాఇంద్రారెడ్డి సవాల్

**హైదరాబాద్ (సరూర్‌నగర్), మే 13, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ముంటే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని మాజీమంత్రి, మహేశ్వరం శాసనసభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి సవాల్ విసిరారు. ఎన్నికలను వాయిదా వేస్తూ వస్తున్న పాలకులు లోకల్ బాడీ ఎన్నికలకు ఎందుకు పోవడంలేదో ప్రకటించాలని ఆమె డిమాండ్ చేశారు. జల్‌పల్లి మున్సిపాలిటీలో మంగళవారం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై 380 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వతీరుపై విమర్శ నాస్త్రాలు సంధించారు. ప్రజలకు ఎన్నో హామీలనిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని నెరవేర్చలేక ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందనీ ఈ నేపథ్యంలో ప్రజల్లోకి వెళ్లే ధైర్యం లేకనే స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేస్తూ వస్తున్నదని ఆమె ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో బాలాపూర్ ఎమ్మార్వో ఇందిరా దేవి, జల్‌పల్లి మున్సిపల్ కమిషనర్ వెంకట్‌రామ్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ అబ్దుల్లా సాది, మాజీ వైస్‌ఛైర్‌పర్సన్ ఫర్హానా నాజ్, పలువురు మాజీ కార్పొరేటర్లు, మాజీ కో-ఆప్షన్ సభ్యులు, ఎంఐఎం, బిఆర్ఎస్‌లకు చెందిన పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అడవుల్లో అగ్నిప్రమాదాల నివారణకు పరికరాలపై ఆరా

### అధికారులతో మంత్రి కొండా సురేఖ సమీక్ష

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** అడవుల్లో అగ్ని ప్రమాదాలు, నివారణ, వన్యప్రాణి సంరక్షణ చర్యలపై రాష్ట్ర అటవీ,పర్యారణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సంబంధిత ఉన్నతాధికారులతో సచివాలయంలోని తన ఛాంబర్‌లో సమీక్ష చేశారు. మంగళవారం రాష్ట్రంలోని వివిధ జోన్ల సీసీఎఫ్‌లు, అన్ని జిల్లాల డీఎఫ్‌ఓలతో మంత్రి సురేఖ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణకు ఏం పరికరాలు వాడుతున్నారని అధికారులను ఆరా తీశారు. ఒకేసారి పెద్ద అగ్నిప్రమాదాలు జరిగితే వాటిని నివారించేందుకు అన్ని పరికరాలు అందుబాటులో ఉన్నాయా అని మంత్రి తెలుసుకున్నారు. ఏ జిల్లాలో ఎక్కువ అగ్నిప్రమాదాలున్నాయి? వాటి వల్ల వన్యప్రాణులు ఇబ్బందులు పడకుండా ఏం



మంగళవారం వివిధ జోన్ల సిసిఎఫ్‌లు, అన్ని జిల్లాల డిఎఫ్ఒలతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న మంత్రి కొండా సురేఖ

చర్యలు తీసుకుంటున్నారని మంత్రి అధికారులను అడిగారు. వేసవి దృష్ట్యా అడవుల్లో, జూలలో వన్యప్రాణుల, ఇతర జంతవులకు తగిన తాగునీటి సదుపాయాల కల్పన ఉందా అని మంత్రి అడిగారు. ఈ వేసవిలో జంతువుల కోసం 2,168 నీటి గుంతలు ఏర్పాటు చేసినట్టు మంత్రికి ఈ సందర్భంగా అధికారులు వివరించారు. నీటి గుంతల్లోకి నీటిని ప్రతిరోజూ ట్రాక్టర్ ట్యాంకర్ల ద్వారా ఎప్పటికప్పుడు తీసుకువస్తున్నట్టు వారు మంత్రికి తెలిపారు. నెహ్రూ జూ పార్కు, వరంగల్ జూపార్కులలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వన్య ప్రాణులకు నీటి విషయంలో, ఆహారం విషయంలో ఎటువంటి అశ్రద్ధ వహించద్దన్నారు. ప్రత్యేకంగా నీటి లభ్యత ఉన్న ఆహార పదార్థాలు, పండ్లను(దోసకాయ, పుచ్చ కాయ వంటి) వాటికి ఆహారం అందజేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సు సమావేశంలో పీసీసీఎఫ్ (హెఓఎఫ్ఎఫ్) డాక్టర్. సువర్ణ, పీసీసీఎఫ్ (వైల్డ్ లైఫ్) ఈలు సింగ్ మేరు, పీసీసీఎఫ్( స్కీమ్స్) జవహర్, వైల్డ్ లైఫ్ ఓఎస్డీ శంకరన్, నెహ్రూ జూ పార్క్ డైరెక్టర్ సునీల్ హీరామత్ తదితరులు పాల్గొన్నారు.

## కెటిఆర్‌కు పార్టీ బాధ్యతలు ఇస్తే స్వాగతిస్తా

### ధాన్యపు రాశులను గాలికి వదిలి.. అందాలరాశుల చుట్టూ తిరుగుతున్న సిఎం: మాజీమంత్రి హరీశ్‌రావు




మంగళవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, మే 13:** పార్టీ మార్పుపై వచ్చే ఫేక్ ప్రచారాన్ని నమ్మొద్దని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు కీలక వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియాలో వచ్చిన వార్తలపై డీజీపీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మంగళవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. కేటీఆర్ నాయకత్వంపై అనేక సార్లు నా అభిప్రాయాన్ని చెప్పానని, మాపార్టీలో ఎలాంటి పంచాయితీ లేదని స్పష్టం చేశారు. తాను పార్టీ మారుతానని జరుగుతోన్న చిల్లర ప్రచారాన్ని బంద్ చేయాలని ఆయన సూచించారు. కేటీఆర్‌కు బీఆర్ఎస్ నాయకత్వ భాధ్యలు అప్పగిస్తే స్వాగతిస్తానని, క్రమశిక్షణ గల కార్యకర్తగా కేసీఆర్ ఆదేశాలను తూచా తప్పక పాటిస్తానని క్లారిటీ ఇచ్చారు. తర్వాత రేవంత్ సర్కార్‌పై హరీష్ రావు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం అమ్ముకోవటానికి రైతులు కల్లాల్లో యుద్ధం చేయాల్సి న పరిస్థితి ఏర్పడిందని, ధాన్యం రాశులను గాలికి వదిలేసి.. రేవంత్ అందాల రాశుల చుట్టూ తిరుగుతున్నారని విమర్శలు గుప్పించారు.

అందాల పోటీల నిర్వహణపై సీఎం రేవంత్ రెడ్డి బిజీ బిజీగా ఉంటున్నారని.. పాకిస్తాన్‌ను నమ్మి అప్పు ఇస్తున్నారు కానీ.. రేవంత్ రెడ్డిని నమ్మి అప్పు ఇవ్వడం లేదని సెటైర్లు వేశారు. రుణమాఫీ, రైతుబంధుపై సీఎం ఎందుకు రివ్యూ చేయటం లేదని ప్రశ్నించారు. తెలంగాణలో రైతుల మరణాలు కాంగ్రెస్ ప్రభుత్వ హత్యలేనని, చనిపోయిన రైతులకు 25లక్షల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

హామీలు అమలు చేయనందుకు తెలంగాణ రైతులకు రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలన్నారు. జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో, ఢిల్లీకి డబ్బులు పంపటంలో రేవంత్ రెడ్డి బిజీగా ఉన్నారని.. 48గంటల్లో కాదు కదా.. నెల రోజులకు కూడా రైతులకు డబ్బులు పడటం లేదని, ఐదు పైసలు కూడా బోనస్ కింద విడుదల చేయలేదని మండిపడ్డారు. పెట్టుబడి సాయం మెల్లగా.. ఏడాది పొడవునా ఇస్తామని భట్టి చెప్పటం సిగ్గుచేటి దూషించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలన్నీ బోగస్ అని నిప్పులు చెరిగారు. పది కిలోల తరుగు తీస్తున్నారని.. సీతక్క నియోజకవర్గంలో జట్టి రాజు ఆత్మహత్యాయత్నం చేశాడన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతుల కష్టాలపై సీఎం రేవంత్ సమీక్ష చేయడని, రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల్లో ఉండి.. వడదెబ్బతో రైతులు చనిపోతున్నారని ధ్వజమెత్తారు.

ఈ యాసంగికి 70 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం కొంటామని ప్రభుత్వం చెప్పింది కానీ 40 లక్షల మెట్రిక్ టన్నులు కూడా దాటలేదన్నారు. కొన్న వడ్లకు రూ.4వేల కోట్లు బకాయి పడిందని గుర్తు చేశారు.

## దుబాయ్‌లో బ్యాంకు ఖాతా కేసు.. జగిత్యాల జిల్లావాసికి జైలు

### సిఎంఒ ద్వారా ప్రత్యేకశ్రద్ధకు చిన్నారెడ్డి హామీ



ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న మల్లారపు అంజయ్య

**హైదరాబాద్ (బేగంపేట) మే 13, ప్రభాతవార్త:** యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) దేశంలోని దుబాయ్‌కి బతుకుదెరువు కోసం వెళ్లిన జగిత్యాల జిల్లా వాసి ఒకరు తన బ్యాంకు ఖాతాను ఇతరులు దుర్వినియోగం చేసిన కేసులో జైలుపాలైన సంఘటన ఇటీవల జరిగింది. జగిత్యాల జిల్లా పెగడపెల్లి మండలం ఎల్లాపూర్ గ్రామానికి చెందిన మల్లారపు మధుకర్(27) అనే యువ కుడు ఎవరో తన బ్యాంకు ఖాతాను దుర్వినియోగం చేసి లావాదేవీలు జర పడంతో అజ్మాన్‌లోని కోర్టు అతనిపై ప్రయాణ నిషేధం విధించింది. దీంతో మధుకర్ తల్లి దండ్రులు మల్లవ్వ, అంజయ్య మంగళవారం బేగంపేట లోని మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో ప్రవాసీ ప్రజావాణిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందేలా ఒక వినతిపత్రం చిన్నారెడ్డికి అందజేసారు. ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సూచన మేరకు ప్రజాభవన్‌కు చేరుకున్న వారికి ఎన్నారై అడ్వైజరీ వైస్‌ఛైర్మన్ మంద భీమ్‌రెడ్డి సహకరించారు. సిఎంఒ ద్వారా ప్రత్యేక శ్రద్ధతో సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ప్రణాళికా సంఘం వైస్‌ఛైర్మన్ చిన్నారెడ్డి హామీ ఇచ్చారు. గల్ఫ్ దేశంలో జైలు పాలైన మధుకర్‌కు కాన్సులర్ (దౌత్య)సహాయంతోపాటు న్యాయవాదిని సమకూర్చి ఉచిత న్యాయసహాయం అందించి ఇండియాకు రప్పించాలని వారు అభ్యర్థించారు. న్యూఢిల్లీలోని భారత విదేశాంగ శాఖతో, దుబాయ్‌లోని భారత రాయబార కార్యాలయంలో సమన్వయంచేసి తన కుమారుడిని ఆదుకోవాలని వారు అందించిన లిఖితపూర్వక ఫిర్యాదులో సిఎంను కోరారు. బాధితులు అందించిన వినతిపత్రం కాపీని తెలంగాణ స్టేట్‌లీగల్ సర్వీసెస్ అథారిటీ (న్యాయ సేవాధికారసంస్థ)కు కూడా పంపారు.

**ప్రజావాణికి అందిన దరఖాస్తులు 287**

ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 287 దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 94, విద్యుత్ శాఖకు సంబంధించి 22, రెవెన్యూ శాఖకు సంబంధించి 61, మున్సిపల్ శాఖకు సంబంధించి 18, ప్రవాసీ ప్రజావాణికి 2, ఇందిరమ్మ ఇళ్ల కోసం 50 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 40 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. సిఎం ప్రజావాణి ఇన్‌చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్యదేవ రాజన్ దరఖాస్తులు స్వీకరించి, ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు.

## సిఎం సర్పంచ్‌ల బిల్లులు చెల్లించకుండా కక్ష సాధిస్తున్నారు

### సర్పంచ్‌ల జెఎసి అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త::** సిఎం రేవంత్‌రెడ్డి తెలంగాణలో కొద్ది కాలంగా పెండింగ్‌లో ఉన్న సర్పంచ్‌ల బిల్లులు చెల్లించక పోవడంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్న సర్పంచ్‌లను,వారి సమస్యలను పట్టించు కోకుండా వారిపై కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, తెలంగాణ సర్పంచ్‌ల సంఘం జేఏసీ అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్ ఒక ప్రకటనలో విమర్శించారు. సిఎం సర్పంచ్‌ల సమస్యలు పట్టించు కోకుండా పాలన గాలికివదిలేసి అందాల ప్రపంచ సుందరిలతో చుట్టూ తిరుగుతున్నాడని విమర్శించారు. స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించడంలో శ్రద్ధ చూపకపోవడమే కాకుండా అందాల పోటీల కోసం రివ్యూలు చేస్తూ అందాల భామలకు కుక్కలు కనబడకుండా కుక్కలను ఎత్తుకు పోయి చంపుతున్నారని ఆయన ఆరోపించారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసిన సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించకుండా పాల్పడుతూ అప్పుల బాధలతో చనిపోయిన సర్పంచుల కుటుంబాల కోసం రివ్యూ చేయడానికి కనీస సమయం లేదు కాని, వేలాది మంది పోలీసులను, ప్రభుత్వ అధికారులను నియమించి అందాల ఇబ్బంది కలగకుండా చూస్తున్నాడని ఆయన విమర్శించారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసిన సర్పంచులు అప్పులు చేసి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వారు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించు కోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## ఎల్ఆర్ఎస్ రాయితీ గడువు మళ్లీ పెంపు

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలకు బిగ్ ఎలర్ట్ ఎల్ఆర్ఎస్ (లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం) రాయితీపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎల్ఆర్ఎస్ రాయితీ గడువును మరోసారి పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నెల 31వ తేదీ వరకు.. గడువు పెంచటంతో కొంత ఊరట ఇచ్చింది. ఈ సంవత్సరం ఫిబ్రవరి నెలలో వన్ టైం సెటిల్మెంట్ ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదట మార్చి 31వ తేదీ వరకు గడువు ఇచ్చింది. ఆ తర్వాత ఏప్రిల్ చివరి వరకు పెంచింది, అనంతరం మే మూడో తేదీ. ఇప్పుడు మే 31వ తేదీ వరకు కూడా పెంచారు. ఎల్ఆర్ఎస్ ఫీజులు 25 శాతం రాయితీతో చెల్లించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.



ప్రెస్‌క్లబ్‌లో అభివాదం చేస్తున్న శ్రీనివాస్‌గౌడ్, స్వామిగౌడ్, దేవీప్రసాద్ తదితరులు

## ఉద్యోగులను ప్రభుత్వం విస్మరించొద్దు

### పెండింగ్ డిఎ చెల్లించి తక్షణమే పిఆర్సీ ప్రకటించాలి

### తెలంగాణ ఎంప్లాయిస్ కోఆర్డినేషన్ కమిటీ డిమాండ్

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉద్యోగులను ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని వారిని విస్మరిస్తే ఆయా ప్రభుత్వాలకే నష్టం వాటిల్లు తుందని తెలంగాణ ఎంప్లాయిస్ కోఆర్డినేషన్ కమిటీ తెలిపింది. ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సి న బెనిఫిట్స్ ను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్, మాజీ మండలి ఛైర్మన్ స్వామిగౌడ్,మాజీ కార్పొరేషన్ ఛైర్మన్ దేవిప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న ఐదు డిఎలను చెల్లించాలని, తక్షణమే పిఆర్సీ ప్రకటించాలని కోరారు. అలాగే రిటైర్మెంట్ ఉద్యోగులకు రావాల్సి న బెనిఫిట్స్ చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం ఏర్పడ్డాక అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ముఖ్య పాత్ర పోషించిన ఉద్యోగులను సిఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజానీకం ముందు దోషులుగా చూపిస్తూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బహిరంగంగా వెల్లడించి రాష్ట్ర పరువును బజారుకీడుస్తున్నారని మండిపడ్డారు. కొత్త పెన్షన్ విధానం (సిపిఎస్)ను రద్దుచేసి, పాత పెన్షన్ పద్ధతి (ఒపిఎస్)ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రానికి సంబంధించిన ఎలాంటి విషయాన్ని అయినా బహిరంగంగా కాకుండా ఉద్యోగులతో, మేధావులతో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## జూబ్లీహిల్స్‌లో హీరో బెల్లంకొండ శ్రీనివాస్ హాల్‌చల్

**హైదరాబాద్ (పంజగుట్ట), మే 13, ప్రభాతవార్త:** సెలబ్రిటీలు అయితే ఏమయినా చేయవచ్చు.. తమను అడిగేవారు లేరనే ధీమాతో ఎలాగైనా ప్రవర్తించవచ్చని కొందరు అనుకుంటూ అభాసుపాలవుతుంటారు. ఈ కోవలోనే సినీహీరో బెల్లంకొండ శ్రీనివాస్ దురుసుగా ప్రవర్తించి అభాసుపాలయ్యాడు. మంగళవారం బెల్లంకొండ శ్రీనివాస్ జూబ్లీహిల్స్ జర్నలిస్ట్ కాలనీలో తానే స్వయంగా కారు నడుపుకుంటూ వేగంగా రాంగ్‌రూట్‌లో రాసాగాడు. ఇది గమనించి అక్కడ విధులు నిర్వర్తిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ ఎదురుగా వచ్చి ఇదేమిటని అడగడంతో కానిస్టేబుల్‌పైకి కూడా కారు దూసుకువచ్చే ప్రయత్నం జరిగింది. వెంటనే తేరుకున్న కానిస్టేబుల్ బెల్లంకొండను ఆపి ఇదేమిటని ప్రశ్నించగా హీరో మొదట దబాయించాడు. తర్వాత కానిస్టేబుల్ గట్టిగా మాట్లాడడంతో అక్కడ నుంచి కారులో జారుకున్నాడు. ఈ దృశ్యాలు రోడ్డు మీద ప్రయాణించేవారు చిత్రీకరిస్తుండడంతో శ్రీనివాస్ అక్కడనుండి వెళ్లిపోయాడు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య. చిత్రంలో నీల వెంకటేష్ తదితరులు

## లక్షా 60 వేల బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలి

### ఎంపి ఆర్.కృష్ణయ్య డిమాండ్

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 13, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న లక్షా 63వేల బిసి, ఎస్సీ, ఎస్టీ బ్యాగ్‌లాగ్ పోస్టుల భర్తీలో జాప్యం విడనాడాలని, అలాగే వివిధ శాఖల్లో రెండు రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను, టీచర్‌పోస్టులను భర్తీ చేయడానికి ప్రభుత్వాలు నోటిఫికేషన్‌లు విడుదల చేయాలని రాజ్యసభసభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. 8 రోజుల్లో ప్రభుత్వాలు చర్యలు తీసుకోకపోతే మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులను నియోజక వర్గాల్లో తిరగనీయకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు ఎపిలో విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశామని, ఆయన పూర్తిగా స్పందించారని చెప్పారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ నిరుద్యోగ జెఎసి ఛైర్మన్ నీల వెంకటేష్, ఎపి బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. దశాబ్ధ కాలంలో గ్రూప్-1 స్థాయి, గ్రూప్-2 పోస్టులలో ఎంత మంది రిటైర్ అయ్యారో, ఎంతమందికి ప్రమోషన్‌లో ఇచ్చారో లెక్కించి నిరుద్యోగులకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బిసి నాయకులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్, 1998 డిఎస్సీ నాయకులు శ్రీనివాస్ యాదవ్, సంజీవ్, భైరవ కోన, బాబాయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో బీర్లకు పెరిగిన డిమాండ్

### గతేడాదితో పోలిస్తే ఈ సంవత్సరం రెట్టింపైన అమ్మకాలు

### కొరతతో ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్న ఎక్సైజ్‌శాఖ

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** తెలంగాణలో ఎండలు మండిపోతుండటంతో మందుబాబులు చల్లని బీర్లను ఆశ్రయిస్తున్నారు.దీంతో బీర్లకు భారీ డిమాండ్ ఏర్పడటంతో వైన్ షాపుల్లో చల్లని బీర్లు దొరకడం గగనమైంది.గత ఏడాదితో పోలిస్తే ఈసారి బీర్ల అమ్మకాలు రెట్టింపు అయ్యాయని ఎక్సైజ్ శాఖ తెలిపింది.హైదరాబాద్,రంగారెడ్డి, మేడ్చల్, వికారాబాద్ జిల్లాల్లో చల్లటి బీర్లకు కొరత ఏర్పడింది.ఏప్రిల్ నెలలో మద్యం అమ్మకాల ద్వారా ప్రభుత్వానికి రూ.3,272.32 కోట్ల ఆదాయం సమకూరింది.గత కొద్ది రోజులుగా ఎండలు మండిపోతున్నాయి.వేసవి తాపానికి జనాలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు.వేడి నుంచి ఉపశమన పొందేందుకు కొంత మంది చల్లని ప్రదేశాలు, పానీయాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇక మందుబాబులయితే.. మండే ఎండల నుంచి తప్పించుకోవడం కోసం చల్లని బీర్లు తాగి చిల్లవుతున్నారు.మిగతా కాలలతో పోలిస్తే.. వేసవిలో బీర్ల వినియోగం అధికంగా ఉంటుంది.ప్రతి ఏటా బీర్లకు డిమాండ్ పెరుగుతుందే తప్ప తగ్గడం లేదు. ఇక తాజాగా తెలంగాణలో చల్లని బీర్లకు భారీ డిమాండ్ ఏర్పడటంతో.. వైన్ షాపుల్లో సహా..మార్టుల్లో చల్లని బీర్లు దొరకని పరిస్థితి నెలకొంది. మండే ఎండల నుంచి తప్పించుకోవడం కోసం.. మందు బాబులు చల్లని బీర్లను ఆశ్రయిస్తున్నారు.దీంతో గత రెండు నెలలుగా రాష్ట్రంలో బీర్ల అమ్మకాలు అనూహ్యంగా ఎరిగాయి. గత ఏడాది ఏప్రిల్‌తో పోలిస్తే ఈసంవత్సరం బీర్ల అమ్మకాలు రెట్టింపైనట్లు తెలంగాణ ఎక్సైజ్ శాఖ తెలిపింది.సాధారణంగా విస్కీ, బ్రాందీ వంటి లిక్కర్‌ను సేవించే వాళ్లు సైతం ఈ వేసవిలో చిల్ అయ్యేందుకు చల్లటి బీర్లను ఆశ్రయిస్తున్నారని అధికారులు తెలిపారు. దీంతో వీటికి ఒక్కసారిగా డిమాండ్ పెరగడంతో వైన్‌షాపులు సహా మార్టుల్లో చల్లని బీర్లు దొరకని పరిస్థితి నెలకొందంటున్నారు.వేసవి తాపం కారణంగా మందుబాబులు ఎక్కువగా బీర్లకే ఓటేస్తుండటంతో..హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, వికారాబాద్ జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో చల్లటి బీర్లకు కొరత ఏర్పడుతోంది. సాధారణ రోజుల్లో రోజుకు పది నుంచి పదిహేను కాటన్ల బీర్లను మాత్రమే రిఫ్రిజిరేటర్లలో పెట్టేవారు. ప్రస్తుత డిమాండ్ నేపథ్యంలో రోజుకు 30 నుంచి 40 కేసుల బీర్లను రిఫ్రిజిరేటర్లలో నిల్వ చేయాల్సి వస్తోంది అంటున్నారు మద్యం షాపు యజమానులకైనా సరే చిల్డ్ బీరు దొరకడం కష్టమవుతోంది.తెలంగాణ వ్యాప్తంగా ఏప్రిల్‌లో లిక్కర్ అమ్మకాల ద్వారా ప్రభుత్వానికి రూ.3,272.32 కోట్ల ఆదాయం సమకూరింది.ఈ మొత్తంలో కేవలం గ్రేటర్ జిల్లాల నుంచే రూ.1160 కోట్లకుపైగా ఆదాయం సమకూరడం గమనార్హం. ఈ లెక్కన చూస్తే.. రాష్ట్రంలో మందు బాబులు ఏరేంజ్‌లో తాగుతున్నారో అర్థం అవుతుంది.అదికాక ప్రస్తుతం రాష్ట్రంలో పెళ్లిళ్ల సీజన్ కూడా కొనసాగుతోంది.వివాహ వేడుకలు, రిసెప్షన్ల వంటి శుభకార్యాల్లో బీర్ల వినియోగం భారీగా పెరిగింది.

ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్న ఎక్సైజ్‌శాఖ : రాష్ట్రంలో బీర్లకు డిమాండ్ పెరిగి కొరత ఏర్పడటంతో ప్రత్యామ్నాయ మార్గాలు ఎక్సైజ్‌శాఖ అన్వేషిస్తోంది. ఇందులో భాగంగా బ్రీవరీలకు మూడో షిఫ్ట్‌కు అనుమతి ఇచ్చి ఉత్పత్తిని పెంచడం లేదా డిమాండ్ అధికంగా ఉండే బ్రాండ్లను కర్ణాటక, గోవా, తమిళనాడు రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకోవడం లాంటి చర్యలను ఎక్సైజ్ శాఖ చేపడుతోంది.

**ముందస్తు చర్యలకు ఆబ్కారీ శాఖ కసరత్తు**

బీరు ప్రియులు ఎక్కువగా ఇష్టపడే బ్రాండ్‌లలో ప్రధానంగా బడ్‌వైజర్, నాక్‌ఔట్, రాయల్ ఛాలెంజ్, కింగ్‌ఫిషర్, కార్ల్స్‌బర్గ్, హైవార్డ్, టుబర్గ్, కరోనా తదితర రకాలు ఎక్కువ అమ్ముడు పోతుంటాయి.రాష్ట్రంలో ఆరు బ్రీవరీ కంపెనీలు ఉన్నాయి. వీటి ద్వారా రోజుకు రెండు లక్షలు మేర బీర్లు ఉత్పత్తి చేసేందుకు అవకాశం ఉంది.

**గ్రేటర్ హైదరాబాద్ జిల్లాల వాటా ఎక్కువ**

ప్రతి సంవత్సరం బీర్ల విక్రయింలో గ్రేటర్ హైదరాబాద్‌లోని షాపులే ముందంజలో ఉన్నాయి. 2018- 19 ఆర్థిక సంవత్సరంలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 498.69 లక్షల కేసుల బీర్లు అమ్ముడు పోగా 2019- 20 సంవత్సరంలో 492.26 లక్షల కేసులు, 2020- 21 సంవత్సరంలో 273.28 లక్షల కేసుల బీర్లు అమ్ముడయ్యాయి. 2021-22 సంవత్సరం ఒక్క ఏప్రిల్ నెలలో బీర్లు 26,12,694 కేసులు అమ్ముడుపోయాయని ఎక్సైజ్ శాఖ గణాంకాలు చెబుతున్నాయి. 2022,23 సంవత్సరం జనవరి టు మార్చి నెల మధ్య 1,01,03,633 బీరు కేసులు అమ్ముడు కాగా, ఇక, ఏప్రిల్ టు జూన్ నెలలో 1,54,76,602 బీరు కేసులు, జూలై టు సెప్టెంబర్‌ల మధ్య 99,03,949 కేసులు, అక్టోబం నుంచి డిసెంబర్ నెలాఖరు నాటికి 1,03,45,925 బీరు కేసులు అమ్ముడయ్యాయి.

## బిసి కులాలపై 31లోగా అభ్యంతరాలు

### బిసి కమిషన్ వెల్లడి

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త :** బీసీ జాబితా నుంచి 2014లో తొలగించిన 26 కులాలను తిరిగి చేర్చాలనే అంశంపై, పలు కులాల పేర్ల మార్పుపై అభ్యంతరాలను ఈ నెల 31లోగా సమర్పించాలని రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఖైరతాబాద్‌లోని కమిషన్ కార్యాలయంలో కమిషన్ సభ్యులతో చర్చించి, పలు నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. పిచ్చుకుంట్ల, దొమ్మర, వీరముష్టి, బుడబుకల, తమ్మలి, కుమ్మర, రజక, మేర కులాల పేర్ల మార్పుపై ప్రభుత్వానికి నివేదికను సమర్పించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. కాగా 2014లో తెలంగాణ బీసీ జాబితాను రూపొందించే క్రమంలో 26 కులాలను తొలగించారు. వాటజాబితాలో చేర్చే అంశంపై బహిరంగ విచారణతోపాటు వినతులు, అభ్యంతరాలు స్వీకరించాలని కమిషన్ నిర్ణయించింది. ఇందుకు గాను ఈ నెల 15న నోటిఫికేషన్ జారీ చేయాలని, జూన్ 9వ తేదీ,10వ తేదీ,11వ తేదీన బహిరంగ విచారణ జరపనుంది. అలాగే ఈ నెలాఖరు 31 నుంచి జూన్ 13వరకు వినతులు స్వీకరించాలని అధికారులను ఆదేశించారు.



# ప్రతి జిల్లా కేంద్రంలో నైపుణ్య శిక్షణాకేంద్రం

## తెలంగాణను నైపుణ్య హబ్‌గా మార్చాలన్నదే మా సంకల్పం

## డిసెంబర్ 9న యంగ్ ఇండియా స్కిల్స్ వర్శిటీ శాశ్వత క్యాంపస్ ప్రారంభం : మంత్రి శ్రీధర్‌బాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, మే 13:** తెలంగాణను నైపుణ్య హబ్ హబ్ గా తీర్చి దిద్దేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ మార్గ నిర్దేశంలో రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలో నైపుణ్య శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్ పేట్ లో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణ పనుల పురోగతిని ఆయన మంగళవారం పరిశీలించారు. అనంతరం కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పనులు సకాలంలో పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. పరిశ్రమలు, విద్యాసంస్థల మధ్య ఏర్పడిన అంతరాన్ని తగ్గించి, తెలంగాణ యువతకు ఉపాధి కల్పించాలనే సంకల్పంతోనే అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీని ఏర్పాటు చేశామని వివరించారు. తెలంగాణ యువతలో ప్రతి కొదవలేదని, కొంచెం సానబెడితే అద్భుతాలు సృష్టిస్తారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో ఓవైపు పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహిస్తూనే మరోవైపు తెలంగాణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తొలిదశలో భాగంగా స్కిల్స్ యూనివర్సిటీ శాశ్వత క్యాంపస్‌లో అకడమిక్ బ్లాక్, ప్రయోగశాలలు, వసతి గృహాలు, వైస్ ఛాన్సలర్ కార్యాలయాలను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. వీటిని ఈ ఏడాది డిసెంబర్ 9న లాంఛనంగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తునామన్నారు. ప్రస్తుతం స్కిల్స్ యూనివర్సిటీలో సంబంధిత దిగ్గజ సంస్థల భాగస్వామ్యంతో ఫార్మా, రిటైల్, లాజిస్టిక్స్, ఏవియేషన్ అండ్ ఎయిర్‌పోర్ట్ మేనేజ్మెంట్ కోర్సులను అందిస్తున్నామన్నారు.

# ఈతకు వెళ్లి ఐదుగురు చిన్నారుల గల్లంతు

## కడప జిల్లా మల్లేపల్లిలో విషాదం

**రాజంపేట అర్బన్, మే13, ప్రభాతవార్త:** వేసవి సెలవులను ఎంజాయ్ చేసేందుకు వచ్చిన ఐదుగురు చిన్నారులు ఓ చెరువులో గల్లంతైన విషాదకర సంఘటన కడప జిల్లా బ్రహ్మంగారి మఠం మండలం మల్లేపల్లి గ్రామంలో జరి గింది. మంగళవారం మధ్యాహ్నం జరిగిన ఈ సంఘటనతో గ్రామంలో విషాదం నెలకొంది. గల్లంతైన చిన్నారుల కోసం పెద్దఎత్తున గాలింపు జరుగుతోంది. గజఈతగాళ్లతో అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలాన్ని చేరుకొని గాలిస్తున్నారు. పోలీసులు ప్రత్యేక యంత్రాన్ని పిలిపించి గాలింపు కోసం ముమ్మరంగా ప్రయ త్నాలు చేస్తున్నారు. వేసవి సెలవుల కోసం తమ అవ్వగారి ఊరైన మల్లేపల్లికి ఆళ్లగడ్డ మండలం బోధన గ్రామానికి చెందిన చరణ్, (15), పార్థు, (12), జమ్మలమడుగు మండలం ఉప్పలపాడు చెందిన హర్ష( 12), మల్లేపల్లికి చెందిన దీక్షిత్, (12) కాశి నాయన మండలం మల్లేరు కొట్టాల గ్రామానికి చెందిన తరుణ్ యాదవ్ (10) ఐదు మంది మల్లేపల్లి చెరువులో ఈతకు దిగారు. వెళ్లిన ఐదు మంది చెరువులో గల్లంతయ్యారు. దీంతో ఈ విషయం బయటికి రాలేదు. చెరువులోకి దిగిన పిల్లల బట్టలు, చెప్పులు చెరువు ఒడ్డునఉన్న విషయాన్ని చూసిన కొందరు పిల్లలు ఏమయ్యారు అని ఆందోళనతో గ్రామంలోకి వెళ్లి చెప్పిన వెంటనే చిన్నారుల కుటుంబ సభ్యులు బంధువులు పెద్ద ఎత్తున చెరువు వద్దకు తరలివచ్చారు. దీంతో గ్రామంలో విషాదం నెలకొంది. గ్రామం మొత్తం మల్లెపల్లి చెరువు వద్దకు తరలివచ్చింది. చిన్నారుల ఆచూకీకోసం తల్లిదండ్రులు, బంధువులు కన్నీటి పర్యంతమవుతున్నారు. బ్రహ్మంగారిమఠం పోలీ సులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# బయ్యారం పెద్దచెరువును అభివృద్ధి చేస్తాం

## విద్యుత్ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన

## ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క

**బయ్యారం, ప్రభాతవార్త, మే 13:** ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. మహబూబాబాద్ జిల్లా ఇల్లందు నియోజకవర్గంలోని బయ్యారం మండలం లక్ష్మీ ౖనరసింహాపురంలో 33/11 కె వి విద్యుత్ సబ్ స్టేషన్ కు మంగళవారం భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. అనంతరం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన లక్ష్మి ౖ నర్సింహాపురం,గంధంపల్లి ప్రజా బహిరంగ సభలో ఉప ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజలపై ఒక్క రూపాయి భారం మోపకుండా వేల కోట్లతో సంక్షేమ పథకాలు తీసుకువస్తున్నాం అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకురాబోతున్నట్లు తెలిపారు. గిరిజన నియోజకవర్గాల్లో అదనంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని వివరించారు. అటవీ హక్కుల చట్టం కింద ప్రభుత్వ హయాంలో పట్టాలు పొందిన గిరిజన రైతులు సాగు చేసుకునేందుకు వీలు కల్పించదని అన్నారు. గిరిజన రైతులకు భరోసా కల్పించేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని ఈనెల 18న నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట లోని చెంచు కాలనీలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభించబోతున్నాం అని వివరించారు. ఈ నెల 18న ఇందిరా గిరి జల సౌర వికాసం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారు. గిరిజన నియోజకవర్గాల్లో అదనంగా ఇందిరమ్మ ఇల్లు ప్రతి పథకం ప్రజల మంచి కోసం తీసుకొస్తున్న ప్రజా ప్రభుత్వం అని ప్రజలు గమనించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కోరారు. ఈ పథకం కింద 12,500 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి మూడు నెలలకు గిరిజనులకు ఆదాయం వచ్చేలా ఉద్యానవన శాఖతో ప్రణాళికలు సిద్ధం చేసినట్టు వివరించారు. ఈ పథకం కింద ప్రతి గిరిజన రైతుకు సోలార్ విద్యుత్ పంపుసెట్టు, స్ప్రింక్లర్లు, అవకాడో, పామ్ ఆయిల్ వంటి మొక్కలు ఉచితంగా అందజేస్తాం అన్నారు. ప్రత్యేక రాష్ట్రం వస్తే మన జీవితాలు మెరుగవుతాయి, దేశంలోనే గొప్ప రాష్ట్రంగా తెలంగాణ ఎదుగుతుందని పోరాటం చేశామని గుర్తు చేశారు. వనరులు, ఆర్థిక సంపద తెలంగాణ ప్రాంత ప్రజలు వాడుకుంటే వారికి మేలు జరుగుతుందని సోనియాగాంధీ సారధ్యంలోని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రత్యేక రాష్ట్ర బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేసిందని అన్నారు. మన రాష్ట్రానికి మేలు చేయాలన్న తలంపుతో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ నిరంతరం కృషి చేస్తుంది అన్నారు.

ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశాం, 22,500 కోట్లు ఖర్చు చేసి 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించబోతున్నాం, గిరిజన నియోజకవర్గాల్లో ఘనంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. ఈ పథకం దేశ చరిత్రలోనే ఓ రికార్డు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఇంటికో ఉద్యోగం అని 10 సంవత్సరాల కాలంలో ఒక్కసారి కూడా గ్రూప్ వన్ పరీక్ష నిర్వహించలేకపోయారు, కానీ మేం అధికారంలోకి రాగానే సర్వీస్ కమిషన్ ప్రక్షాళన చేసి గ్రూప్ వన్ పరీక్షను విజయవంతంగా నిర్వహించాం, ఏడాదిన్నర కాలంలో 57 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసాం. ఇంకో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నాం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలతోపాటు యువతను ఆర్థికంగా ప్రోత్సహించేందుకు తొమ్మిది వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం అనే స్వయం ఉపాధి పథకాన్ని తీసుకు వచ్చాం. 5 లక్షల మంది నిరుద్యోగులు వారి కాళ్లపై వారు నిలబడేలా ప్రోత్సహించేందుకు తొమ్మిది వేల కోట్ల నిధులు ఖర్చు చేయనున్నాం. జూన్ 2న నిరుద్యోగ యువకులకు రాజీవ్ యువ వికాసం శాంక్షన్ లెటర్లు అందజేస్తాం అన్నారు. రైతు భరోసా పథకానికి మరో రెండు వేలు అదనంగా జోడించి అందజేస్తున్నాం అన్నారు. ప్రజా ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీని మొదటి ఏడాదిలోనే చేసింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతు రుణమాఫీ కోసం 21,500 కోట్లు ఖర్చు చేసాం అన్నారు. 13వేల కోట్లు ఖర్చు చేసి 90 లక్షల కుటుంబాలకు ఒక్కొక్కరికి ప్రతినెల 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం అని డిప్యూటీ సీఎం అన్నారు. 200 యూనిట్ల లోపు వాడుకునేవారికి ఉచితంగా విద్యుత్తు సరఫరా చేస్తున్నాం అందుకు సంబంధించిన బిల్లును రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖకు చెల్లిస్తుందని ఈ పథకం ద్వారా ప్రతి గ్రామంలో 80 నుంచి 90 శాతం మంది కరెంటు బిల్లులు చెల్లించాల్సిన అవసరం లేకుండా పోయింది అన్నారు. రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్తు అందిస్తూ వారి తరఫున 12,500 కోట్ల రాష్ట్ర ప్రభుత్వమే విద్యుత్ సంస్థలకు చెల్లిస్తుంది అన్నారు. నీటిపారుదల ప్రాజెక్టులను మేము రాగానే ఆరు నెలల్లో



పూర్తి అయ్యేవి, మూడు సంవత్సరాల్లో పూర్తి అయ్యేవి గుర్తించి నిధులు కేటాయించి వాటిని పూర్తి చేసే పనిలో పడ్డాం అన్నారు. రాబోయే రోజుల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు తెలిపారు. బయ్యారం పెద్ద చెరువు అభివృద్ధికి సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు. గంధంపల్లిలోని ఇందిరమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించి ప్రజలకు అంకితం చేశారు. గంధం పల్లి ఊరకుంట చెరువును మినీ ట్యాంక్ బండ్ గా మార్చే అవకాశాలను పరిశీలించి అభివృద్ధి చేస్తానని తెలిపారు. నియోజకవర్గంలో కానీ మండలంలో కానీ పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఒక దరఖాస్తు ఇస్తే దాని పరిష్కరించేందుకు ముందు ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్, వైరా ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, విద్యుత్ సిఎండి వరుణ్ రెడ్డి, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

# టిటిడిలో రేపటి నుంచి మళ్లీ సిఫార్సు లేఖలపై దర్శనాలు

**తిరుమల, మే 13ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి విఐపి బ్రేక్ దర్శనాలతోబాటు ఆర్జితసేవల దర్శన టిక్కెట్ల జారీకి ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలు తిరిగి పునరుద్దరిస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ పునరుద్ధరణ రేపటినుండి (ఈనెల 15వతేదీ) అమలులోకి వస్తుండగా భక్తులకు దర్శనాలు 16వతేదీ శుక్రవారం నుండి పున:ప్రారంభమవుతా యని టిటిడి ప్రకటించింది. అయితే శుక్రవారం శ్రీవేంకటేశ్వరస్వామి మూలవిరాట్టుకు అభిషేకసేవ నిర్వహించిన అనంతరం ఉదయం 8గంటలకు విఐపి బ్రేక్ దర్శనాలు అనుమతిస్తారు వారంలో గురువారం రోజుకూడా ఇదే సమయం అమలవు తుంది. మిగిలిన రోజుల్లో ఉదయం 5.30 గంటలనుండి 7.30గంటలలోపే విఐపి జనరల్ బ్రేక్ ముగించి ఆ తరువాత సామాన్యభక్తులను అనుమతిస్తారు. ఇక శ్రీవాణి బ్రేక్‌దర్శనాలు ఉదయం 10గంటలకు, దాతల దర్శనాలు ఉదయం 10.30గంటలకు, టిటిడి ఉద్యోగులు వారి కుటుంబసభ్యులు, విశ్రాంత ఉద్యోగులుకు ఉదయం 11గంటలకు బ్రేక్ దర్శనాలు అమలవుతాయి. ఈ నూతన దర్శనాల వేళలు ఈనెల 1వతేదీ నుండి అమల్లోకి వచ్చిన విషయం విదితమే. సరాసరి రోజువారీగా 2వేల వరకు బ్రేక్ దర్శనాలు టిక్కెట్లు జారీఅయ్యాయి. వేసవిసెలవులు ఆరంభంతో సామాన్యభక్తుల రద్దీ విపరీతంగా పెరగడంతో ముందస్తుగా ప్రస్తుత టిటిడి బోర్డు, టిటిడి ఉన్నతాధికారులు జులై 15వరకు పూర్తిగా సిఫార్సు లేఖలపై విఐపి బ్రేక్‌దర్శనాలు, ఆర్జితసేవల టిక్కెట్లు జారీనిలుపుదల చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. అయితే గత వారంరోజులుగా తిరుమలలో భక్తుల రద్దీ తగ్గుముఖం పట్టడం వెనుక కారణాలు ఏమైనా సిఫార్సు లేఖలు రద్దుచేయడంతోనేననే భావన టిటిడి బోర్డు దృష్టికి చేరింది. దీంతో ప్రభుత్వం నుండి, దేవాదాయశాఖమంత్రి ఆనం రామనారాయణరెడ్డి కూడా విఐపి బ్రేక్ దర్శనాలు పునరుద్దరించాలని టిటిడి అధికారులకు ఆదేశాలిచ్చారు. దీంతో చేసేదిలేక టిటిడి అధికారులు కూడా రేపటి నుండి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలు అనుమతించి ,వాటికి విఐపి బ్రేక్ దర్శనాలతోబాటు 300 రూపాయలు ఎస్ఇడి దర్శనాలు, కల్యాణోత్సవం టిక్కెట్లు జారీచేయనున్నారు.

**టిటిడి బోర్డు అత్యుత్సాహమేనా!:** ఆపదమొక్కులవాడు..అనాధరక్షకుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం ఏడాదంతా సాధారణ రోజుల్లోకూడా 90వేలమంది భక్తుల సంఖ్య తగ్గడంలేదు. ఇక వారాంతం శుక్ర, శని, ఆదివారాల్లో మూడు రోజులు లక్షమందివరకు చేరుకుంటారు. అలాంటిది ప్రతి ఏడాది దేశవ్యాప్తంగా ఏప్రిల్ 15నుండి జులై 15వరకు వేసవిసెలవులు రద్దీ ప్రభావం తిరుమలను తాకుతుంది. రోజుకు లక్షమందివరకు భక్తులు వస్తుంటారు. 50వేలమంది భక్తుల రద్దీ పెరిగితే క్యూలైన్లు ఆలయం వెలుపలకు చేరి కిలోమీటర్లు దూరం వెలుపలే కొనసాగుతాయి. సామాన్యభక్తులు గంటలగంటలు నిరీక్షణ కనిపిస్తుంది.

గతంలో వేసవిసెలవుల రద్దీతో వారాంతం శుక్ర, శని, ఆదివారాల రోజుల్లోమాత్రమే సిఫార్సు లేఖలు రద్దుచేసేవారు. అయితే ఈ ఏడాది అందుకు భిన్నంగా టిటిడి బోర్డు నిర్ణయం తీసుకుంది. వేసవిసెలవుల్లో పూర్తిగా జులై 15వరకు సిఫార్సు లేఖలు స్వీకరించరాదని, దర్శనాలు జారీ ఉండదని అత్యుత్సాహంతో ప్రకటించారు. అయితే మేనెల 1వతేదీ నుండి భారత్ , పాక్ మధ్య ఉద్రిక్తతలతో తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య క్రమేణా తగ్గింది. అంతేగాక సామాన్యభక్తులు తిరుపతిలోని ఆఫ్‌లైన్ కౌంటర్లలో జారీచేసే 20వేలవరకు టైమ్‌స్లాట్ టోకెన్లు అందుకుని అదే రోజు తిరుమలకు వస్తున్నారు. టిటిడి కూడా ఒకడుగు ముందుకేసి నిర్దేశిత దర్శన సమయానికి క్యూలైన్లోకి చేరుకోవాలని ప్రకటించడం కూడా భక్తుల తగ్గుముఖం పట్టిందనేది టిటిడి వర్గాల అభిప్రాయం. మేనెల 1వతేదీ నుండి 13రోజులు తిరుమలకు చేరుకన్న భక్తుల సంఖ్యను గమనిస్తే సోమవారం రాత్రివరకు 8,69,784మంది భక్తులు అన్ని రకాల టిక్కెట్లతో దర్శనం చేసుకున్నారు. కానుకల ద్వారా హుండీకి 38.80కోట్లు రూపాయలు ఆదాయం లభించింది. వేసవిసెలవుల్లో ఈ రద్దీ విపరీతంగా ఉంటుంది. మరీ భక్తుల రద్దీ తగ్గడంతో టిటిడి కూడా అనూహ్యంగా నిర్ణయం తీసుకుని రెండు తెలుగురాష్ట్రాలకు చెందిన ప్రజాప్రతినిధులు ఎంపిలు, ఎంఎల్‌సిలు, ఎంఎల్ఎల సిఫార్సు లేఖలపై బ్రేక్ దర్శనాలు జారీ చేస్తామని ప్రకటించింది. ఇదీ కొంతవరకు భక్తుల్లో ఆనందం కలిగించే విషయం.

ఇదిలా ఉండగా ఇప్పుడు వెంకన్న దర్శనం కోసం తిరుమలకు వచ్చే భక్తులకు సకాలంలో, త్వరగా స్వామివారి దర్శనం కల్పించేందుకు టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. సుపథం ప్రవేశ మార్గం, ప్రత్యేక ప్రవేశ దర్శనాలు క్యూలైన్లు, టైమ్‌స్లాట్ ఎస్ఎస్‌డి, దివ్యదర్శనం క్యూలైన్లలో భక్తులను ఆయా సమయానికి అనుమతించాలనేది ఆలోచన చేస్తున్నారు. వీలైనంత వరకు క్యూలైన్లను నియంత్రించి భక్తులకు సంతోష, సాఫీగా దర్శనం చేయించాలనేది చూడనున్నారు.





# నదిలో శవమై తేలిన పద్మశ్రీ పురస్కారగ్రహీత

**మైసూరు, మే 13:** ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త, పద్మశ్రీ పురస్కార గ్రహీత, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసీఏఆర్) మాజీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సుబ్బన్న అయ్యప్పన్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. కొన్ని రోజుల క్రితం అదృశ్యమైన ఆయన శ్రీరంగపట్నం సమీపంలోని కావేరీ నదిలో శవమై తేలారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మైసూరులో తన భార్యతో కలిసి నివసిస్తున్న డాక్టర్ అయ్యప్పన్ ఈ నెల 7వ తేదీ నుంచి కనిపించకుండా పోయారు. ఈ క్రమంలో శనివారం (10న) శ్రీరంగపట్నంలోని సాయి ఆశ్రమం వద్ద కావేరీ నదిలో ఒక మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఆదివారం సాయంత్రం ఆ మృతదేహాన్ని డాక్టర్ అయ్యప్పన్‌దిగా అధికారులు నిర్ధారించారు. ఆయన ఉపయోగించిన స్కూటర్ కూడా నది ఒడ్డున గుర్తించారు. శ్రీరంగపట్నం పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. భారతదేశంలో నీలి విప్లవం (ఆక్వాకల్చర్) ప్రధాన రూపకర్తలలో ఒకరుగా డాక్టర్ అయ్యప్పన్‌కు విశేష గుర్తింపు ఉంది. చేపల పెంపకంలో నూతన, మెరుగైన పద్ధతులను ఆయన ఆవిష్కరించారు. ఇది దేశ వ్యాప్తంగా చేపల పెంపకం, ఉత్పత్తి విధానాలను సమూలంగా మార్చివేసింది. ఆయన కృషి గ్రామీణ ప్రాంత ప్రజల జీవనోపాధిని మెరుగుపరచడమే కాకుండా ఆహార వ్యవస్థలను బలోపేతం చేసింది. తీరప్రాంత, లోతట్టు ప్రాంతాల్లో ఉత్పాదకతను పెంచడంలో కీలక పాత్ర పోషించింది. ఈ విశేష సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయనను 2022లో పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది.

# సిబిఎస్ఈ 2025 పదవ తరగతి ఫలితాల్లో ఆల్ ఇండియా టాపర్‌గా శ్రీచైతన్య

**శ్రీచైతన్య స్కూల్ 498 టాప్ మార్కులతో ఆలిండియా నెం.1గా మళ్లీ రికార్డు**

**అత్యధిక బ్రాంచీలు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత**

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త :** శ్రీచైతన్య స్కూల్ కలిగిన మెజారిటీ రాష్ట్రాలలో స్టేట్ టాప్ మార్కులతో పాటు అత్యధిక యావరేజ్ మరియు పాస్ పర్సంటేజ్‌తో ఆలిండియాలోనే కాదు ఆయా రాష్ట్రాలలో కూడా మేమే నెం.1 గా ఉన్నామని శ్రీ చైతన్య స్కూల్ డైరెక్టర్ సీమ తెలిపారు. అదేవిధంగా టాప్ మార్కులలో గాని, ఉత్తీర్ణత శాతంలోగాని, సగటు మార్కులలోగాని భాతరదేశంలోని మరి ఏ ఇతర విద్యాసంస్థ శ్రీచైతన్య సాధించిన ఫలితాలను సాధించలేకపోయాయని ఆమె తెలిపారు. ఇటీవల విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 1వ ర్యాంకుతో పాటు 100లోపు ర్యాంకులు 19 మంది శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు సాధించారని ఆమె తెలిపారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ, రీసెర్చ్ ఓరియెంటెడ్ టీచింగ్ మెథడాలజీ, సిఐ-ఓఐపియల్, సి-ఐపియల్, యమ్.పి.యల్, సి-బ్యాచ్, యస్-బ్యాచ్, టెక్నో వంటి పటిష్టమైన అకడమిక్ ప్రోగ్రామ్స్, మైక్రో లెవల్ టీచింగ్ సిస్టమ్ మరియు అంకిత భావంతో పనిచేసే అధ్యాపకుల వలన మాత్రమే ఇలాంటి అద్భుత ఫలితాలు సాధ్యమవుతన్నాయని శ్రీ చైతన్య స్కూల్ డైరెక్టర్ సీమ తెలిపారు. ఇంతటి అనితర సాధ్యమైన విజయానికి కారణమైన విద్యార్థులకు, తల్లిదండ్రులకు మరియు అధ్యాపక బృందానికి శ్రీ చైతన్య విద్యాసంస్థల మరో డైరెక్టర్ నాగేంద్ర అభినందనలు తెలిపారు.

# ఔను.. మా సైనికులు 11 మంది చనిపోయారు

## ఎట్టకేలకు ఒప్పుకున్న పాకిస్థాన్

**ఇస్లామాబాద్, మే 13:** పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్థాన్‌ల మధ్య వరుసగా నాలుగు రోజుల పాటు దాడులు జరిగాయి. ఈ దాడుల్లో 11 మంది సైనికులు మరణించారని పాకిస్థాన్ సైన్యం వెల్లడించింది. మరో 78 మంది తీవ్రంగా గాయపడ్డారని తెలిపింది. వీరిలో సైనికులతో పాటు ఎయిర్ ఫోర్స్ సిబ్బంది సైతం ఉన్నారని పాకిస్థాన్ ఆర్మీ వివరించింది. గాయపడిన వారు వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని చెప్పింది. ఈ మేరకు పాకిస్థాన్ ఆర్మీ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేసింది. పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా సైనిక దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో దాదపు 100 మందికిపైగా ఉగ్రవాదులు హతమయ్యారు. అలాగే ఆ ప్రాంతంలో ఉగ్రవాదులకు సంబంధించిన మౌలిక సదుపాయాలను సైతం ధ్వంసం చేసింది. ఈ నేపథ్యంలో భారత్‌లోని పాకిస్థాన్ సరిహద్దునున్న రాష్ట్రాలకు చెందిన జిల్లాలపై పాకిస్థాన్ డ్రోనులు, క్షిపణులతో దాడులకు దిగింది. ఈ దాడులను భారత్ తిప్పికొట్టింది. దాదాపు నాలుగు రోజుల పాటు ఇరు దేశాల మధ్య ఉద్రిక్తల నడుమ శనివారం సాయంత్రం అంటే ఈనెల 10వ తేదీ ఇరు దేశాలు కాల్పుల విరమణ ఒప్పందాన్ని అంగీకరించాయి. అయితే ఆ కొద్ది సేపటికి పాకిస్థాన్ మళ్లీ భారత్ భూభాగంలోని సైనిక స్థావరాలపై కాల్పులకు తెగబడింది. అనంతరం మళ్లీ అంటే సోమవారం రాత్రి సాంబా సెక్టార్‌లో కాల్పులకు తెగబడింది. ఏప్రిల్ 22వ తేదీ జమ్మూ కశ్మీర్ అనంతనాగ్ జిల్లాలోని పహల్గాంలో పర్యాటకులే లక్ష్యంగా ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 26 మంది మరణించారు. దీని వెనుక పాకిస్థాన్ ఉందనే బలమైన సాక్ష్యాలను భారత్ సంపాదించి.. ప్రపంచ దేశాల ముందు ఉంచింది. మరోవైపు.. పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది. అలాగే పాకిస్థాన్ సైతం అదే రీతిలో భారత్‌కు వ్యతిరేకంగా పలు నిర్ణయాలు తీసుకుంది. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తత వాతావరణం నెలకున్నాయి.

# సిబిఎస్ఇ 10,12వ తరగతి ఫలితాల్లో నేషనల్ టాపర్‌గా నారాయణ స్కూళ్లు

**10వ తరగతిలో 500 మార్కులకు 498, 498, 498 వంటి టాప్ మార్కులతో ఆధిపత్యం కొనసాగించిన నారాయణ**

**12వ తరగతిలో 500 మార్కులకు 495, 495, 493, 493 వంటి మార్కులు సాధించిన నారాయణ విద్యార్థులు**

**అత్యధిక బ్రాంచీల్లో 100 శాతం పాస్ పర్సంటేజ్**




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, మే 13:** సిబియస్ఈ-2025 ఫలితాల్లో మరో మారు నారాయణ జైతయాత్ర కొనసాగింది. అత్యుత్తమ మార్కులతో అగ్రస్థానం కైవసం చేసుకుంది. 10వ తరగతిలో 500 మార్కులకుగాను 498(స్పందన ఎ.ఎం), 498(త్రిష ఘోష్), 498(పార్థ్ బన్సల్), 497(అధిథి ఎస్.)497(యువరాజ్ నితిన్ నాయక్), 497 (హరిణి ఎం.)496 (ఎస్.కె.వివేష్), 496(దృవిక), 496(అన్విలుని యా), 496(పునిత్ వర్మ) వంటి టాప్ మార్కులతో సంచలనం సృష్టించారు. 12వ తరగతిలో 500 మార్కులకుగానూ 495(ఎస్.వాఖిన్), 495(రేయాన్ష్ డి.), 493 (ఎ.సాయి రాఘవ కౌషిక్), 493(అనీషా దాస్), 492, 492,492,491, 491,491, 491, 490,490, 490,490, 490,490 వంటి మార్కులతో నారాయణ విద్యార్థులు తమ హవా కొనసాగించారని నారాయణ విద్యా సంస్థల డైరెక్టర్ డా.పి.సింధూర నారాయణ, పి.శరణి నారాయణ తెలిపారు. 10వ తరగతిలో మొత్తం 17గురు విద్యార్థులు 495పైగా మార్కులను 111 మంది 490పైగా మార్కులను సాధించారు. ఓవరాల్ పాస్ పర్సంటేజ్ 99.6శాతంగా ఉందన్నారు. అలాగే 12వ తరగతి ఫలితాల్లో ఇద్దరు 495 పైగా మార్కు లను, 490పై మార్కులను 17 మంది, 485 పైగా మార్కులను 51 మంది, 480పైగా మార్కు లను 113 మంది సాధించారు. దాదాపు 41 బ్రాంచీలలో 100శాతం ఫలితాలు సాధించినట్లు తెలిపారు. పరీక్ష ఏదైనా నారాయణ విజయపరంపర కొనసాగు తోందన్నారు. డైరెక్టర్ సింధూర నారాయణ మాట్లాడుతూ ఈ రికార్డును నారాయణ 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్ ద్వారా సాధించినట్లు తెలిపారు. శరణి నారాయణ మాట్లాడుతూ ఈ ఫలితాలు నారాయణ పటిష్ట ప్రణాళికకు, ఉపాధ్యాయుల అకుంఠిత దీక్షకు నిదర్శనంగా నిలుస్తోందన్నారు.

# బుర్కినాఫాసోలో మళ్లీ భీకర దాడులు

## వందమందికిపైగా సైనికులు మృతి

**ఔగాడౌగె(బుర్కినాఫాసో), మే 13:** పశ్చిమాఫ్రికా దేశమైన బుర్కినా ఫాసోలో జిహాదీ ఉగ్రవాదులు మరోసారి రెచ్చిపోయారు. దేశ ఉత్తర ప్రాంతంలో అల్‌ఖైదా అనుబంధ సంస్థ జమాత్ నస్ర్ అల్‌ఇస్లాం వల్‌ముస్లిమీన్ (జేఎన్ఐఎం) జరిపిన భీకర దాడిలో వంద మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఆదివారం తెల్లవారుజామున జరిగిన ఈ దాడిలో మరణించిన వారిలో అత్యధికులు సైనికులే కావడం గమనార్హం. ఉత్తర బుర్కినా ఫాసోలోని కీలకమైన జిబో పట్టణంతో పాటు అక్కడి సైనిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకున్న ఉగ్రవాదులు ఆదివారం ఉదయం 6 గంటల సమయంలో ఏకకాలంలో దాడులకు తెగబడ్డారు. బుర్కినా ఫాసోలో తీవ్రంగా ప్రభావితమైన వర్గాలతో సంప్రదింపులు జరుపుతున్న ఓ సహాయక కార్యకర్త ఈ విషయాన్ని తెలిపారు. ఈ దాడిలో తన తండ్రి కూడా మరణించినట్టు ఆ ప్రాంతానికి చెందిన ఓ విద్యార్థిని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతీకార చర్యలకు భయపడి వీరిద్దరూ తమ వివరాలు వెల్లడించడానికి నిరాకరించారు. సాహెల్ ప్రాంతంలో చురుకుగా వ్యవహరిస్తున్న జేఎన్ఐఎం ఈ దాడికి తామే బాధ్యత వహిస్తున్నట్టు ప్రకటించుకుంది. బుర్కినా ఫాసో వైమానిక దళాన్ని పక్కదారి పట్టించేందుకు జేఎన్ఐఎం ఉగ్రవాదులు ఏకకాలంలో ఎనిమిది ప్రాంతాలపై దాడులు చేశారని సదరు సహాయక కార్యకర్త వివరించారు. ప్రధాన దాడి జిబో పట్టణంలో జరిగిందని, తొలుత పట్టణంలోని అన్ని ప్రవేశ మార్గాలను తమ ఆధీనంలోకి తీసుకున్న ఉగ్రవాదులు ఆ తర్వాత సైనిక శిబిరాలపై, ముఖ్యంగా స్పెషల్ యాంటీటెర్రరిస్ట్ యూనిట్ క్యాంప్‌పై విరుచుకుపడ్డారని ఆయన తెలిపారు. గతంలో జిబోపై జరిగిన దాడులను భద్రతా దళాలు విజయవంతంగా తిప్పికొట్టినప్పటికీ, ఈసారి మాత్రం ఉగ్రవాదులు ఎలాంటి వైమానిక ప్రతిఘటన లేకుండా గంటల తరబడి ఆ ప్రాంతాల్లో బీభత్సం సృష్టించారని ఆన్‌లైన్‌లో పోస్ట్ చేసిన వీడియోలను అధ్యయనం చేసిన స్వతంత్ర విశ్లేషకుడు చార్లీ వెర్బ్ పేర్కొన్నారు.

# ‘తమ్ముడు’ నుంచి ‘మూడ్ ఆఫ్ తమ్ముడు’ విడుదల

ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో నితిన్ హీరోగా శ్రీరామ్ వేణు దర్శకత్వంలో రూపొందుతున్న ప్రతిష్టాత్మక చిత్రం తమ్ముడు. ఈ చిత్రంలో లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జూలై 4న ఈ సినిమాను రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా మూడ్ ఆఫ్ తమ్ముడు అంటూ సినిమాలోని పాత్రల్ని పరిచయం చేశారు. ఈ చిత్రంలోని ఇంపార్టెంట్ పాత్రలని, కారెక్టర్ నేమ్స్‌ను రివీల్ చేస్తూ వదిలిన ‘మూడ్ ఆఫ్ తమ్ముడు అందరినీ ఆకట్టుకునేలా ఉంది. మూడ్ ఆఫ్ తమ్ముడు విషయానికి వస్తే ఇందులో సప్తమి గౌడ రత్న అనే పాత్రలో, స్వసిక గుత్తి అనే కారెక్టర్‌లో కనిపించబోతోన్నారు. ఇక సౌరభ్ సచ్ దేవ్ అగర్వాల్ పాత్రను పోషిస్తున్నారు. చిత్రగా వర్ష బొల్లమ్మ, ఝాన్సీ కిరణ్మయిగా లయ కనిపించబోతోన్నారు. మూడ్ ఆఫ్ తమ్ముడు అంటూ ఒక్కొక్కరి పాత్ర ఎలా ఉంటుందో హింట్ ఇచ్చారు. కథను కూడా కాస్త రివీల్ చేసినట్టు అనిపిస్తోంది. మూడ్ ఆఫ్ తమ్ముడు చివర్లో నితిన్ ఎంట్రీ, బాణం వదిలిన తీరు అద్భుతంగా ఉంది. మూడ్ ఆఫ్ తమ్ముడు కోసం అజనీష్ లోకనాథ్ ఇచ్చిన ఆర్ఆర్ గూస్ బంప్స్ తెప్పించేలా ఉంది. నెవ్వర్ బిఫోర్ అనే రేంజ్‌లో అజనీష్ తన బీజీఎంతో ‘మూడ్ ఆఫ్ తమ్ముడ్ని ఆకాశమంత ఎత్తులో నిలబెట్టేశాడు. కేవీ గుహన్ విజువల్స్, కెమెరా వర్క్ కూడా ఎలా ఉండబోతోందో ఈ మూడ్ ఆఫ్ తమ్ముడు చూపించేస్తోంది. మొత్తానికి శ్రీరామ్ వేణు మాత్రం ఈ సారి తెరపై మ్యాజిక్ చేయబోతోన్నాడని ఈ ‘మూడ్ ఆఫ్ తమ్ముడ్ని చెప్పకనే చెబుతోంది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సంస్థతో హీరో నితిన్, దర్శకుడు శ్రీరామ్ వేణుకు మంచి అనుబంధం ఉందన్న సంగతి తెలిసిందే. హీరో నితిన్ దిల్, శ్రీనివాస కళ్యాణం వంటి మూవీస్ చేయగా.. దర్శకుడు శ్రీరామ్ వేణు నాని హీరోగా ఎంసీఏ, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా వకీల్ సాబ్ వంటి సూపర్ హిట్ చిత్రాలు రూపొందించారు. ఇప్పుడు ఈ ముగ్గురి కాంబినేషన్‌లో తమ్ముడు సినిమా వస్తుండటం సినీ ప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది. మూడ్ ఆఫ్ తమ్ముడ్నితో ఒక్కసారిగా మరింత హైప్ క్రియేట్ చేశారు. నటీనటులు నితిన్, లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ, స్వసిక విజయన్.



# ఎలిజబెత్ తర్వాత చరిత్ర సృష్టించిన రామ్ చరణ్

ఈ అరుదైన గౌరవం ఆయనను క్వీన్ ఎలిజబెత్2 తర్వాత ఐకానిక్ మ్యూజియంలో తమ పెంపుడు జంతువుతో నిలిచిన ఏకైక సెలబ్రిటీగా ఉన్నత స్థానంలో ఉంచింది. ఈ ఆవిష్కరణ ఎమోషనల్ మూమెంట్. లండన్‌లో జరిగిన కార్యక్రమానికి రామ్ చరణ్ కుటుంబం, సన్నిహితుల హాజరయ్యారు. వాస్తవానికి, ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ప్రకటనను వాయిదా వేయాలని భావించారు. అయితే, శాంతి నెమ్మదిగా నెలకొని, పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకోవడంతో, ఈ క్షణాన్ని ప్రపంచంతో పంచుకోవడానికి ఇది సరైన సమయం అని కుటుంబం భావించింది. 2023 ఆస్కార్ అవార్డ్స్‌లో నాటు నాటు ఆస్కార్ అవార్డు గెలుచుకున్న తొలి భారతీయ పాటగా నిలిచి చరిత్ర సృష్టించిన సందర్భంలో రామ్ చరణ్ ధరించిన బ్లాక్ వెల్వెట్ బంద్‌గళా స్టయిల్‌లో మైనపు విగ్రహం వుండటం అదిరిపోయింది. ఈ విగ్రహం ఆయన విజయాన్ని మాత్రమే కాదు, ఆయన తన పెంపుడు జంతువుతో ఉన్న బంధాన్ని కూడా తెలియజేస్తుంది. ఈ వేడుకలో రామ్ చరణ్ తండ్రి చిరంజీవి గారు భావోద్వేగంతో ప్రౌడ్ ఫాదర్‌గా మాట్లాడారు. రామ్ చరణ్ తల్లి సురేఖ, భార్య ఉపాసన కూడా ఈ వేడుకలో పాల్గొన్నారు.



ఈ విగ్రహం రామ్ చరణ్ స్టార్ డమ్‌కి, లెగసికి, మన జీవితాల్లో పెంపుడు జంతువుల ప్రత్యేకతకు గుర్తుగా నిలుస్తోంది. ఫ్యాన్స్, విజిటర్స్ మే 19 వరకు లండన్‌లో ఈ విగ్రహాన్ని చూడవచ్చు. తర్వాత విగ్రహాన్ని ప్రదర్శన కోసం మేడమ్ టుసాడ్స్ సింగపూర్‌కి తరలిస్తారు. ఈ విగ్రహం అద్భుతంగా వుందనే ప్రసంశలు వెల్లువెత్తుతు న్నాయి. దీనికి సంబధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సినీ లవర్స్, మెగా అభిమానులు మ్యాసీవ్‌గా సెలబ్రేట్ చేసుకుంటున్నారు.



నిఖితా దత్తా నయా లుక్

# చిత్రపురికాలనీలో ల్యాండ్‌మార్క్ ప్రాజెక్ట్

తెలుగు చిత్ర పరిశ్రమకు సంబంధించిన చిత్రపురి కాలనీ నూతన ప్రాజెక్ట్, భవిష్యత్ కార్యాచరణ గురించి జరిగిన కార్యక్రమంలో సభ్యులు వెల్లడించారు. త్వరలోనే భూమి పూజ ఉంటుందని అధ్యక్షుడు వల్లభనేని అనిల్ కుమార్ వెల్లడించారు. వల్లభనేని అనిల్ కుమార్ మాట్లాడుతూ, 1994లో మొదటిసారి చిత్రపురి కాలనీ అనే ప్రాజెక్టు మొదలైంది. ప్రభుత్వాలు మారుతున్నాయి, అసోసియేషన్ అధ్యక్షులు మారుతున్నారు. అనుమతుల కోసం ప్రయత్నం చేయడంలో ఎక్కడా వెనకడుగు వేయలేదు. అయితే ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షులు భరత్ భూషణ్ కలగచేసు



కున్న తర్వాతే పర్మిషన్ వచ్చిందని చెప్పడానికి గర్విస్తున్నాము. అయితే ఇప్పుడు రూ.166 కోట్లు అప్పులో ఉన్నాం. ఇక్కడ చాలా సమస్యలున్నాయి. వాటిని బయటకు చెప్పుకోలేం. కానీ ఎవరికీ ఇబ్బంది కలగకుండా పరిశ్రమలో కార్మికులు అందరికీ ఇళ్లు అందించాలనే ప్రయత్నంలో ఉన్నాం. ఆ తరుణంలో హైడ్రా వల్ల బఫర్ జోన్‌లో నాలుగున్నర ఎకరాల ల్యాండ్ కాస్త రెండు ఎకరాలు అయింది. అందులోనే ఇళ్లు నిర్మించి అందరికీ సర్దుబాటు చేయాలి. 166 కోట్లు అప్పు తీర్చాలి. ఇంకా 50 కోట్ల వర్క్ పూర్తి చేయాల్సి ఉంది. ఉన్న స్థలం ఎలా ప్లాన్ చేస్తే అందరికీ సర్దుబాటు చేయగలం, అప్పులు తీర్చగలం, పెండింగ్ వర్క్‌లు ఎలా పూర్తి చేయగలం అని అందరం కూర్చుని మాట్లాడుకుని ముందుకు వెళ్తున్నాం. ఇప్పుడు కట్టబోయే ప్రాజెక్ట్‌కు షఫైర్ సూట్ పేరుతో మొదలుపెట్టాం. పెండింగ్‌లో ఉన్నవారికి మొదటి ప్రాధాన్యత. కొత్తగా అప్లై చేసుకునే వారికి సంబంధిత అసోసియేషన్ నుంచి ధృవీకరణ పత్రాలు తీసుకొస్తే వాటిని పరిశీలించి మెంబర్‌షిప్ ఇవ్వడం జరుగుతుంది. 2013లో జరిగిన ఇబ్బందులకు కూడా మమ్మల్నే బాధ్యుల్ని చేస్తున్నారు. ఇకపై ఆ సమస్యలు లేకుండా ట్రాన్స్‌ఫరెన్స్‌గా పని చేస్తున్నాం. గతంలో ప్రాజెక్ట్ 14 ఏళ్లు పట్టింది. ఇప్పుడు ప్రాజెక్ట్ మాత్రం భూమి పూజ చేసినప్పటి నుంచి 40 నెలల్లో అన్ని ఎమినిటీస్‌తో పూర్తి చేసి ఇస్తాం. ఇదొక ల్యాండ్ మార్క్ ప్రాజెక్ట్ అవుతుంది. ఇకపై చిత్రపురిపై ఎలాంటి అపోహలు ఉండవ్వు అని అన్నారు. ఈ సందర్భంగా సి కళ్యాణ్ మాట్లాడుతూ, చిత్రపురి కాలనీ అనేది చక్కటి ఆలోచనతో వచ్చిన ప్రయత్నం. చిత్రపురి కాలనీ కోసం మనం ఎంతగానో కష్టపడ్డాము. ఇప్పుడు వెయిటింగ్‌లో ఉన్నవారికి అలాగే కొత్త వారికి కూడా ఇప్పుడు చిత్రపురి కాలనీలో సొంత ఇల్లు రాబోతున్నాయి అనే వార్త సంతోషకరం. ఈ ప్రాజెక్టు పూర్తయితే అక్కడ ఉండే ఎన్నో వేల మంది సమస్యలు పరిష్కరింపబడతాయి. ఈ సమస్యల నుండి బయటకు వచ్చేలా సహాయపడిన చదలవాడ శ్రీనివాసరావుకి ప్రత్యేక కృతజ్ఞతలు. సినిమా వాళ్ళ మీద ప్రేమతో ఆయన ముందుకు వచ్చి సహాయపడ్డారు. వేలానికి వెళ్లే సమయంలో ఆయన ఆర్థికంగా నిలబడి మనకు చిత్రపురి కాలనీ వచ్చేలా చేశారు.

# ‘శుభం’కి 3రోజుల్లో రూ.5.25 కోట్లు వసూళ్లు

స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం నిర్మాతగా భారీ సక్సెస్‌ను అందుకున్నారు. ట్రా లా లా మూవింగ్ పిక్చర్స్ అంటూ తన సొంత బ్యానర్ మీద నిర్మించిన తొలి చిత్రం శుభం. ఈ మూవీ మే 9వ తేదీన విడుదలై సక్సెస్ ఫుల్‌గా దూసుకుపోతోంది. ఇప్పటికే ఈ చిత్రానికి ఆడియెన్స్ నుంచి మంచి స్పందన లభించింది. శుభం ప్రీమియర్లకు మంచి స్పందన రావడంతో భారీ ఓపెనింగ్స్ వచ్చాయి. ఈ మూడు రోజుల్లో ఈ చిత్రానికి రూ.5.25 కోట్లు వచ్చాయి. మొదటి రోజు కంటే రెండు రోజు ఎక్కువగా వచ్చాయి. ఇలా రోజు రోజుకీ కలెక్షన్స్ పెరుగుతూనే ఉన్నాయి. ఓవర్సీస్‌లో ఆల్రెడీ 125కే వసూలు చేసింది. మంచి మౌత్ టాక్‌తో శుభం చిత్రం బాక్సాఫీస్ వద్ద సందడి చేస్తోంది. ఈ చిత్రంలో హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పేరి, శ్రియ కొంతం, శ్రావణి లక్ష్మి, షాలిని కొండేపూడి, వంశీధర్ గౌడ్ తదితరులు నటించారు. ఈ సినిమాలో సమంత అతిధి పాత్రలో మెరిసిన సంగతి తెలిసిందే.



# ‘ఆర్‌పిఒ22’లో సూర్యకుమార్‌గా ఉపేంద్ర

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని మోస్ట్ అవైటెడ్ మూవీ ‘ఆర్‌పిఒ22’తో అదరగొట్టబోతున్నారు. మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టితో సక్సెస్ అందుకున్న మహేష్ బాబు పి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం, అన్ని వర్గాల ప్రేక్షకులను కట్టిపడేసేలా హార్ట్ టచ్చింగ్ ఎంటర్టైనర్ లా వుండబోతోంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. షూటింగ్ వేగంగా జరుగుతోంది. ఇందులో హీరోయిన్‌గా భాగ్యశ్రీ బోర్సే నటిస్తున్నారు. ఈ కథలో కొత్త కోణాన్ని తెస్తూ కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర సూర్య కుమార్ పాత్రలో కనిపించబోతున్నారు. ఈ పాత్ర ప్రతి ఒక్కరు అభిమానించే సూపర్ స్టార్‌ల ప్రతినిధిగా నిలుస్తుంది. ఇవాళ విడుదలైన పోస్టర్‌లో ఆయన పాపరాజీ లైట్ల మధ్య స్టైలిష్‌గా కనిపించి, తన స్క్రీన్ ఇమేజ్‌తో అదరగొట్టారు. ఈ నెల 15న సినిమా టైటిల్ గ్లింప్స్ విడుదల కానుంది. ఈ చిత్రంలో కంప్లీట్ డిఫరెంట్ గెటప్‌లో రామ్ పోతినేని కనిపించనున్నారు. ఇప్పటి వరకు చేసిన హై వోల్టేజ్ యాక్షన్ చిత్రాలకు భిన్నంగా ఈ సినిమాతో ఆయన ఓ కొత్త అవతార్‌ని ప్రజెంట్ చేస్తోంది. దర్శకుడు మహేష్ బాబు పి ఈ కథను అద్భుతంగా మలిచారు. పాన్‌ఇండియా స్థాయిలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణం అత్యున్నత స్థాయిలో ఉండబోతోంది ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీం వర్క్ చేస్తోంది. కెమెరామెన్‌గా సిద్ధార్థ నుని కాగా వివేక్-మెర్విన్ మ్యూజిక్ అందిస్తున్నారు, నేషనల్ అవార్డ్ విన్నర్ శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్, ప్రొడక్షన్ డిజైనర్ అవినాష్ కొల్లా. ఈ డ్రీమ్ టీమ్ తో ‘ఆర్‌పిఒ22’ భారీ స్థాయిలో రూపొందుతోంది. తారాగణం: రామ్ పోతినేని, భాగ్యశ్రీ బోర్సే, రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వి.టి.వి గణేష్ తదితరులు. సాంకేతిక విభాగం: కథ స్క్రీన్‌ప్లే దర్శకత్వం: మహేష్ బాబు పి, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై. రవిశంకర్, బ్యానర్: మైత్రీ మూవీ మేకర్స్

సిఈఓ: చెర్రీ

సంగీతం: వివేక్ మెర్విన్

ఛాయాగ్రహణం: సిద్ధార్థ నుని

ఎడిటర్: శ్రీకర్ ప్రసాద్

ప్రొడక్షన్ డిజైనర్: అవినాష్ కొల్లా

పీఆర్ఓ: వంశీశేఖర్

మార్కెటింగ్: ఫస్ట్ షో.



# ‘బ్యాడ్ బాయ్ కార్తీక్’ షూటింగ్ పూర్తి

హీరో నాగశౌర్య అప్ కమింగ్ అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ బ్యాడ్ బాయ్ కార్తీక్. ఈ మూవీకి రామ్ దేశినా (రమేష్) దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ వైష్ణవి ఫిల్మ్స్ బ్యానర్‌పై శ్రీనివాసరావు చింతలపూడి నిర్మిస్తున్నారు. నాగ శౌర్య క్యారెక్టర్ ఇంటెన్స్ నేచర్‌ని ప్రజెంట్ చేసిన ఈ సినిమా ఫస్ట్ లుక్‌కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుంది. సైమల్టేనియస్‌గా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేస్తారు. ఈ చిత్రంలో నాగశౌర్య జోడిగా విధి హీరోయిన్‌గా నటిస్తోంది. సముద్రఖని, సీనియర్ నరేష్, సాయికుమార్, వెన్నెల కిషోర్, మైమ్ గోపి, శ్రీదేవి విజయ్ కుమార్, వెన్నెల కిషోర్ వంటి ప్రముఖ తారాగణం కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ రసూల్ ఎల్లోర్ డీవోపీగా పని చేస్తున్నారు. సంగీత దర్శకుడు హారిస్ జయరాజ్ తెలుగు సినిమాకు కమ్ బ్యాక్ ఇస్తూ మ్యూజిక్ కంపోజ్ చేస్తున్నారు. రామాంజనేయులు ఆర్ట్ డైరెక్టర్ కాగ, కోటగిరి వెంకటేశ్వరరావు ఎడిటర్. నటీనటులు: నాగ శౌర్య, విధి, సముద్రఖని, సీనియర్ నరేష్, సాయికుమార్, మైమ్ గోపి, శ్రీదేవి విజయ్ కుమార్, వెన్నెల కిషోర్, బ్రహ్మాజీ, పృథ్వీ, అజయ్, ప్రియ, నెల్లూరు సుదర్శన్, కృష్ణుడు, చమక్ చంద్ర, శివన్నారాయణ, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: రామ్ దేశిన (రమేష్), నిర్మాత: శ్రీనివాసరావు చింతలపూడి, బ్యానర్: శ్రీ వైష్ణవి ఫిల్మ్స్, డీవోపీ: రసూల్ ఎల్లోర్

సంగీతం: హారిస్ జైరాజ్


ఆర్ట్: రామాంజనేయులు

ఎడిటర్: కోటగిరి వెంకటేశ్వరరావు

ఫైట్స్ సుప్రీమ్ సుందర్, పృథ్వి


కొరియోగ్రాఫర్స్: రాజు సుందరం, శోబి మాస్టర్, విజయ్ పోలంకి, శిరీష్

లిరిక్స్: చంద్రబోస్, రామజోగయ్య శాస్త్రి.



# బాలీవుడ్‌లో శ్రీలీల బ్యాక్ టూ బ్యాక్

శ్రీలీల బాలీవుడ్‌లో బ్యాక్ టూ బ్యాక్ ఛాన్సులందుకుంటుంది. ఒక్క సినిమా రిలీజ్ అవ్వకుండానే మరో రెండు చిత్రాలకు సైన్ చేసిందంటే? అమ్మడు జోరు అక్కడ ఏ రేంజ్ లో కొనసాగుతుందో చెప్పాల్సిన పనిలేదు. ప్రతిష్టాత్మక హిట్ ఫ్రాంచైజీ ఆషీకీ3తో ఎంట్రీ ఇస్తుంది. ఇందులో కార్తీక్ ఆర్యన్‌కి జోడీగా నటిస్తోంది. ఆషీకి నుంచి రిలీజ్ అయిన రెండు చిత్రాలు భారీ విజయాలు సాధించడంతో మూడవ భాగంపై భారీ అంచనాలున్నాయి. ఇలాంటి లవ్ స్టోరీతో శ్రీలీల ఎంట్రీ ఇవ్వడంతోనే రిలీజ్‌కు ముందే అమ్మడు అక్కడ ఫేమస్ అయిపోతుంది. కార్తీక్ ఆర్యన్‌తో రొమాంటిక్ సన్నివేశాల శ్రీలీల చెలరేగడం ఖాయం. అనురాగ్ బసు తెరకెక్కిస్తోన్న చిత్రం దీపావళికి రిలీజ్ అవుతుంది. ఈ సినిమా సెట్స్‌లో ఉండగానే యంగ్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రాకి జోడీగానూ ఎంపికైంది. రాజ్ సాండియాలా ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. ఆనంద్ ఎల్. రాయ్ నిర్మాత కావడం మరో విశేషం. శ్రీలీల పెర్ఫార్మెన్స్ నచ్చిందంటే ఆనంద్ ఎల్. రాయ్ తన దర్శకత్వంలోనే ఛాన్స్ ఇవ్వడం ఖాయమే. ఈ రెండు సినిమాల సంగతి పక్కన బెడితే అమ్మడిప్పుడు ఏకంగా బడా బ్యానర్లోకే ఎంటర్ అవుతున్నట్లు సమాచారం. శ్రీలీలపై ధర్మ ప్రొడక్షన్స్ అధినేత కరణ్ జోహార్ కన్నుపడింది. ఆయన హిట్ ఫ్రాంచైజీ దోస్తానా 2 లో శ్రీలీలను హీరోయిన్‌గా ఎంపిక చేస్తున్నట్లు వార్తలొస్తున్నాయి. ఈ ఛాన్స్ స్వయంగా కరణ్ జోహార్ తీసుకున్నాడని వినిపిస్తుంది. తొలుత ఆయన కొంత మంది సౌత్ భామల పేర్లను పరిశీలించారుట. ఈ క్రమంలో సౌత్ నుంచి వచ్చి నార్త్ లో సినిమాలు చేస్తోన్న పేర్లను పరిశీలించి శ్రీలీల అయితే బాగుంటుందని ఎంపిక చేసినట్లు వినిపిస్తుంది. ఈ అవాకశం నిజమైతే శ్రీలీల జాతకం మారిపోతుంది. టాలీవుడ్‌లో సాధించలేనిది బాలీవుడ్‌లో సాధిస్తుంది. అమ్మడి చలాకీతనానికి అక్కడ కనెక్ట్ అవ్వడం సులభమే.



# ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ‘3బిహెచ్‌కె’

సిద్ధార్థ్ హీరోగా శ్రీ గణేష్ దర్శకత్వంలో ఓ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ తెరకెక్కుతోంది. బ్లాక్ బస్టర్ హిట్ మావీరన్ నిర్మాత అరుణ్ విశ్వ శాంతి టాకీస్‌పై తెలుగు తమిళ్ లో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శరత్‌కుమార్, దేవయాని, యోగి బాబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టైటిల్ టీజర్‌కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ సినిమా రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేశారు. ఈ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ జూలై 4న వరల్డ్ వైడ్ గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. సిద్ధార్థ్, శరత్‌కుమార్, దేవయాని బ్యూటీఫుల్ ఫ్యామిలీగా కనిపించిన రిలీజ్ డేట్ పోస్టర్ బ్యూటీఫుల్‌గా వుంది. ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఆకట్టుకునే అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్‌తో ఈసినిమా రూపొందుతోంది. ఈ చిత్రానికి అమృత్ రామ్‌నాథ్ మ్యూజిక్ అందిస్తున్నారు. దినేష్ కృష్ణన్ బి జితిన్ స్టానిస్లాస్ డీవోపీగా పని చేస్తున్నారు. గణేష్ శివ ఎడిటర్. రాకేందు మౌళి డైలాగ్ రైటర్. నటీనటులు: సిద్ధార్థ్, శరత్‌కుమార్, దేవయాని, యోగి బాబు, మీతా రఘునాథ్, చైత్ర, రచన, దర్శకత్వం: శ్రీ గణేష్, నిర్మాత: అరుణ్ విశ్వ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఆర్. సిబి మారప్పన్, ఫోటోగ్రఫీ డైరెక్టర్: దినేష్ కృష్ణన్ బి. జితిన్ స్టానిస్లాస్, సంగీతం: అమృత్ రామ్‌నాథ్, ఎడిటర్: గణేష్ శివ డైలాగ్స్: రాకేందు మౌళి, ఆర్ట్ డైరెక్టర్: వినోద్ రాజ్‌కుమార్ ఎన్, కాస్ట్యూమ్ డిజైనర్: అశోక్ కుమార్ ఎస్ కిరుతిక ఎస్ పీఆర్వో: వంశీ శేఖర్.



# అందమైన మనసు ఆమెది




మనకేదైనా సమస్య వస్తే దాన్నుంచి ఎలా బయటపడాలో ఆలోచిస్తాం.. కానీ తనలాంటి సమస్యే తన చుట్టూ ఉన్నవారికి ఎదురైతే వాళ్లనెలా బయటపడేయాలని ఆలోచిస్తుంది. ఈ నిస్వార్థమైన మనస్తత్వమే ఇప్పుడు ఆమెను ప్రపంచ వేదికపై నిలబెట్టి మరిన్ని రోజుల్లో ప్రారంభం కానున్న 'మిస్ వరల్డ్ 2015' పోటీల్లో థాయ్‌ల్యాండ్ తరపున పోటీపడనుందీ అందాల భామ. తన దేశంలోని మహిళలకు రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తూ, వారిలో ఆరోగ్య స్పృహ పెంచుతోన్న సుచత.. తన జీవితంలోని ఓ సంఘటనే తన మనసును సేవ వైపు మళ్లించిందని ఇటీవలే ఓ సందర్భంలో పంచుకుంది.

**మోడలింగ్‌పై మక్కువతో...**
సుచత థాయ్‌లాండ్‌లోని పుకెట్‌లో పుట్టి పెరిగింది. ఆమెది వ్యాపారవేత్తల కుటుంబం అయితే ఆమెకు మోడలింగ్ అన్నా, అందాల పోటీల్లో పాల్గొనడమన్నా చిన్నతనం నుంచే మక్కువట! ఈ ఇష్టంతోనే 'మిస్ రత్తనకోసిన్' పోటీల ఆడిషన్స్‌లో పాల్గొంది. అయినా ఆమెకు ఆ పోటీల్లో చోటు దక్కలేదు. అలాగని అధైర్యపడలేదామె. 2022లో తన 18వ ఏట 'మిస్ యూనివర్స్ థాయ్‌లాండ్' పోటీల్లో పాల్గొని రెండో రన్నరప్‌గా నిలిచింది. దీంతో తనలో ఆత్మవిశ్వాసం రెట్టింపైంది. ఇక 2024లోనూ 'మిస్ యూనివర్స్ థాయ్‌లాండ్' పోటీల్లో పాల్గొంది సుచత. ఇందులో విజయం సాధించడమే కాదు.. 'మిస్ ఛార్మింగ్ ట్యాలెంట్', 'మిస్ బ్యూటీ అండ్ కాన్ఫిడెన్స్' వంటి సబ్ టైటిళ్లూ గెలుచుకుందీ బ్యూటీ.

**అక్కడ పోటీపడి..** గతేడాది జరిగిన 'మిస్ యూనివర్స్' పోటీల్లో పాల్గొని మూడో రన్నరప్‌గా నిలిచిన సుచత. ఈ పోటీల్లో 'వాయిస్ ఫర్ చేంజ్ సిల్వర్ అవార్డు' గెలుచుకుంది. అయితే హైదరాబాద్ వేదికగా జరగనున్న 'మిస్ వరల్డ్-2025 పోటీల్లో పాల్గొనేందుకు వచ్చారు. ఇక్కడి అందాలు, అతిథ్యాన్ని తనివితీరా ఆస్వాదిస్తున్నానంటోంది. అందమే కాదు. అంతకు మించిన ఆత్మసౌందర్యమూ ఈ ముద్దుగుమ్మ సొంతం. ప్రస్తుతం తన 'బ్యూటీ విత్ పర్పస్' ప్రాజెక్ట్‌లో భాగంగా.. థాయ్‌లాండ్ వ్యాప్తంగా రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తోన్న సుచత. దీన్ని ప్రారంభించడం వెనకున్న కథను ఇటీవలే ఓ సందర్భంలో పంచుకుంది.

**అందుకే ఈ ప్రాజెక్ట్:** అప్పుడు నాకు 16 ఏళ్లు. ఆ సమయంలో నా రొమ్ములో కణితి ఉందని నిర్ధారణ అయింది అయితే అది క్యాన్సర్ కణితి కాదని, దాంతో ప్రమాదమేమీ లేదని పరీక్షల తర్వాత తేలడంతో ఊపిరి పీల్చుకున్నా. అయితే అది భవిష్యత్తులో క్యాన్సర్‌గా రూపాంతరం చెందుతుంది. నిజానికి నాకు క్యాన్సర్ లేకపోవచ్చు.. కానీ బాధపడే వారి పరిస్థితేంటి? ఈ మహమ్మారిపై అవగాహన లేక కొందరు, అపోహలతో మరికొందరు వారి అనారోగ్యాన్ని బయట పెట్టలేక పోతున్నారు. అందుకే ఈ వ్యాధిపై అవగాహన పెంచాలనిపించింది. ఇదే 'ఆపిల్ ఫర్ హెచ్ఇ ఆర్'అనే ప్రాజెక్ట్‌లు ప్రారంభమయ్యేందుకు కారణమైన క్యాన్సర్‌పై అవగాహన కల్పించి.. తొలి దశలోనే దాన్ని గుర్తించేలా చేయడమే ఈ ప్రాజెక్ట్ ముఖ్యోద్దేశం...

**ఎన్నెన్నో కార్యక్రమాలు! ...** ఈ విధంగానే మా వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు ఉంటాయి. నిపుణులతో పాడ్‌కాస్ట్ షోలు చేస్తున్నాను. ఆస్పత్రులతో కలిసి.. ఉచిత బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నా. మరోవైపు ప్రభుత్వ అధికారులతో చర్చించి దీనిపై అవగాహన పెంచేందుకు మరిన్ని కార్యక్రమాలు రూపొందిస్తున్నా. బాధితులకు ఉచితంగా వైద్య సదుపాయాలు అందించాలన్న ముఖ్యోద్దేశంతో నిధులు కూడా అందిస్తున్నారు. భయం, అవగాహన లేమి మౌలిక సదుపాయాల కొరతతో ఏ మహిళా క్యాన్సర్ మహమ్మారికి బలికాకుండా చూడడమే ఏకైక ప్రాజెక్ట్ లక్ష్యం! భవిష్యత్తులో వైద్య విద్యనభ్యసించే విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ అందించే దిశగానూ ప్రణాళికలు రూపొందిస్తున్నా..' అంటూ తన సమాజ సేవ గురించి చెబుతోంది. ప్రస్తుతం 'పాలిటిక్స్-ఇంటర్నేషనల్ రిలేషన్స్' డిగ్రీ చదువుతోన్న ఈ అందాల రాణి చేస్తోన్న మంచి పని ఎంతోమందికి స్ఫూర్తిదాయకం అంటూ నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. □

# వ్యవసాయ అభివృద్ధే లక్ష్యం

ఎఐ అంటూ యువతంతా సాంకేతికత దిశగానే పరుగులు తీస్తోంది అనుకునేవారికి ఈ అమ్మాయిలను చూపాలి. సాగుపై ఇష్టాన్ని పెంచుకోవడమే కాదు.. అగ్రస్థానంలో నిలిచి 'స్వర్ణ' పతకాలూ అందుకున్నారు. భవిష్యత్తుకు బాటలు వేసుకోవడమే కాదు.. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సాగుతున్నారు.

హైదరాబాద్‌లోని జాతీయ వ్యవసాయ పరిశోధన నిర్వహణ సంస్థ (నార్మ్).. దీన్ని వ్యవసాయ వాణిజ్య నిర్వహణలో 'ఐఎస్‌బి'తో పోలుస్తుంటారు. వ్యవసాయ రంగంలో వ్యాపారవేత్తలు. నిపుణులను తీర్చిదిద్దడానికి పోస్ట్‌గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్




అగ్రిబిజినెస్ మేనేజ్‌మెంట్ (పిజిడిఎం-ఎబిఎం) కోర్సు నిర్వహిస్తోంది. రెండేళ్ల ఈ కోర్సుకు జాతీయస్థాయిలో పోటీ ఉంటుంది. ఏటా 65 మందికే అవకాశం కల్పిస్తారు. అంటే పోటీ ఎంతగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. అయినప్పటికీ దీనిలో సగానికిపైగా అమ్మాయిలే! నార్మ్‌లో తాజాగా 2021 నుంచి 2023 వరకు మూడు బ్యాచ్‌లకు స్నాతకోత్సవం నిర్వహించింది. మూడింటా బంగారు పతకాలు సాధించారీ అమ్మాయిలు .

**అలా రాష్ట్రాన్ని మార్చాలనీ.. అలన రఫీ (2021-23)**
మాది కేరళలోని త్రిసూర్. బిఎస్సీ అగ్రికల్చర్ పూర్తిచేశాక మా సీనియర్ 'నార్మ్'లో ప్రవేశం పొంది, మంచి ప్యాకేజీతో ఉద్యోగం సాధించారని విన్నా. తన సలహాతో నేనూ ప్రయత్నించా. బంగారు పతకం సాధించడమే కాదు, ప్రాంగణ నియామకాల్లో ఎర్నాకులంలోని ఫెడరల్ బ్యాంక్‌లో రిలేషన్స్ మేనేజర్‌గా కూడా ఎంపికయ్యా. విద్యావంతుల రాష్ట్రంగా పేరొందిన కేరళను వ్యవసాయ రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నది నా కోరిక. ఏడాది ఉద్యోగం చేశాక పూర్తిగా వ్యవసాయ రంగంపైనే దృష్టి పెడదామన్నది నా ఆలోచన. మా తాతలంతా వ్యవసాయం చేసేవారు. వాళ్ల నుంచే నాకూ ఈ ఆసక్తి ఏర్పడింది. రెండేళ్లకోర్సులో ఎంతో నేర్చుకున్నా. దాన్ని మా రాష్ట్రంలో వ్యవసాయాభివృద్ధికి ఉపయోగిస్తా.

**అంకుర సంస్థ ఏర్పాటు చేస్తా ... పాడి సంహిత (2022-24)** వ్యవసాయ కుటుంబానికి చెందిన అమ్మాయిని. మాది శ్రీకాకుళం. ఎంసెట్ తరవాత వెటర్నరీ, అగ్రికల్చర్ కోర్సుల్లో చేరే అవకాశమొస్తే నేను మొగ్గు చూపింది వ్యవసాయం వైపే! ఈ రంగమంటే అంత మక్కువ. డిగ్రీ తరవాత ఏం చేయాలని ఆలోచిస్తున్నప్పుడు నార్మ్‌లోని పిజిడిఎం-ఎబిఎం కోర్సు గురించి తెలిసింది. తీవ్రమైన పోటీ. అయినా పట్టుదలగా సాధించా. సంస్థ శాస్త్రవేత్తల నుంచి ప్రశంసలూ అందుకున్నా. కోర్సులో రెండేళ్ల ప్రథమ స్థానంలో నిలవడం, బంగారు పతకాన్ని అందుకోవడం ఆనందాన్నిచ్చింది. అంకుర సంస్థను ఏర్పాటు చేసి, రైతులకు మేలు చేసే పరిశోధనలు, ఆవిష్కరణలు చేయాలి, వ్యవసాయ రంగంలో ఎంతో మందికి ఉద్యోగావకాశాలు కల్పించాలన్నది నా లక్ష్యం.




నా ప్రయాణంలో అమ్మానాన్నల ప్రోత్సాహమెంతో ఉంది.

**వాణిజ్యవేత్తగా ఎదగాలని.. సీరం సుప్రియ (2023-25)**
మాది విజయవాడ, నాన్న చిరుద్యోగి, అమ్మ గృహిణి. నేను ఉద్యానకోర్సులో డిగ్రీ అనంతరం వ్యవసాయ




వాణిజ్యవేత్తగా ఎదగాలి అనుకున్నా. దీనిలో ఓనమాలు నేర్చుకోవడానికి 'నార్మ్'లో చేరా. సీటు వచ్చినా ఫీజు సమస్యగా మారింది. నా ఆసక్తి గమనించిన అమ్మానాన్నలు విద్యారుణం తీసుకొని మరీ నన్ను చదివించారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకూడదని కష్టపడి చదివా. నా కల నెరవేర్చుకునేందుకు కృషి చేశా. వ్యవసాయం, దాని అనుబంధ రంగాల్లో పారిశ్రామిక, వ్యాపార అంశాలను అధ్యయనం చేశా. పారిశ్రామిక వేత్తగా ఎదిగేందుకు దోహదపడే విషయాలను నేర్చుకున్నా. బంగారు పతకం గెలవడం చాలా ఆనందంగా ఉంది. ప్రాంగణ నియామకాల్లో ఉద్యోగాన్నీ సాధించా. ఉద్యోగానుభవం సాధించాక సొంతంగా పరిశ్రమ స్థాపించాలి అనుకుంటున్నా. వ్యవసాయరంగంలో మహిళలకు ఉజ్వల భవిష్యత్తు ఉందని నిరూపించాలన్నది నా ప్రయత్నం. □

# ప్రొటీన్ పౌడర్ తాగుతున్నారా?

**బరువు వేగంగా** తగ్గాలనుకునే వారు, ఫిట్‌నెస్‌పై ఎక్కువ శ్రద్ధ పెట్టేవారు ప్రొటీన్ పౌడర్లను తీసుకోవడం గమనిస్తుంటాం. అయితే వాడే ముందు మాత్రం కొన్ని గమనించుకోవాలి. 30 ఏళ్లు దాటాక మన ఎముకల్లో సాంద్రత తగ్గడం



మొదలవుతుంది. కీళ్లనొప్పులు, ఆస్టియోపోరోసిస్ వంటి వాటి బారిన పడొద్దంటే ప్రొటీన్ సరిగా తీసుకుంటున్నామా అన్నది గమనించుకోవాలి. మన శరీరం సరిగా పనిచేయడానికి 20 రకాల అమైనోయాసిడ్‌లు అవసరం. ఇవన్నీ కలిసి శరీరంలో ప్రొటీన్‌లుగా మారతాయి. వీటిలో కొన్ని ఆహారం ద్వారానే అందుతాయి. ఇవి సక్రమంగా అందుతున్నాయా అని రోజూ గమనించుకోవడం కష్టం కదా! అందుకే చాలామంది ఎంపిక ప్రొటీన్ పౌడర్లు అవుతున్నాయి.

**లాభాలెన్నో....** సోయాబీన్, బఠాణీ, వరి, బంగాళదుంప, గుడ్లు, పాలు.. వంటివాటి నుంచి సాధారణంగా ఈ పౌడర్లను తయారు చేస్తుంటారు. ప్రొటీన్లు మెటబాలిజాన్ని మెరుగుపరిచి, అనవసర కొవ్వులను కరిగేలా చేస్తాయి. ఎముకలను దృఢంగా మారుస్తాయి. ప్రొటీన్ సంబంధిత పదార్థాలను తీసుకున్నాక చాలావరకూ ఆకలి వేయదు. అలా కెలోరీలు తగ్గుతాయి. గత కొన్నేళ్లుగా ఆస్టియో పోరోసిస్ బారిన పడుతున్న మహిళల సంఖ్య పెరుగుతోందని గణాంకాలు చెబుతున్నాయి. వయసుతోపాటు చర్మంలో కొల్లాజన్ ఉత్పత్తి తుగ్గుతుంది. దీంతో నెమ్మదిగా వృద్ధాప్య ఛాయలు మొదలవుతాయి. అది వేగంగా జరగొద్దన్నా, కురుల ఎదుగుదల, గోళ్లు దృఢంగా ఉండాలన్నా తగినంత ప్రొటీన్ తప్పనిసరి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచి, ఇన్‌ఫెక్షన్ల బారిన పడకుండానూ కాపాడతాయి.

**అయితే జాగ్రత్త ! ...**మార్కెట్‌లో బోలెడు రకాలూ అందు బాటులో ఉన్నాయి. అయితే వాడే ముందు నిపుణుల అభిప్రాయం తీసుకోవడం తప్పనిసరి. అయితే వీటిపైనే పూర్తిగా ఆధారపడటమూ మంచిది కాదు. పోషకా హారం తప్పని సరిగా తీసుకోవాలి. గుడ్లు, పప్పుధాన్యాలు, నట్స్, విత్తనాలు, పాలు వగైరాలకు ప్రాధాన్య మిస్తూనే దీన్ని అదనంగా తీసుకున్నప్పుడే ఆరోగ్య ప్రయోజనం చేకూరుతుందన్నది నిపుణుల మాట. మరి దాన్ని సిరగ్గానే అనుసరిస్తున్నారా అన్నది చెక్ చేసుకుంటారా మరి? □

# కళ్లు మూస్తే మర్చిపోం..

మనలో చాలామంది ఏదో ధ్యాసలో పడి కొన్ని విషయాలను మర్చిపోతుంటాం. తిరిగి ఎంత ప్రయత్నించినా గుర్తు రాదు. అయితే 15 నిమిసాలు కళ్లు మూసుకోండి. అదే గుర్తొస్తుంది. ఎల అంటారా.. లీగల్ అండక్రిమినాలజీ సైకాలజీ జర్నల్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం కొన్ని నేరాలు జరిగినప్పుడు దానికి సంబంధించిన ప్రత్యేక్ష సాక్షులు ఏదైనా విషయం మర్చిపోతే దానిని గుర్తు చేసుకోవడానికి ఒక



సారి కళ్లు మూసు కుంటారట. అప్పుడు మరింత సమాచారాన్ని గుర్తు తెచ్చు కుంటారని పరిశోధనల్లో తేలింది. కాబట్టి, ఇకపై ఏదైనామర్చి పోయినప్పుడు ప్రశాంతంగా కళ్లు మూసుకొని ఆలోచించండిచాలు. ఠక్కున గుర్తొచ్చే స్తాయి. □

# మొక్కజొన్న పిండితో క్లీనింగ్

వంటకాల్లో రుచిని పెంచడానికి మొక్కజొన్న పిండి వినియోగిస్తాం. అయితే ఇది రుచికే కాదు, ఇంటినీ, వస్తువులనూ మెరిసేలా చేయడానికి కూడా ఉపయోగ పడుతుంది. అదెలాంగంటే.. ఇది సహజసిద్ధమైన గ్లాస్ క్లీనర్‌గా పని చేస్తుంది. రెండు కప్పుల నీటికి టేబుల్‌స్పూన్ చొప్పున మొక్కజొన్నపిండి, వెనిగర్ కలపాలి. ఈ మిశ్రమాన్ని స్ప్రే సీసాలో నింపి గాజు కిటికీ, షెల్ఫ్ డోర్స్, టీపాయి, డైనింగ్ టేబుల్ వంటివాటిపై చల్లి మృదువైన వస్త్రంతో తుడిస్తే చాలు. మరకలు, దుమ్ము, గీతలు వంటివన్నీ మాయమై, తళతళలాడతాయి.

→ వాహనం నడిపేటప్పుడు దుస్తులకయ్యే గ్రీజ్, మరకలను ఈ పొడితో తేలికగా పోగొట్టొచ్చు. మరక ఉన్నచోట చెంచా మొక్కజొన్న పిండిని చల్లి 12 గంటలు పక్కన ఉంచాలి. ఆ తర్వాత పిండిని దులిపి వాషింగ్ మెషిన్‌లో వేస్తే ఆ వస్త్రం నుంచి గ్రీజ్ తేలికగా దూరమై పోతుంది. వెండి నగలు, పాత్రల మెరుపు తగ్గినప్పుడు అరకప్పు పొడిని తీసుకుని సరిపడినంత నీటితో పేస్టులా చేయాలి. దీన్ని వస్తువులకు పట్టించి మృధువుగా రుద్దితే పూర్వపు మెరుపు తిరిగి వస్తుంది. . బూట్లు ఎక్కువసేపు ధరించినప్పుడు చెమట పట్టి దుర్వాసన వస్తాయి. బూట్లలో కొంచెం మొక్కజొన్న పిండిని చల్లి రాత్రంతా వదిలేయాలి. తెల్లారిన తర్వాత షూ దులిపి, పొడి వస్త్రంతో తుడవాలి. దుర్వాసనను ఈ పిండి పీల్చుకోవడంతో సమస్య దూరమవుతుంది.



కార్పెట్‌పై పిల్లలు రకరకాల పదార్థాలను ఒంపుతుంటారు. దీంతో ఎంత శుభ్రపరిచినా ముక్కవాసన వదలదు. ముఖ్యంగా నూనె, పడితే ఆ జిడ్డు మరకలు త్వరగా పోవు. ఆ ప్రాంతంలో కాస్తంత మొక్కజొన్న పిండిని చల్లి అరగంటసేపు ఉంచి ఆ తర్వాత, దులిపి శుభ్రపరిస్తే చాలు మరకలూ, వాసనా దూరమవుతాయి. □

# విరిగిన పాలతో ..

వేసవిలో వేడికి పదే పదే పాలు విరిగిపోవడం చూస్తుంటాం. అలాగని విరిగిన ప్రతిసారీ వాటిని బయటపడేయలేం. కలాకండ్, పనీర్.. వంటివీ తరచూ చేసుకోలేం. అందుకే ఇవే కాకుండా.. ఈ విరిగిన పాలను వివిధ రకాలుగా ఉపయోగించు కోవచ్చంటున్నారు నిపుణులు. అదెలాగో చూద్దాం ..



- బేకింగ్ మిశ్రమాన్ని కలిపే క్రమంలో పెరుగు, బటర్, క్రీమ్ వంటి ఉపయోగించడం సహజమే. అయితే వీటికి బదులుగా విరిగిన పాలనూ వినియోగించవచ్చంటున్నారు నిపుణులు. ముఖ్యంగా బ్రెడ్, ప్యాన్‌కేక్స్, కేక్స్.. వంటి బేకింగ్ మిశ్రమాల తయారీలో ఈ పాలను ఉపయోగిస్తే అవి మరింత రుచికరంగా, పర్‌ఫెక్ట్‌గా వస్తాయంటున్నారు.
- కొంతమందికి కాలంతో సంబంధం లేకుండా చర్మం పొడిబారు తుంటుంది. పొలుసులుగా ఊడిపోతుంది. ఇలాంటప్పుడు విరిగిన పాల మిశ్రమాన్ని చర్మానికి అప్లై చేసుకొని కాసేపు మర్దన చేసుకోవాలి. పావుగంట తర్వాత నీటితో కడిగేసుకుంటే చక్కటి ఫలితం ఉంటుంది. ఈ చిట్కా చర్మానికి మెరుపునూ అందిస్తుంది.
- విరిగిన పాలలో క్యాల్షియం ఎక్కువగా ఉంటుంది. ఇది మొక్కలు ఏపుగా పెరిగేందుకు దోహదం చేస్తుంది. అందుకే ఈ మిశ్రమాన్ని మొక్కల మొదళ్లలో, ముఖ్యంగా టొమాటో చెట్ల మొదళ్లలో వేస్తే ఆశించిన ఫలితం వస్తుంది.
- విరిగిన పాలతో పెరుగూ తయారుచేసుకోవచ్చుట. ఈ పాలను మరిగించి గోరువెచ్చగా మారాక.. ఇందులో రెండు టీస్పూన్ల పెరుగు వేస్తే.. కొన్ని గంటలకు గడ్డ పెరుగు తయారవుతుందట! మీరూ ఓసారి ట్రై చేయండి !
- చికెన్, మటన్, చేపలు.. తదితర మాంసాహార వంటకాల తయారీలో పెరుగు, మజ్జిగను వాడుతుంటాం. అయితే వీటికి బదులుగా విరిగిన పాలతోనూ ఈ మాంసాన్ని మ్యారినేట్ చేసుకోవచ్చంటున్నారు నిపుణులు. తద్వారా వంటకాల రుచి ఇనుమడిస్తుదంటున్నారు.
- కాయగూరలు, పండ్లతో తయారు చేసుకునే సలాడ్ డ్రస్సింగ్ కోసమూ ఈ విరిగిన పాలను ఉపయోగించవచ్చుట! తద్వారా వాటి రుచి పెరుగుతుంది.
- కోడిగుడ్డుతో ఆమ్లెట్, పొరట..వంటివి తయారుచేసుకునేటప్పుడు ముందుగా గుడ్లను బీట్ చేస్తుంటాం. ఈ క్రమంలో కొన్ని విరిగిన పాలను వేసి బీట్ చేస్తే.. అవి మరింత రుచిగా వస్తాయట.



- స్మూతీస్ తయారీలోనూ విరిగిన పాలను వాడడం వల్ల వాటి చిక్కదనం, రుచి.. రెండూ పెరుగుతాయి. □

# భయం - భక్తి

స్వేచ్ఛగా, స్వచ్ఛంగా ఆలోచించటానికిగానీ, కలిగిన ఆలోచనలను యథాతథంగా వెలిబుచ్చటానికి రెండు అడ్డువస్తాయి. అవి భయం, భక్తి, ప్రభుత్వాన్ని గూర్చి, రాజకీయ నాయకులను గూర్చి, పై అధికారులను గూర్చి, మఠాధిపతులను, పీఠాధిపతులను, ప్రవక్తలను గూర్చి మనం స్వేచ్ఛగా ఆలోచించ లేము, మన అభిప్రాయాలను వ్యక్తపరచలేము. నేను శంకరపీఠా ధిపతి భక్తుడినైతే ఆయనలోని లోపాలను చూడలేను. దానికి ఆయనపట్ల వున్న గ్రుడ్డి భక్తి కారణం. అంతేగానీ నాకు సరైన ఆలోచనా ఆయన పట్ల వున్న గ్రుడ్డి భక్తి కారణం. అంతేగానీ నాకు సరైన ఆలోచనా శక్తి లేదని అర్థం కాదు. ఇతర గురువుల్లోని, బాబాల్లోని లోపాలను బాగా పసిగట్టుగలను కానీ వ్యక్తపరచలేను. ఎందుకంటే వారి భక్తుల నుంచి నాకు హాని కల్గవచ్చునే భయం. నేనొక రాజకీయ పార్టీ సభ్యుడినైతే మా పార్టీనేతల్లో పార్టీ సిద్ధాంతాల్లో ఏ దోషమూ కనపడదు. (ఇతర పార్టీనేతల్లో, సిద్ధాంతాల్లో అన్నీ దోషాలు గానే కనపడతాయి) అది గ్రుడ్డిప్రేమ. ఒకవేళ మా పార్టీ ముఖ్య నాయకుడు ఏదైనా చేసినది నాకు తప్పుగా కనబడితే నేను చెప్పను. కారణం నన్ను పార్టీ నుంచి బహిష్కరిస్తారని భయం. అంతెందుకు మన ఇంట్లోనే మనం వృద్ధులమైతే మన కొడుకులు, కోడళ్ళు చేస్తున్నవి తప్పు అని తెలిసినా చెప్పం. ఎందుకంటే వారు మనపై అలిగి చేయవలసిన సేవలు చేయరేమో, వేరే ఇంట్లో ఉంటామని అంటారేమోనని భయం. లేదంటే వారిపైనున్న గుడ్డిప్రేమ వారి దోషాలను చూడకుండా అడ్డుపడుతుంది. సమీప బంధువులెవరైనా ఆ దోషాన్ని ఎత్తి చూపితే కూడా వాడినే 'చిచ్చుపెట్టేవాని'గా భావిస్తాము కానీ మనకున్న అంధప్రేమను వీడము, భయాన్ని విదలించుకోము. మనసాక్షిని చంపుకొంటూ, ఆత్మద్రోహం చేసుకుంటూ బ్రతుకు బండిని ఈడ్చుకొంటూ పోతాం. ఆత్మవిశ్వాసం, దైవ విశ్వాసం లేనివారమై మిగిలిపోతాం. అలా ఎప్పటికో జరగరాదు.

- రాచమడుగు శ్రీనివాసులు



ఆధ్యాత్మికం

# ఆకట్టుకుందామిలా..

**రోజులో 10 గంటలు కార్యాలయాల్లోనే గడిచిపోతున్న గజిబిజి జీవితాలు మనవి. మరి పనిచేసే చోట సంబంధాలు ఎంత అనుకూలంగా ఉంటే చుట్టూ అంత సానుకూలంగా ఉంటుంది అంటే కాదంటారా? మరి అలాంటి వాతావరణాన్ని ఎవరూ తెచ్చిపెట్టరు. మనకు మనమే సాధించుకోవాలి. ఎలా అంటే..**

★ అనుకూల వాతావరణాన్ని రూపొందించడానికి, అందరినీ ఆకట్టుకోవడానికి పెద్దపెద్ద కసరత్తులు చేయాల్సిన పనేం లేదు. మంచి పలకరింపు, చిరునవ్వు, మనకంటే తక్కువస్థాయిలో ఉన్నవాళ్లకు పనిలో మెలకువలు చెబుతూ, పెద్దవాళ్ల సలహాలు పాటిస్తే చాలు. పనిసాఫీగా సాగిపోతుంది.

★ చిన్న వాళ్లైనా పెద్దవాళ్లైనా వారి ప్రత్యేక రోజుల్ని గుర్తుపెట్టుకుని శుభాకాంక్షలు చెప్పండి. వీలుంటే కేక్ కట్ చేయించి ఒక చిన్న పార్టీ వాతావరణాన్ని క్రియేట్ చేయండి. మళ్లీ వచ్చే సంవత్సరం దాకా మరచిపోరు సరికదా. మనపట్ల అభిమానమూ, గౌరవం పెరుగుతాయి.



★ తోటి ఉద్యోగులు పనిని త్వరగా, సమర్థవంతంగా పూర్తిచేసినప్పుడు మెచ్చుకోండి. అవసరమైతే వారిని ఎలా చేశావంటూ అడిగి తెలుసుకోండి. దీనివల్ల ఇరువురిమధ్యా స్నేహమూ బలపడుతుంది. రోజులో ఎక్కువ సమయం గడిపేచోట స్నేహపూరిత వాతావరణం, లేదా వైరంతో ఎడముఖం, పెడముఖంతో అనేది మనమీదే ఆధారపడి ఉంటుంది. మరి ఒక్కసారి ప్రయత్నించి చూడండి. □

## చెలి చిట్కా

✦ మైదా పిండి గోధుమ పిండికీ పురుగుపట్టకుండా ఉండాలంటే నాలుగు చెమ్చాల ఉప్పును శుభ్రమైన బట్టలో మూటకట్టి పిండి డబ్బాలో వేయండి.
✦ ఫ్లాస్క్ వాడనప్పుడు దానిలో పావు చెమ్చా పంచదార వేయండి దుర్వాసన రాదు □




# వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు జట్టును ప్రకటించిన ఆస్ట్రేలియా

**న్యూఢిల్లీ:** లార్డ్స్‌లో వచ్చే నెలలో జరగనున్న వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ కోసం ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు ప్లేయర్లను ప్రకటించింది. ఈ టీమ్‌లో బ్యాటర్ సామ్ కోన్‌స్టాస్‌కు స్థానం కల్పించారు. స్పిన్నర్ మాట్ కుహ్నెమాన్, సౌత్ ఆస్ట్రేలియా స్పీడ్ బౌలర్ బ్రెండన్ డగెట్ కూడా ట్రావెల్ రిజర్వ్ ప్లేయర్ల జాబితాలో ఉన్నారు. మొత్తం 16 మంది సభ్యులు ఉన్న బృందాన్ని క్రికెట్ ఆస్ట్రేలియా మంగళవారం ప్రకటించింది. లార్డ్స్‌లో జరగనున్న వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్లో సౌతాఫ్రికాతో ఆస్ట్రేలియా తలపడుతుంది. ఆ మ్యాచ్ ముగిసిన తర్వాత వెస్టిండీస్ టూర్‌కు ఆసీస్ వెళ్తుంది. అక్కడ జూన్, జూలై నెలల్లో మూడు టెస్టుల మ్యాచ్ సిరీస్ ఉంటుంది. ఆస్ట్రేలియా జట్టుకు ప్యాట్ కమ్మిన్స్ కెప్టెన్‌గా మళ్లీ బాధ్యతలు చేపట్టనున్నారు. శ్రీలంకతో జరిగిన టూర్‌లో కెప్టెన్సీ నుంచి దూరంగా ఉన్న అతను ఇప్పుడు మళ్లీ ఆ రోల్ పోషించనున్నారు.

తొలి బిడ్డ కోసం క్రికెట్‌కు జోష్ హేజిల్‌వుడ్, కెమెరూన్ గ్రీన్ కూడా మళ్లీ జట్టులో కలవనున్నారు. అయితే ఈ జట్టులో స్థానం కోసం గ్రీన్, బూ వెబ్‌స్టర్ మధ్య పోటీ ఉండే అవకాశం ఉన్నది. ప్రస్తుతం హేజిల్‌వుడ్‌కు భుజం నొప్పి ఉన్నా అతను ఫైనల్ వరకు కోలుకునే అవకాశం ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. కాగా జూన్ 11వ తేదీన టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ ప్రారంభంకానున్నది.



# ప్రో హాకీ లీగ్‌కు భారత్ మహిళల జట్టు ఖరారు

## కెప్టెన్‌గా సలీమా టెటె

**న్యూఢిల్లీ:** ప్రో హాకీ లీగ్ చివరి అంచె టోర్నమెంట్‌లో పాల్గొనే భారత మహిళల జట్టు ఖరారైంది. 24 మంది సభ్యులతో భారత జట్టును ప్రకటించారు. ఈటీమ్‌కు జార్ఖండ్‌కు చెందిన మిడ్ ఫీల్డర్ సలీమా టెటె సారథ్యం వహిస్తుంది. పంజాబ్‌కు చెందిన ఫార్వర్డ్ నవనీత్ కౌర్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనుంది. ప్రో హాకీ లీగ్ చివరి అంచె మ్యాచ్‌లు యూరోప్‌లోని జర్మనీ,బ్రిటన్,బెల్జియం దేశాల్లో జూన్ 14నుండి 29వరకు జరుగుతాయి. ఈ టోర్నీలో భారత్ జట్టుమొత్తం 8మ్యాచ్‌లు ఆడుతుంది.భారత్‌జట్టు వరుసగా జూన్14,15 తేదీల్లో లండన్‌లో ఆస్ట్రేలియాతోను, 17,18వ తేదీల్లో లండన్‌లో అర్జెంటీనాతో,21,22వ తేదీల్లో ఆంట్‌వర్ప్‌లో బెల్జియంతో, 28, 29 తేదీల్లో బెర్లిన్‌లో చైనా జట్టుతో పోటీపడనుంది. మొత్తం 9జట్లు పోటీపడుతున్న ప్రోహాకీ లీగ్‌లో భారత్ ఇప్పటి వరకూ 8మ్యాచ్‌లు పూర్తిచేసుకుంది. ఇందులో2మ్యాచ్‌ల్లో గెలిచి,మరో 2మ్యాచ్‌లను డ్రా చేసుకోగా, మిగిలిన 4మ్యాచ్‌ల్లో ఓటమి చెందింది. మొత్తం తొమ్మిది పాయింట్లతో భారత్ 6వ స్థానంలో ఉంది. టోర్నీ ముగిశాక చివరిదైన తొమ్మిది స్థానంలో నిలిచిన జట్టు వచ్చే సీజన్‌లో ప్రో లీగ్ నుండి బయటకు వచ్చి నేషన్స్ కప్‌లో ఆడాల్సి ఉంటుంది. ప్రో లీగ్ విజేత జట్టు తదుపరి ప్రపంచ కప్ టోర్నీకి నేరుగా అర్హత సాధిస్తుంది. భారత మహిళల హాకీ జట్టులో సలీమా టెటె (కెప్టెన్), నవనీత్ కౌర్ (వైస్ కెప్టెన్), సవిత, బిచ్చూదేవి (గోల్ కీపర్లు), సుశీలా చాను, జ్యోతి సుమన్ దేవి, జ్యోతి సింగ్, ఇషిక చౌదరి, జ్యోతి ఛత్రి (డిఫెండర్లు), వైష్ణవి విఠల్ ఫాల్కే, సుజాత కుజూర్, మనీశా చౌహాన్, నేహా, లాల్‌రెమిసియామి, షర్మిలా దేవి, సునేలితా టొప్పో, మహిమా టెటె (మిడ్ ఫీల్డర్లు), దీపిక, దీపిక సొరెంగ్, బల్జీత్ కౌర్, రుతుజా, బ్యూటీ డుంగ్‌డుంగ్, సాక్షి రాణా (ఫార్వర్డ్లు).




# జూనియర్ నేషనల్స్‌లో.. మెరిసిన తెలంగాణ సెయిలర్స్

## 4 స్వర్ణాలు, రజతం, కాంస్యం

**న్యూఢిల్లీ:** జూనియర్ డబుల్ హ్యాండ్ నేషనల్స్‌లో తెలంగాణకు చెందిన నావికులు విజేతలుగా నిలిచారు. హైదరాబాద్ సెయిలర్స్ కొమరవెల్లి లాహిరి, తనుజా కామేశ్వర్, శ్రావణ్ కత్రావత్, బన్నీ బొంగూర్ రిజ్వాన్ మొహమ్మద్, రవి కుమార్ అద్భుతమైన ప్రదర్శనతో వారి ఔన్నత్యాన్ని మరోసారి గుర్తు చేశారు. దీంతో జాతీయ జూనియర్ సెయిలింగ్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ సెయిలర్స్ నాలుగు స్వర్ణ పతకాలు సహా మొత్తం ఆరు పతకాలతో సత్తా చాటారు. ముంబైలోని మార్వేలో జరిగిన ఈ టోర్నీలో హైదరాబాద్‌కు చెందిన లాహిరి అండర్ 16 సబ్ జూనియర్ విభాగంలో పసిడి గెలిచింది. అలాగే తెలంగాణకు చెందిన తనూజ, శ్రవణ్ జూనియర్ డబుల్ హ్యాండర్ విభాగాల్లో విజయాలు సాధించారు. అండర్ 15 విభాగంలో బొంగూర్ బన్నీకి పసిడి, రిజ్వాన్ మహ్మద్ రజతం, రవికుమార్ కాంస్యం గెలిచారు. లాహిరి 9 రేసుల్లో అద్భుతమైన రెగట్టాను 4 విజయాలతో మరియు రెండు రెండవ స్థానాలతో 19 పెనాల్టీ పాయింట్లతో 13 పాయింట్ల తిరుగులేని ఆధిక్యంతో 2025 జాతీయ ఛాంపియన్‌గా నిలిచింది. అలాగే తనుజా, శ్రావణ్ చివరి రోజున రెండు విజయాలతో జూనియర్ డబుల్ హ్యాండర్‌ను గెలుచుకున్నారు. ఇక ఒమన్ మరియు స్లోవేనియాలో జరిగే ఆసియన్స్ మరియు వరల్డ్స్ కు సిద్ధమవుతున్న టాప్ సీడ్‌గా నిలిచిన తమిళనాడుకు చెందిన శ్రేయ కృష్ణ దురదృష్టవశాత్తు రెండు రేసుల్లో అనర్హత ఎదుర్కొని 5వ స్థానానికి పడిపోయింది.


# టీమిండియాలో యంగ్‌స్టర్లు

## ఎలెవెన్‌లో పెద్ద మార్పులు

## భారత్ టెస్ట్ ఫార్మాట్‌లో కొత్త అధ్యయనం



**న్యూఢిల్లీ:** ఒకరు హిట్ మ్యాన్.. మరొకరు రన్‌మెషిన్.. అయితే ఉన్నట్టుండి రోజుల వ్యవధిలో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ ఇద్దరూ లాంగ్ ఫార్మాట్‌కి వీడ్కోలు పలికారు. గతేడాది టీ20 ప్రపంచకప్ సాధించాక ముందుగా కోహ్లీ, ఆ తర్వాత రోహిత్ పొట్టి ఫార్మాట్‌కి ఇప్పటికే రిటైర్మెంట్ ప్రకటించారు. టెస్ట్ క్రికెట్‌లోనూ వీళ్లిద్దరూ దాదాపు ఒకే సమయంలో వీడ్కోలు పలికారు. దీంతో టీమిండియాలో యూత్ కీలక పాత్ర వహించనున్నారు. వచ్చే నెల 20 నుంచి ఇంగ్లండ్‌లో ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ప్రారంభంకానుంది. ఇంగ్లండ్ సిరీస్‌లో సిరీస్‌లో ఈ ద్వయం లేని లోటు ఏ ఆటగాళ్లతో భర్తీ చేస్తారనే చర్చ మొదలైంది. వీరిద్దరూ గుడ్‌బై చెప్పిన తర్వాత, భారత్ జట్టు ప్లేయింగ్ ఎలవెన్‌లో పెద్ద మార్పులు చోటు చేసుకున్నాయి. యషస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, రేలి రాహుల్ వంటి యువ ఆటగాళ్లు కీలక పాత్ర పోషించనున్నారు. బౌలింగ్‌లో బుమ్రా, సిరాజ్, ప్రసిద్ధ్, జడేజా వంటి ఆటగాళ్లు భారత్‌కు విజయానికి దారి చూపనున్నారు. ఈ నేపథ్యంలో టీమిండియాలో భారీ మార్పులు చోటు చేసుకోనున్నాయి. ఇటీవలి ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో రెండు డబుల్ సెంచరీలు, మూడు అర్ధ శతకాలు సాధించిన జైస్వాల్ ఓపెనర్‌గా దాదాపుగా ఖాయం. అలాగే కెఎల్ రాహుల్ ఆస్ట్రేలియాలోని పర్థ్ టెస్ట్‌లో జైస్వాల్‌తో కలిసి 201 పరుగుల భాగస్వామ్యం అందించి జట్టుకు విజయ బాట పట్టించాడు. ఇంగ్లాండ్‌లో సెంచరీ చేసిన అనుభవం కూడా ఉంది. శుభ్‌మన్ గిల్ నంబర్ 3 స్థానం కోసం ఉత్తమ ఎంపికగా భావిస్తున్నారు. కెప్టెన్‌గా అవకాశం రావొచ్చని అంచనా. గబ్బా టెస్ట్‌లో చేసిన 91 పరుగులు ఇప్పటికీ గుర్తుంటాయి. ఇక ఇంగ్లాండ్‌లో ఎక్కువ అనుభవం ఉన్న అజింక్య రహానే లేదా, ఇటీవల విజయ్ హజారే ట్రోఫీలో అద్భుత ప్రదర్శన చేసిన కరుణ్ నాయర్‌కి అవకాశం ఉండొచ్చు. వికెట్ కీపర్ రిషభ్ పంత్ ఇంగ్లాండ్‌లో రెండు సెంచరీలు, రెండు హాఫ్ సెంచరీలు చేసిన అనుభవం ఉన్న పంత్, లోయర్ మిడిల్ ఆర్డర్‌లో కీలకంగా మారతాడు. బౌలింగ్ ఎంపికల విషయానికి వస్తే టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మన్‌గా కూడా ఆడగల యువ ఆటగాడు నితీష్ కుమార్ మధ్య మాధ్యం పేస్‌తో ఇంగ్లాండ్‌లో ప్రధాన ఆయుధంగా మారొచ్చు. ఇంగ్లాండ్‌లో సెంచరీ చేయడం, మంచి బ్యాటింగ్ నైపుణ్యం ఉండటం వల్ల రవీంద్ర జడేజా కీలక పాత్ర పోషించవచ్చు. బౌలింగ్‌లో తన సగటు మెరుగుపరచాల్సిన అవసరం ఉంది. వికెట్లు తీయగల శక్తి ఉన్న ప్రసిద్ధ్ క్రిష్ణ ఈసారి విదేశీ టెస్ట్ సిరీస్‌లో ఔట్‌స్టాండింగ్ ప్రదర్శన ఇవ్వవచ్చు. మహ్మద్ సిరాజ్ 2021లో ఇంగ్లాండ్‌లో 23 వికెట్లు తీయడంతో తన ప్రభావాన్ని ఇప్పటికే చూపించాడు. లైన్, లెంగ్త్ కంట్రోల్‌తో పనిచేసే ఓ హార్డ్ వర్కింగ్ బౌలర్. ఆరోగ్యంగా ఉంటే జస్‌ప్రీత్ బుమ్రా అనేది టీమ్‌కు బ్రహ్మాస్త్రం. స్వింగ్, సీమ్‌తో ఎవరినైనా కష్టపెడగల శక్తి ఉన్న ప్రధాన బౌలర్. ఇటీవల ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్‌కు వ్యతిరేకంగా మంచి లైన్, లెంగ్త్‌తో ప్రభావం చూపించిన ఆకాశ్ దీప్, మరో అవకాశం కోసం సిద్ధంగా ఉన్నాడు. ఈ జట్టుతో భారత్ టెస్ట్ ఫార్మాట్‌లో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించబోతోంది.




ఆట

# ప్రపంచ స్క్వాష్ ఛాంపియన్‌షిప్‌లో రెండో రౌండ్‌లోనే భారత్ ఔట్

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక ప్రపంచ స్క్వాష్ ఛాంపియన్‌షిప్‌లో భారత ప్రచారం ముగిసింది. చికాగోలో మంగళవారం జరిగిన ప్రపంచ స్క్వాష్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు చెందిన ఆటగాళ్ళు రెండవ రౌండ్‌లో వారి వారి సింగిల్స్ మ్యాచ్‌లలో ఓడిపోయారు. మహిళల సింగిల్స్‌లో ఏకైక భారత క్రీడాకారిణి అనాహత్ సింగ్ 1-3 తేడాతో ఈజిప్టుకు చెందిన ఫైరౌజ్ అబోయెల్ఖైర్ చేతిలో ఓడిపోయింది. రెండవ గేమ్ చివరిలో అనాహత్ స్కోర్‌లను సమం చేయగలిగింది కానీ చివరికి రాత్రి 28 నిమిషాల పాటు జరిగిన రెండవ రౌండ్ మ్యాచ్‌లో 7-11, 11-8, 4-11, 31-1 తేడాతో మ్యాచ్‌ను కోల్పోయింది. ప్రపంచ ర్యాంక్‌లో 62వ స్థానంలో ఉన్న 17 ఏళ్ల అనాహత్ అంతకుముందు ప్రపంచ 28వ ర్యాంకర్, అమెరికన్ మెరీనా స్టెఫానోనిని తొలి రౌండ్‌లో ఓడించింది. ఇక పురుషుల సింగిల్స్‌లో అభయ్ సింగ్, వీర్ చోత్రాని మరియు రమిత్ టాండన్ కూడా తమ రెండో రౌండ్ మ్యాచ్‌లలో ఓడిపోయి టోర్నమెంట్ నుంచి నిష్క్రమించారు. సింగ్ ప్రపంచ 13వ ర్యాంకర్, ఈజిప్ట్‌కు చెందిన యూసఫ్ ఇబ్రహీంకు సరితూగలేకపోయాడు, 0-3 (6-11, 6-11, 9-11) తేడాతో ఓడిపోయాడు, అయితే చోత్రాని ఈజిప్ట్‌కు చెందిన టాప్ సీడ్ అలీ ఫరాగ్ చేతిలో 1-3 (11-7, 7-11, 3-11, 10-12) తేడాతో ఓడిపోయాడు. కాగా ఇంగ్లాండ్‌కు చెందిన ఎనిమిదో సీడ్ మార్వాన్ ఎల్షోర్బాగీ చేతిలో 2-3 (9-11, 7-11, 11-5, 11-8, 8-11) తేడాతో ఓడిపోవడంతో టాండన్ గెలుపొందింది. రెండవ రౌండ్ ఫలితాలకు సంబంధించి పురుషుల విభాగంలో అలీ ఫరాగ్ (ఈజీ) బిటి వీర్ చోత్రాణి 7-11, 11-7, 11-3, 12-10, మార్వాన్ ఎల్‌షోర్‌బాగీ (ఇంగ్లండ్) బిటి రమిత్ టాండన్ 11-9, 11-7, 5-11, 8-11, 11-8, యూసఫ్ ఇబ్రహీం (ఈజీ) బిటి అభయ్ సింగ్ 11-6, 11-6, 11-9, మహిళల విభాగంలో ఫైరోజ్ అబోల్‌ఖైర్ (ఈజీ) బిటి అనాహత్ సింగ్ 11-7, 8-11, 11-4, 11-3తో ఓటమి చెందారు.

# సెన్సెక్స్, నిఫ్టీలకు భారీ నష్టాలు

**ముంబై, మే 13:** భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందంతో నిన్న దూసుకెళ్లిన మన సూచీలు.. నేడు భారీ నష్టాలు చవిచూశాయి. ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు దిగడం ఇందుకు కారణం. ముఖ్యంగా అధిక వెయిటేజీ కలిగిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఇన్ఫోసిస్, రిలయన్స్ వంటి షేర్లలో అమ్మకాలు సూచీలను పడేశాయి. సెన్సెక్స్ ఇంట్రాడేలో 1300 పాయింట్ల మేర నష్టపోగా.. నిఫ్టీ 24,600 స్థాయి దిగువకు చేరింది. సెన్సెక్స్ 82,249.60 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమై రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 81,043.69 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచి చివరికి 1281.68 పాయింట్ల నష్టంతో 81,148.22 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 346.35 పాయింట్ల నష్టంతో 24,578.35 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.33గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో సన్‌ఫార్మా, అదానీ పోర్ట్స్, బజాజ్ ఫైనాన్స్, ఎస్‌బీఐ, టెక్ మహీంద్రా షేర్లు మాత్రమే లాభాల్లో ముగిశాయి. మిగిలిన షేర్లు నష్టాలు చవిచూశాయి. ఇన్ఫోసిస్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎటర్నల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టీసీఎస్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. నాలుగేళ్లలో ఎన్నడూ లేని రీతిలో నిన్న సెన్సెక్స్, నిఫ్టీ దూసుకెళ్లాయి. కానీ, ఎఫ్ఐఐ, డీఐఐలు కలిపి కొనుగోలు చేసింది రూ.2694 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లు మాత్రమే. రిటైల్, హెచ్ఎన్ఐల కొనుగోళ్లు జరిపారు. ఈ నేపథ్యంలో నేడు గరిష్ఠాల వద్ద ప్రాఫిట్ బుకింగ్ కనిపించింది.

అమెరికాచైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడంతో అంతర్జాతీయంగా పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. కానీ మన మార్కెట్‌కు నెగెటివ్‌గా మారింది. ఆ రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగితే భారత్‌కు పరోక్షంగా లాభమన్న అంచనాలు ఇన్నాళ్లు ఉన్నాయి. తాజా పరిణామాలు కొంతమేర దాన్ని నీరుగార్చాయి. భౌగోళిక ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో క్రూడాయిల్ ధరలు మళ్లీ క్రమంగా పెరుగుతున్నాయి. బ్రెంట్ క్రూడ్ 65 డాలర్ల స్థాయి వద్ద ట్రేడవుతోంది. చమురు దిగుమ



తులపై ఆధారపడే మన దేశానికి ఇది ప్రతికూల అంశం కావడం కూడా సూచీల నష్టాలకు మరో కారణమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ, ఇన్ఫోసిస్, రిలయన్స్, భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్ కలిసి సెన్సెక్స్ దాదాపు 700 పాయింట్లు క్షీణించడంలో భూమిక పోషించాయి. ఐటీ స్టాక్స్‌లోనూ లాభాల స్వీకరణతో టీసీఎస్, ఇన్ఫోసిస్ షేర్లు నష్టాల్లో ముగిశాయి.

# ఆపిల్ యూజర్లకు కేంద్రం వార్నింగ్


**వాషింగ్టన్, మే 13:** ఆపిల్ ఐఒఎస్, ఐప్యాడ్ ఒఎస్ సాఫ్ట్‌వేర్లలో అనేక లోపాల గురించి భారత ప్రభుత్వం వినియోగదారులకు హెచ్చరించింది. ఈ లోపాలను ఉపయోగించుకుని సున్నితమైన యూజర్ డేటాను సైబర్ నేరస్థులు యాక్సెస్ చేసే వీలుందని, దాంతోపాటు వారి డివైజ్‌లను పూర్తిగా నిరుపయోగంగా మార్చే అవకాశం ఉందని తెలిపింది. ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేసే ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (సిఇఆర్‌టి-ఇన్) ఈ మేరకు ఆపిల్ డివైజ్ యూజర్లకు హై-ఇంటెన్సిటీ హెచ్చరికలు జారీచేసింది. పాత, కొత్త మోడళ్లతో సహా వివిధ ఆపిల్ పరికరాలపై ఈ లోపాలు ప్రభావం చూపుతాయని సిఇఆర్‌టి-ఇన్ తెలిపింది. ఐఒఎస్ 18.3కు ముందు వెర్షన్లతో పనిచేసే ఐఫోన్లు, మోడల్‌ను బట్టి 17.7.3 లేదా 18.3 కంటే ముందు ఐప్యాడ్ ఒఎస్ వెర్షన్లతో పనిచేసే ఐప్యాడ్లపై ఈ ప్రభావం ఉంటుందని పేర్కొంది. ఆపిల్ అంతర్గత మెసేజింగ్ ఫ్రేమ్‌వర్క్‌లో కీలకమైన డార్విన్ నోటిఫికేషన్ సిస్టమ్‌లో ప్రధాన లోపాన్ని ఒకటి గుర్తించినట్లు తెలిపింది. దాని ప్రకారం ప్రత్యేక అనుమతులు లేకపోయినా ఏదైనా అప్లికేషన్ సిస్టమ్ స్థాయి నోటిఫికేషన్లను పంపేందుకు అది



అనుమతిస్తుంది. దీన్ని దుర్వినియోగం చేసే డివైజ్ క్రాష్ అయ్యే ప్రమాదం ఉందని తెలిపింది. ఈ లోపాల ప్రభావం తీవ్రంగా ఉంటుందని సిఇఆర్‌టి-ఇన్ హెచ్చరించింది. హ్యాకర్లు వ్యక్తిగత, ఆర్థిక సమాచారంతో సహా గోప్యమైన డేటాను దొంగిలించే అవకాశం ఉంది. ఇంటర్నెల్ భద్రతా యంత్రాంగాలను ఇది కట్టడి చేయవచ్చు. ఈసమస్యను పరిష్కారంగా ఆపిల్ లోపాలను సరిదిద్దడానికి సెక్యూరిటీ అప్‌డేట్లను విడుదల చేసింది. యూజర్లందరూ తమ డివైజ్‌లను వెంటనే లేటెస్ట్ వెర్షన్‌కు అప్‌డేట్ చేసుకోవాలని సూచించింది. లేటెస్ట్‌గా అందుబాటులో ఉన్న ఐఒఎస్, ఐప్యాడ్ ఒఎస్ వెర్షన్‌కు అప్‌డేట్ అవ్వాలని తెలిపింది.

# త్వరలో హైపర్‌లూప్ రైలు..

**ముంబై, మే 13:** భారతదేశంలో మొట్ట మొదటి హైపర్‌లూప్ ప్రాజెక్ట్ ముంబై - పూణే మధ్య ప్రతిపాదించారు. ప్రస్తుతం ఈ దూరం 34 గంటల్లో చేరుకుంటుంది. అయితే హైపర్‌లూప్ ద్వారా ఈ ప్రయాణం కేవలం 25 నిమిషాల్లో పూర్తవు తుంది. నివేదిక ప్రకారం, 24 నుండి 28 మంది ప్రయాణికులు ఒక పాడ్‌లో కూర్చోవచ్చు. హార్ట్ హైపర్ లూప్ మొదటి విజయవంతమైన పరీక్ష 2019లో జరిగింది. హైపర్‌లూప్ అనేది ఒక హైస్పీడ్ రైలు. ఇది ఒక ట్యూబ్‌లోని వాక్యూమ్‌లో నడుస్తుంది. దీని గరిష్ట వేగం గంటకు వెయ్యి కిలోమీటర్ల వరకు ఉంటుంది. ఇందులో పాడ్‌లు వాక్యూమ్ ట్యూబ్ లోపల అయస్కాంత సాంకేతికతతో నడుస్తాయి. ఈ వ్యవస్థలో శక్తి వినియోగం చాలా తక్కువగా ఉంటుంది. అలాగే ఇది దాదాపు జీరో పొల్యూ షన్‌ను ఉత్పత్తి చేస్తుం ది. కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ మంగళవారం శ్రీలో ఒక వీడియోను షేర్ చేస్తూ, హైపర్ లూప్ ప్రయాణ మార్గాల్లో ఆధునిక మార్పులను ప్రోత్సహించే దిశగా ఇది ఒక ముఖ్యమైన అడుగుగా నిలుస్తుందని అన్నారు. ఐఐటీ మద్రాస్‌కు రెండుసార్లు ఒక్కొక్కరికి ఒక మిలియన్ డాలర్ల గ్రాంట్ ఇచ్చామని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లడానికి మూడవసారి ఒక మిలియన్ డాలర్ల గ్రాంట్ ఇవ్వాల్సిన సమయం ఆసన్నమైంది. ఈ



హైపర్‌లూప్ ప్రారంభంతో 300 కిలోమీటర్ల ప్రయాణాన్ని కేవలం 30 నిమిషాల్లోనే పూర్తి చేయవచ్చు అని అన్నారు. స్పానిష్ కంపెనీ గెల్రాస్ హైపర్‌లూప్ వ్యవస్థను అభివృద్ధి చేస్తోంది. యూరోపియన్ నగరాలను గంటకు 1000 కి.మీ వేగంతో అనుసంధానించడం దీని లక్ష్యం. బెంగళూరుచెన్నై మధ్య హైపర్‌లూప్ రైలును నడపడానికి రైల్వేలు ఒక ప్రణాళికపై పని చేస్తున్నాయి. రైల్వే మంత్రిత్వ శాఖ, ఐఐటీ మద్రాస్ ఈ సాంకేతికతపై పరిశోధనలు చేస్తున్నాయి. ఈ దూరాన్ని కేవలం 30 నుండి 40 నిమిషాల్లోనే అధిగమించవచ్చు.

# పదేళ్ల తర్వాత గూగుల్ లోగో మార్పులు

**న్యూఢిల్లీ, మే 13:** గూగుల్ దాదాపు దశాబ్దకాలం తర్వాత తన ఐకానిక్ లోగోలో మార్పు చేస్తున్నట్లు ప్రకటించింది. గూగుల్ లోగో 'జీ'ను కొత్త డిజైన్‌తో పునరుద్ధరిస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు కొత్త లోగో వెర్షన్‌ను ఆవిష్కరించింది. ఇది ఎరుపు, పసుపు, ఆకుపచ్చ, నీలం రంగుల్లో బ్లాక్‌లకు బదులుగా ఒకే రంగులో ఫ్లూయిడ్ గ్రేడియంట్ విధానాన్ని అనుసరించింది. 2015 నుంచి 'జీ' లోగోను కంపెనీ మార్పు చేయలేదు. కొన్నేళ్లుగా ఫ్లాట్‌గా బ్లాక్‌ల్లో రంగులకు బదులుగా జీ లోగో ఇప్పుడు నాలుగు రంగులను మిళితం చేసే గ్రేడియంట్‌ను కలిగి ఉంది. ఇది ఐకాన్‌కు మరింత ఆధునికత, డైనమిక్ రూపాన్ని ఇస్తుంది. అన్ని విభాగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించుకోవాలనే గూగుల్ ఉద్దేశానికి ఇది ఒక చిహ్నంగా పని చేస్తుందని కొందరు అభిప్రాయపడుతున్నారు. ఎఐ జనరేటివ్ అసిస్టెంట్ గూగుల్ జెమిని బ్రాండింగ్‌కు అనుగుణంగా ఈ పరిణామం చోటు చేసుకున్నట్లు తెలిపారు. గూగుల్ సెర్చ్ యాప్ ద్వారా ముందుగా ఐఎఎస్, పిక్సెల్ యూజర్లకు కొత్త జీ లోగో అందుబాటులోకి రానుందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. గూగుల్ యాప్ బీటా వెర్షన్ 16.18 ద్వారా కొన్ని ఆండ్రాయిడ్ డివైజ్‌ల్లో కూడా దీన్ని ఉపయోగించనున్నట్లు చెప్పారు. గూగుల్ ఇంకా దీని విడుదల తేదీని తెలియచేయలేదు. అయితే రాబోయే కొన్ని వారాల్లో కొత్త లోగో మరిన్ని డివైజ్‌ల్లో అందుబాటులో ఉంటుందని తెలిసింది.



# వాణిజ్యం


# అమెరికా వస్తువులపై భారత్ టారిఫ్‌లు!

**వాషింగ్టన్, మే 13:** అమెరికాకు చెందిన కొన్ని రకాల వస్తువులపై ప్రతీకార సుంకాలు విధించనున్నామన్న విషయాన్ని భారత్ ప్రపంచ వ్యాణిజ్యసంస్థకు వెల్లడించింది. ముఖ్యంగా భారత స్టీల్, అల్యూమినియంపై విధించిన సుంకాలకు ప్రతిస్పందనగా ఈ నిర్ణయం తీసుకొన్నట్లు తెలుస్తోంది. కొన్ని ప్రత్యేకమైన అమెరికా వస్తువులకు ఇస్తున్న రాయితీలను నిలిపివేసి.. దిగుమతి సుంకాలను పెంచనున్నట్లు దీనిలో వెల్లడించింది. అమెరికా విధించిన టారిఫ్‌ల కారణంగా.. 7.6 బిలియన్ డాలర్ల విలువైన భారత్ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం పడనుంది. అగ్రరాజ్యం రక్షణాత్మక వైఖరిని అవలంభిస్తోందని భారత్ తప్పు పట్టిన విషయం తెలిసిందే. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చాక ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాలపై భారీఎత్తున టారిఫ్‌లు విధించారు. క్రూడ్ స్టీల్ తయారీలో ప్రపంచంలోనే భారత్ రెండో స్థానంలో ఉంది. ఈ రంగంపై ట్రంప్ టారిఫ్‌ల ప్రభావం పడనుంది. ఈనేపథ్యంలో భారత్ ప్రపంచ వాణిజ్యసంస్థ వద్ద ఈ అంశాన్ని బలంగా ప్రస్తావించడంతో ఇరుదేశాల మధ్య వాణిజ్య ఘర్షణ పెరుగుతోందనడానికి సంకేతంగా నిలిచింది. సరికొత్త వాణిజ్య ఒప్పందానికి న్యూఢిల్లీ వాషింగ్టన్ అత్యంత సమీపంలోకి వచ్చినట్లు వార్తలొస్తున్న వేళ ఈ పరిణామాలు చోటు చేసుకోవడం గమనార్హం. అమెరికాకు వాణిజ్యలోటును తగ్గించేందుకు భారత్ చాలా రాయితీలను ఈ డీల్ ద్వారా ఆఫర్ చేసినట్లు ప్రచారం జరిగింది.




# స్విగ్గీ, పేటిఎం షేర్లు డౌన్..

**ముంబై, మే 13:** ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ స్విగ్గీ షేర్లు మంగళవారం క్షీణించాయి. ఆరు నెలల లాకిన్ పీరియడ్ నేటితో ముగిసిన నేపథ్యంలో ఇవి ఒత్తిడికి గురయ్యాయి. దీంతో స్విగ్గీ షేర్లు ఇంట్రాడేలో ఏకంగా 7శాతం క్షీణించాయి. మార్కెట్ ప్రారంభంలోనే స్విగ్గీ షేర్లు 5 శాతం నష్టంతో రూ.305 వద్ద ప్రారంభమయ్యాయి. లిస్టింగ్ తర్వాత నమోదైన రూ.617 మార్క్ నుంచి స్విగ్గీ క్రమంగా పతనవుతోంది. ప్రస్తుతం పోస్ట్ లిస్టింగ్ గరిష్ఠ స్థాయి నుంచి సగానికి పైగా కుంగింది. ఉదయం 10:20 గంటల సమయంలో స్విగ్గీ షేర్లు 5.40 శాతం నష్టంతో రూ.303 వద్ద ట్రేడవుతున్నాయి. ప్రముఖ ఫిన్‌టెక్ కంపెనీ పేటీఎం మాతృ సంస్థ వన్ 97 కమ్యూనికేషన్స్ షేర్లు నేడు నష్టాల్లోకి జారుకున్నాయి. ఇంట్రాడేలో ఏకంగా 5 శాతానికి పైగా షేర్లు కుంగాయి. పేటీఎం బ్రాండ్‌పై సేవలందించే వన్97 కమ్యూని కేషన్స్‌లో 4 వాటాను రూ.2,066 కోట్లకు ఆర్థిక సేవల సంస్థ యాంట్ గ్రూప్ విక్రయించనుందని వార్తలు వచ్చిన నేపథ్యంలో షేర్లపై ఒత్తిడి పెరిగింది. బీఎస్‌ఈ, ఎన్ఎస్‌ఈల్లో బ్లాక్ డీల్ ద్వారా షేర్లను విక్రయించనుందని తెలుస్తోంది. దీని ఫ్లోర్ ప్రైజ్ రూ.809.75గా నిర్ణయించినట్లు సమాచారం.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.